**వైఎస్సార్ రైతు భరోసా -PM KISAN**



వరుసగా ఐదో ఏడాది రెండో విడతగా ఒక్కొక్కరికి రూ. 4,000 చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 53.53 లక్షల మంది రైతన్నలకు రూ. 2,204.77 కోట్ల రైతుభరోసా సాయాన్ని శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో నేడు బటన్ నొక్కి నేరుగా రైతన్నల ఖాతాల్లో జమ చేయనున్న గౌ॥ ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి..



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త



**వైఎస్సార్ రైతు భరోసా -PM KISAN**



ఇప్పుడు అందిస్తున్న రూ. 2,204.77 కోట్లతో కలిపి ఇప్పటివరకు జగనన్న ప్రభుత్వం రైతన్నలకు అందించిన మొత్తంలో కేవలం వైఎస్సార్ రైతుభరోసా -PM KISAN సాయం మాత్రమే రూ. 33,209.81 కోట్లు..



epaper.vaartha.com WWW.VAARTHA.COM గుంటూరు : fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

7-11-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 278, పేజీలు : 12 వెల : 6.50



## వ్యవసాయం దండగ అనే గత పరిస్థితులను సమూలంగా మార్చి వ్యవసాయాన్ని పండుగ చేసి రైతన్నలకు అడుగడుగునా వెన్నుదన్నుగా నిలుస్తూ...

### ఇప్పటికే వరుసగా ఐదో ఏడాది.. ఈ ఏడాదికి రెండో విడతగా..

# వైఎస్సార్ రైతు భరోసా -PM KISAN

దేశంలో ఎక్కడా లేని విధంగా సొంత భూమి సాగు చేసుకుంటున్న రైతన్నలతో పాటు ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీ, కౌలు రైతులు, RoFR (అటవీ), దేవాదాయ భూములు సాగు చేసుకుంటున్న రైతన్నలకు కూడా "వైఎస్సార్ రైతు భరోసా" క్రింద ఏటా రూ. 13,500 రైతు భరోసా సాయం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం మనదే..



వరుసగా ఐదో ఏడాది రెండో విడతగా ఒక్కొక్కరికి రూ. 4,000 చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 53.53 లక్షల మంది రైతన్నలకు రూ. 2,204.77 కోట్ల రైతు భరోసా -PM KISAN సాయాన్ని శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో నేడు బటన్ నొక్కి నేరుగా రైతన్నల ఖాతాల్లో జమ చేయనున్న గౌ॥ ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి..

నేడు అందిస్తున్న రూ. 4,000 సాయంతో కలిపి జగనన్న ప్రభుత్వం కేవలం ఒక్క రైతు భరోసా -PM KISAN పథకం ద్వారా మాత్రమే ఇప్పటి వరకు ఒక్కో రైతన్నకు అందించిన మొత్తం సాయం రూ. 65,500

ఇప్పుడు అందిస్తున్న రూ. 2,204.77 కోట్లతో కలిపి ఇప్పటివరకు జగనన్న ప్రభుత్వం రైతన్నలకు అందించిన మొత్తంలో కేవలం వైఎస్సార్ రైతుభరోసా-PM KISAN సాయం మాత్రమే రూ. 33,209.81 కోట్లు..

### ఏటా 3 విడతల్లో రూ. 13,500..

ఖరీఫ్ పంట వేసే ముందు మే నెలలో రూ. 7,500,

అక్టోబర్/నవంబర్ నెల ముగిసేలోపే ఖరీఫ్ పంట కోత సమయం, రబీ అవసరాల కోసం రూ. 4,000,

పంట ఇంటికి వచ్చే సమయాన, జనవరి/ఫిబ్రవరి నెలలో రూ. 2,000..

వ్యవసాయ సంబంధిత సలహాలు, సూచనలు, ఫిర్యాదులకై టోల్ ఫ్రీ నంబర్ **155251** ను సంప్రదించండి

### చెప్పిన దాని కన్నా ముందుగా.. మాట ఇచ్చిన దానికన్నా మిన్నగా రైతన్నలకు సాయం..

మ్యానిఫెస్టోలో చెప్పింది - ఏటా రూ. 12,500 X 4సం॥ = రూ. 50,000

జగనన్న ప్రభుత్వం ఇస్తున్నది - ఏటా రూ. 13,500 X 5సం॥ = రూ. 67,500

మ్యానిఫెస్టోలో చెప్పినదానికన్నా రైతన్నకు అదనంగా అందిస్తున్న మొత్తం రూ.17,500

### ఇది జగనన్న ప్రభుత్వం, ఈ 53 నెలల్లో రైతన్నలకు అందించిన సాయం..

| పథకం | రైతుల సంఖ్య (లక్షల్లో) | ఆర్థిక సాయం (రూ. కోట్లలో) |
|---|---|---|
| వైఎస్సార్ రైతు భరోసా - PM KISAN | 53.53 | 33,210 |
| వైఎస్సార్ ఉచిత పంటల బీమా | 54.48 | 7,802 |
| ప్రకృతి విపత్తుల వల్ల నష్టపోయిన రైతులకు పంట నష్ట పరిహారం | 22.85 | 1,977 |
| ధాన్యం కొనుగోలు (నేటి వరకు) | 32.78 | 58,855 |
| ఇతర పంటల కొనుగోలు (నేటి వరకు) | 6.19 | 7,751 |
| మనం చెల్లించిన గత ప్రభుత్వ ధాన్యం సేకరణ బకాయిలు | | 960 |
| ఉచిత వ్యవసాయ విద్యుత్ సబ్సిడీ | | 43,066 |
| గత ప్రభుత్వ కరెంటు బకాయిలు (మనం మన మీద వేసుకున్నది) | | 8,845 |
| పగటి పూట 9 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించేందుకు ఫీడర్ల సామర్థ్యం పెంపుకు.. | | 1,700 |
| ఆక్వా రైతులకు విద్యుత్ సబ్సిడీ | | 3,250 |
| శనగ రైతులకు బోనస్ | | 300 |
| సూక్ష్మ సేద్యం, పండ్ల తోటల అభివృద్ధి | 5.66 | 2,639 |
| ఆయిల్ పామ్ రైతులకు సబ్సిడీ | 0.37 | 172 |
| వైఎస్సార్ యంత్ర సేవా పథకం | | 1,052 |
| విత్తన సబ్సిడీ | 70.88 | 1,209 |
| వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు (మనం చెల్లించిన గత ప్రభుత్వ బకాయిలతో సహా) | 73.88 | 1,835 |
| గత ప్రభుత్వం చెల్లించాల్సిన విత్తన బకాయిలు (మనం చెల్లించింది) | | 384 |
| మొత్తం సాయం | | 1,75,007 కోట్లు |

### మన ప్రభుత్వం

- రైతు భరోసా: ఏటా 3 విడతల్లో "రైతు భరోసా -PM KISAN" ద్వారా రూ.13,500 పెట్టుబడి సాయం.. ఈ నాలుగున్నరేళ్లలో 53,52,905 మంది రైతన్నలకు అందించిన రైతు భరోసా -PM KISAN సాయం రూ. 33,210 కోట్లు..
- రైతు భరోసా కేంద్రాలు : విత్తనం నుండి పంట అమ్మకం వరకు రైతన్నకు అన్ని సేవలు గడప వద్దనే అందించే వన్ స్టాప్ సెంటర్లుగా 10,778 ఆర్బీకేలు..
- ఉచిత పంటల బీమా: రైతులపై భారం లేకుండా పూర్తి ప్రీమియం బాధ్యతను ప్రభుత్వమే తీసుకుని బీమా రక్షణ.. ఒక సీజన్ పరిహారం మరుసటి ఏడాది అదే సీజన్ రాక ముందే..
- పంట నష్ట పరిహారం: ఈ-క్రాప్ డేటా ఆధారంగా శాస్త్రీయంగా పంట నష్టాలు అంచనా వేసి ఏ సీజన్ లో జరిగిన పంట నష్టానికి ఆ సీజన్ ముగిసేలోగా పరిహారం..
- సున్నా వడ్డీ పంట రుణాలు: ఈ-క్రాప్ డేటా ఆధారంగా లక్ష రూపాయల లోపు పంట రుణాలు తీసుకుని ఏడాది లోపు తిరిగి చెల్లించిన రైతన్నలకు పూర్తి వడ్డీ రాయితీ..
- వ్యవసాయానికి పగటిపూట 9 గంటల పాటు నాణ్యమైన ఉచిత విద్యుత్.. సరఫరాలో నాణ్యత పెంచేందుకు రూ. 1700 కోట్లతో ఫీడర్లు, సబ్ స్టేషన్ల ఆధునీకరణ..
- ఆక్వా రైతులకు విద్యుత్ సబ్సిడీ: యూనిట్ విద్యుత్ కేవలం రూ.1.50కే.. గత ప్రభుత్వం ఎగ్గొట్టిన బకాయిలు రూ. 452 కోట్లతో కలిపి ఇప్పటికే రూ. 3,250 కోట్ల చెల్లింపు..
- అమూల్ తో ఒప్పందం: పాడి రైతులకు మేలు చేస్తూ అమూల్ తో ఒప్పందం ద్వారా రైతన్నలకు ప్రతి లీటరుపై రూ. 10 నుండి రూ. 22 వరకు అదనపు ఆదాయం.. పశువులకు కూడా అంబులెన్స్ సేవలు, బీమా.. మహిళా పాడి రైతు సంఘాల బలోపేతం..


### గత ప్రభుత్వం

- లేదు.. రైతన్నకు సకాలంలో సాయం అందించాలన్న ఆలోచనే లేదు.. రూ. 87 వేల కోట్ల వ్యవసాయ రుణాలు మాఫీ చేస్తామని 2014లో మాటిచ్చి దిగిపోయే నాటికి 15 వేల కోట్లు మాత్రమే విదిలించిన వైనం..
- లేవు.. గ్రామ స్థాయిలో రైతులకు కనీస సేవలు అందుబాటులో లేని దుస్థితి.. ఏది కావాలన్నా మండల కేంద్రాల్లో చాంతాడంత క్యూల్లో రోజుల తరబడి నిరీక్షణ..
- బీమా క్లెయిమ్‌లు ఎప్పుడొస్తాయో, ఎంతొస్తాయో, ఎంతమందికొస్తాయో కూడా తెలియని దుస్థితి..! ప్రీమియం సైతం రైతులే చెల్లించాల్సిన పరిస్థితి..
- అశాస్త్రీయంగా పంట నష్టాల అంచనా.. రైతన్నలు ఆఫీసులు, మధ్య దళారుల చుట్టూ తిరిగినా పరిహారం అందుతుందో లేదో తెలియని దుస్థితి.. లంచాలు, వివక్ష..
- రైతులకు రూ.1180 కోట్ల వడ్డీ బకాయిలు పెట్టి సున్నా వడ్డీ పథకాన్ని నిర్వీర్యం చేసిన దుస్థితి..
- వేళాపాళా లేకుండా రైతులకు విద్యుత్ సరఫరా.. పగటి పూట సంగతి దేవుడెరుగు, 24 గంటల్లో ఏరోజూ 9 గంటలు ఇచ్చిన పరిస్థితి లేదు.. నాణ్యత లోపం కారణంగా మీటర్లు కాలిపోయిన దయనీయ స్థితి.. ఉచిత విద్యుత్‌ను నీరుగారుస్తూ రూ. 8,845 కోట్లు బకాయి పెట్టిన పరిస్థితి..
- ఎన్నికలకు 2 నెలల ముందు వరకు సబ్సిడీయే లేదు.. ఆ తర్వాత కూడా రూ. 2 లకే యూనిట్ విద్యుత్ ఇస్తామని చెప్పి రూ. 451.77 కోట్లు ఎగ్గొట్టిన దుస్థితి..
- పాడి రైతులను పట్టించుకున్న పాపాన పోలేదు.. తమ వర్గానికి చెందిన ప్రైవేట్ డెయిరీలకు మాత్రమే మేలు కలిగేలా చర్యలు.. పశువులకు అంబులెన్స్ వ్యవస్థ, ఉచిత బీమా లేవు..

**శ్రీ. కాకాణి గోవర్ధన్ రెడ్డి,** వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖామాత్యులు

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి వైఎస్సార్ రైతు భరోసా సాయాన్ని 07 నవంబర్, 2023 ఉదయం 10 గంటలకు శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా జమ చేస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్లలో లైవ్ లో వీక్షించవచ్చు.

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



కొత్త ప్రధాన సమాచారకమిషనర్ హీరాలాల్ సమారియా ప్రమాణం సందర్భంగా రాష్ట్రపతి ముర్ము, ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్, ప్రధాని మోడీ

# 'పుష్ప'ల ఆటకట్టు

≫గాడు సరిహద్దు చెక్‌పోస్టు వద్ద సూళ్లూరుపేట సిఐ మధుబాబు, తడ, సూళ్లూరుపేట ఎస్‌ఐలు జెపి శ్రీనివాసరెడ్డి, బ్రహ్మనాయుడు, సిబ్బందితో వెళ్లి ఈ అక్రమ రవాణాపై దాడులు జరిపారు. తిరుపతి జిల్లా ఎస్పీ పి.పరమేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు నాయుడుపేట డిఎస్పీ రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ దాడులు చేశారు. సోమవారం తమిళనాడు వైపు వేగంగా వెళుతున్న వాహనాలను గమనించి పోలీసులు అప్రమత్తమైనట్లు ఉన్నతాధికారులు చెప్పారు. తిరుపతి నుంచి తమిళనాడు వైపు ఈ వాహనాలు రావడాన్ని గమనించి ఇది అక్రమ రవాణా చేస్తున్న వాహనాలుగా ఈ వేగాన్ని బట్టి అనుమానించి పోలీసులు వెంబడించారు. చివరికి తడ, చెన్నై మధ్యలో రాష్ట్ర సరిహద్దుల్లోని పన్నంగాడు వద్ద రెండు వాహనాలను పట్టుకున్నారు. ఇందులో 4 కోట్ల 31 లక్షల 7,200 విలువైన 275 ఎర్రచందనం దుంగలు, ముక్కలు, పొడి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. 18 లక్షల రూపాయల విలువైన రెండు కార్లు, 3,200 నగదు, ఆరు సెల్‌ఫోన్లు కూడా స్వాధీనం చేసుకున్నారు. వీటి మొత్తం విలువ 4 కోట్ల 49 లక్షల 7వేల 200 రూపాయలుగా తేల్చారు.

**పట్టుబడిన వారంతా తమిళనాడు వారే**

ఎర్రచందనం కేసులో పట్టుబడిన వారంతా తమిళనాడు రాష్ట్రానికి చెందిన వారని పోలీసులు తెలిపారు. తిరుపతి పరిసర ప్రాంతాల్లో ఎర్రచందనం సేకరించి తమిళనాడు రాష్ట్రంలోని పెద్ద స్మగ్లర్ల గోడౌన్లను భద్రపరిచి, అనంతరం అట్టపెట్టెల్లో ప్యాకింగ్ చేసి దుంగలను పసుపు పొడి రవాణా ముసుగులో ఎవరికీ అనుమానం కలగకుండా పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి తరలిస్తున్నట్లు తమ విచారణలో తేలిందన్నారు. ఈ ముఠా వెనుక ఉన్న బడా స్మగ్లర్ల కోసం గాలింపు చేపడుతున్నామని, తిరుపతి పరిసర ప్రాంతాల్లో వీరికి సహాయ సహకారాలు అందిస్తున్న వారిని కూడా గుర్తించి అరెస్టు చేస్తామని పోలీసులు పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి ప్రత్యేకమైన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేశామని చెప్పారు.

పట్టుబడిన వారిలో తమిళనాడులోని చెన్నై చోళవరంకు చెందిన మురుగన్ అలియాస్ మురుగానంద్, చెన్నై పల్లవరంకు చెందిన హేమంత్‌కుమార్ అలియాస్ రాజా, చెన్నై మనివాక్కంకు చెందిన రవి, చెన్నై చోళవరంకు చెందిన విమల్, అదే ప్రాంతానికి చెందిన సురేందర్ ఉన్నారు. వీరిలో ఇద్దరిపై పాత కేసులు, ముఖ్యంగా ఎర్రచందనం అక్రమ రవాణా కేసులు ఉన్నాయని, మురుగన్ జైలుశిక్ష అనుభవించి గత జూన్‌లోనే విడుదలయ్యాడని తెలిపారు. వీరిపై ఉన్న మరిన్ని కేసుల విషయాలు కూడా శోధిస్తు న్నట్లు చెప్పారు. నాయుడుపేట డిఎస్పీ, సూళ్లూరు పేట సర్కిల్ పరిధిలోని సిఐ, ఎస్‌ఐలతో పాటు సిబ్బంది ఎఎస్‌ఐ రాఘవయ్య, హెచ్‌సిలు శీనయ్య, సురేష్, పిసిలు సుహేల్‌బాబు, శివకుమార్, శంకర్, వెంకటేశ్వర్లు, నాగార్జున, ఎ.వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్, హోంగార్డులు శీను, చంద్రశేఖర్, చంద్రలను జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డి అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. అదనపు ఎస్పీ కులశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి 'సంక్షేమం'

≫ ఆసరా, వసతి దీవెన, విద్యాదీవెన, కాపు నేస్తం ,గోరుముద్ద,30లక్షల పట్టాలు, కంటివెలుగు, పాఠశాలలు, అంగన్‌వాడీలు, ఆస్పత్రుల్లో'ను 'నాడు,నేడు' ఏ ప్రభుత్వ పథకాన్ని తీసుకున్నా పేదరికం నుంచి,సామాజిక తారతమ్యాల నుంచి బయటపడేందుకు చిత్తశుద్ధితో పనిచేయాలన్నది తమ సంకల్పం అన్నారు. బీసీల కోసం శాశ్వత కమిషన్‌ను ఏర్పాటు చేస్తూ చట్టం చేసామన్నారు, ఎస్సీ, ఎస్టీలకు విడివిడిగా కమిషన్లు ఏర్పాటు, మాల, మాదిగ, రెల్లికులాలకు విడి,విడిగా కార్పొరేషన్లు ఏర్పాటు చేసామన్నారు.రైతులు ఎడ్యుకేషన్ మాత్రమే కాదు, రైతు ఇంగ్లీష్ ఎడ్యుకేషన్ కోరు కుంటున్నామన్నారు.రాష్ట్ర స్థాయిలో పరిపాలనా వికేంద్రీకరణ చేపడుతూనే మూడు రాజధానుల విషయాన్ని ఆయన పరోక్షంగా గుర్తు చేసారు. రాష్ట్రంలో విద్యారంగంలో కృత్రిమ మేధస్సుకు ప్రోత్సాహం ఇస్తున్నామన్నారు.పాలనా సంస్కరణలు తెచ్చామన్నారు.గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా పాలన ఇంటి వద్దకు తెచ్చామన్నారు. వైద్య,విద్య,అంతర్గాల వ్యవస్థ,ఏ నూతనమైన అడుగులు వ్యవధిలో ఉండేవిధంగా పల్లెల్లో అందు బాటులోకి తీసుకుని వచ్చామన్నారు. .పోలీస్‌వల్లో అనేక మార్పులు తెచ్చామన్నారు.ప్రతి నెల ఒకటో తేదిన ఇంటి వద్దనే పెన్షన్ అందిస్తున్నామన్నారు. ప్రతి మండలానికి రెండు పిహెచ్‌సిలు తీసుకుని వచ్చామన్నారు. తమ ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ వర్గాలకు పాలన,ఆర్థిక స్వాలంబన,సామాజిక రంగాల్లో అండగా నిలుస్తున్నామన్నారు.తమ మంత్రి మండలిలో 72శాతంఎస్సీ,ఎస్టీ,మైనార్టీ,బీసీ వర్గాలకు ప్రాధాన్యతను ఇచ్చామన్నారు. రాష్ట్రంలో పరిపాలనా సౌలభ్యం కోసం జిల్లాల పునర్విభజన చేసి అనేక ఫలితాలను సాధిస్తున్నామన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా మనపాలన సాగిందన్నారు.హక్కులు అందరికి సమానంగా ఉండాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నా మన్నారు. హక్కులు,వాటి అమలు మధ్య తేడాలను రూపుమాపాలని చర్యలు చేపట్టామన్నారు.రేపు అనేది ప్రతి ఒక్కరికి భవిష్యత్తుపై భరోసా ఇవ్వాలన్నారు.మన రైతులు వారి రెక్కలకు మరింత బలం కావాలని కోరుకుంటున్నానన్నారు. అనేక కారణాలతో ఆర్థికంగా,సామాజికంగా వెనుకబడిన ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాల వారు మంచి భవిష్యత్తు ఉండాలని, వారిలో ఆత్మవిశ్వాసం నింపాలని కోరుకున్నారన్నారు. నామినేటెడ్ పదవులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలకు కేటాయించామన్నారు. సమానత్వం అనే పదాన్ని పుస్తకాలకే పరిమితం చేయకూడ దన్నారు,రైతు భరోసా ద్వారా రైతులకు ఆర్థిక సాయం చేస్తున్నామన్నారు. కులం, మతం,పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు చేస్తున్నామన్నారు. వైద్యరంగంలోకి విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చామన్నారు, వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చామన్నారు. రూ.అయిదు లక్షల వరకు ఆదాయం వున్న అంద రికి ఆరోగ్యశ్రీ వర్తింపజేసామన్నారు. నిత్యావసర వస్తువుల సెబ్బరంతులను పోర్టబుల్ బియ్యం రాష్ట్ర మంతటా డోర్‌డెలివర్ చేస్తున్నామన్నారు.మనం మంచి చేసామన్నారు.ఇంకా మంచిచేస్తామని, అందుకు అండగానిలవాలని ప్రజలను కోరుతున్నా మన్నారు.

# ప్రజలందరికి ఉచిత వైద్యం

≫ ఇవ్వాలని అధికారులను సీఎం జగన్ ఆదేశించారు.ఇప్పటి వరకు 8.7లక్షల మందికి కంటిపరీక్షలు చేసారన్నారు.వారిలో 5.22 లక్షల మందికి కంటి అద్దాలు ఇస్తున్నామన్నారు.73వేలమంది ఐవోఎల్ కంటి శస్త్ర చికిత్సలుచేస్తున్నామన్నారు.9,969 మంది లెప్రసీ అనుమానస్పద కేసులున్నాయన్నారు.వారికి వెంటనే నిర్ధారణ పరీక్షలు జరిపి,తగిన వైద్యం అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.442మందికి టీబీ ఉన్నట్లు గుర్తించామన్నారరు.1239మంది పిల్లలు 4-డి సమస్యతో బాధపడుతున్నారన్నారు.తిరుఆరోగ్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించే సమయంలో సాధారణ వ్యాధులతో పాటు దీర్ఘకాలిక వ్యాధులు. గర్భిణీలు,బాలింతలు తగిన బరువులేని పిల్లలు,క్షయ,కుష్టు సంక్రమించని,సంక్రమించే వ్యాధులతో బాధపడేవారిపై ప్రత్యేక దృష్టి సారించేలా చూడాలన్నారు. ప్రత్యేకించి గిరిజన ప్రాంతాల్లో సికిల్‌సెల్ అనీమియా,మలేరియా,డెంగ్యూ తదితర వ్యాధులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.పట్టణ ప్రాంతాల్లోని మురికివాడ ప్రజలకు పూర్తిస్థాయిలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు.వారిలో ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉన్నా వెంటనే తగిన వైద్యసేవలు అందజేయాలని ఆదేశించారు.ముఖ్యంగా శిశువులు,బాలలు, యుక్త వయస్సుల్లోని బాలికలు,మహిళలు,గర్భిణీలు,బాలింతలు ఎటువంటి రక్తహీనతకు గురికాకుండా తగు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందజేయాలని సీఎం జగన్ ఆదేశించారు..అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ఈ వైద్య పరీక్షలు నిర్వహించి వ్యాధులతో బాధపడే విద్యార్థులను గుర్తించి,వారికి కుడా తగు వైద్య సేవలు అందజేసేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు.



మధ్యప్రదేశ్ సిఎం శివరాజ్‌సింగ్ చౌహాన్ సోమవారం సింగ్రౌలి జిల్లాలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన చిత్రం

# నేడు సిఎం జగన్ పుట్టపర్తి రాక

## రైతన్నలకు రైతుభరోసా పంపిణీ

**శ్రీసత్యసాయి జిల్లా, నవంబరు 6, ప్రభాతవార్త ప్రతినిధి:** ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి మంగళవారం ఉదయం ప్రత్యేక విమానంలో పుట్టపర్తికి రానున్నారు. ఈ యేడాది రెండవ విడత రైతుభరోసా, పిఎం కిసాన్‌మొత్తాలను సిఎం బటన్ నొక్కి రైతుల ఖాతాల్లోకి నేరుగా జమచేయనున్నారు. ఉదయం 09:30 గంటలకు గన్నవరం విమానాశ్రయంలో బయలుదేరి 10:15 గంటలకు శ్రీసత్యసాయి విమానాశ్రయానికి చేరుకోనున్నారు. 10:25 గంటలకు ప్రజల వినతులు స్వీకరించి 10:40కి సభాప్రాంగణానికి చేరుకోనున్నారు. 11:20 నుండి 12:05 వరకు ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించనున్నారు. తదనంతరం రాష్ట్రంలోని 52.57 లక్షలమంది రైతులకు సంబంధించి 3,942.95 కోట్ల రూపాయల రైతుభరోసా కిసాన్ మెగా చెక్‌ను పంపిణీ చేయడం జరుగుతుంది. తరువాత విమానాశ్రయ ప్రాంగణంలో స్థానిక లీడర్లతోకొద్దిసేపు ముచ్చటించనున్నారు. మధ్యాహ్నం 01:00 గంటకు శ్రీసత్యసాయి విమానాశ్రయానికి బయలుదేరి 1:45కి గన్నవరం విమానాశ్రయం చేరుకోనున్నారు.

సిఎం సభకు భారీ జనసమీకరణకై స్థానిక ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి నియోజకవర్గ వ్యాప్తంగా వందలాది వాహనాల్లో సభకు తరలించేందుకు అన్ని విధాల ఏర్పాట్లు చేస్తున్నారు. సిఎం రాక సందర్భంగా పుట్టపర్తిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేపట్టారు.

# బస్సు బీభత్సం

≫ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసారు.బాధితులను ఆదుకోవాలని ఆదేశించారు.ఈ ప్రమాద ఘటనపట్ల సిఎం జగన్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేసారు.మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియోను ప్రకటించారు. సంఘటనపై విచారణకు ఆదేశించారు, ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమలరావు ఘటన పట్ల విచారణ వ్యక్తం చేస్తూ మృతుల కుటుంబానికి ఆర్టీసీ తరపున రూ.5లక్షల ఎక్‌గ్రేషియో ప్రకటించారు. సోమవారం ఉదయం సమయంలో విజయవాడ ఆటోనగర్ ఆర్టీసీ డిపోకు చెందిన బస్సు గుంటూరు వెళ్ళాల్సి వుంది.ఈ బస్సుఅక్కడి నుంచి ప్రధాన బస్‌స్టేషన్‌లోని నిర్దేశిత ప్లాట్ పామ్‌కు రావాల్సి వుంది.ఆ క్రమంలో బస్సు డ్రైవర్ రివర్స్ గేర్‌కుబదులు ఫస్ట్‌గేర్ వేయడంతో ప్రమాదం చోటు చేసుకుంది. బస్సు అదుపు తప్పి 11,12 ప్లాట్‌ఫామ్‌ల మధ్యకు దూసుకుని వచ్చింది. దీంతో అక్కడి దిమ్మెలు విరిగి పెన్సింగ్,కుర్చీలు ధ్వంసం అయ్యాయి.బస్సు బుకింగ్ పాయింట్‌ను ఢీకొట్టి ఆగింది.ఈ ఘటనలో చీరాలకు చెందిన కుమారి (50)అనే మహిళా ప్రయాణికురాలు, ఒప్పంద ప్రాతిపదికన పనిచేస్తున్న బుకింగ్ క్లార్క్ వీరయ్య అక్కడిక్కడే మరణించారు.కుమారి కోడలు(22), ఆమె కుమారుడు అయాన్(18) తీవ్రంగా గాయపడ్డారు. వారి పరిస్థితి ఆందోళన కరంగా ఉండటం వెంటనే విజయవాడ జిజిహెచ్ తరలించారు. చికిత్సఅందుతుండగానే అయాన్ మరణించాడు ఆర్టీసీ ఎండి ద్వారక తిరుమల రావు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ బస్సులో ప్రమాద సమయానికి 24 మంది ప్రయాణికులు న్నారని ,బస్సు గుంటూరు బయలుదేరే సమయంలో ఈ ఘటన చోటు చేసుకుందన్నారు. ఈ ఘటనపై 24గంటల్లో పూర్తిస్థాయి విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు.15 ఏళ్ల దాటిన 232 బస్సులు తొలిగించామన్నారు. ప్రమాదానికి గురైన బస్సు కండీషన్‌లో ఉందన్నారు. డ్రైవర్‌కు 62 ఏళ్ల అని తెలిపారు,.ఆయన అనారోగ్యంతో సెలవుపై వెళ్లి,ఆరోగ్యం చక్కబడిన తరువాత డ్యూటీకి వచ్చారన్నారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:06/11/23

| DAY - SINGAM SERIES Dr No:212 | DAY - KUIL SERIES Dr No:212 |
|---|---|
| 1st Prize Rs.100000/- 338285 | 1st Prize Rs.100000/- 198150 |
| 2nd Prize Rs.7000/- 48746 | 2nd Prize Rs.7000/- 74318 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01677 06872 33677 63697 63761 | 04515 16653 24239 25849 36377 |
| 67712 74730 76331 81934 93070 | 37082 54196 74561 80515 93133 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1902 2268 2675 4430 5461 5822 6430 | 2516 2661 2991 3455 3982 4191 5708 |
| 6432 6682 8282 | 8285 9646 9819 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1121 2530 2829 3348 6283 7537 7560 | 0987 1367 1791 2579 2672 3686 4049 |
| 7612 8843 9574 | 5208 5842 7627 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0091 1856 3115 4595 6160 7927 9033 | 0107 0913 1969 3438 5523 6787 8815 |
| 0246 1931 3217 4906 6178 8145 9084 | 0149 0916 2062 3457 5525 6935 8921 |
| 0293 2034 3236 4918 6410 8359 9439 | 0247 0923 2249 3621 5668 7117 9014 |
| 0301 2109 3314 5003 6557 8434 9480 | 0265 1001 2605 3746 5707 7417 9096 |
| 0374 2121 3632 5129 6622 8644 9487 | 0318 1027 2656 4291 5749 7588 9158 |
| 0600 2126 3640 5169 6805 8648 9704 | 0337 1202 2664 4311 5855 7657 9305 |
| 0847 2157 3781 5211 6820 8704 9802 | 0465 1414 2756 4326 5862 7765 9340 |
| 0867 2167 3841 5342 7026 8713 9838 | 0560 1478 2757 4405 6166 7767 9383 |
| 0917 2188 3941 5673 7252 8718 9960 | 0697 1492 2888 4474 6184 7897 9677 |
| 0953 2373 4110 5692 7272 8809 9978 | 0704 1663 2935 4686 6317 8025 9890 |
| 1394 2598 4271 5707 7388 8900 | 0782 1670 3040 4706 6323 8053 |
| 1477 2758 4401 5879 7399 8955 | 0787 1723 3063 4842 6347 8356 |
| 1640 2789 4425 5934 7458 9014 | 0821 1749 3145 5086 6524 8415 |
| 1647 2945 4498 6023 7467 9015 | 0827 1845 3196 5285 6667 8597 |
| 1839 3091 4574 6042 7775 9029 | 0829 1906 3379 5426 6778 8799 |

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:06/11/23

| DAY - ROSA SERIES Dr No:212 | DAY - DEAR SERIES Dr No:212 |
|---|---|
| 1st Prize Rs.100000/- 423832 | 1st Prize Rs.100000/- 561793 |
| 2nd Prize Rs.7000/- 71881 | 2nd Prize Rs.7000/- 75823 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03345 18382 21439 45331 53581 | 05304 14301 35562 36551 54985 |
| 62083 66878 80241 88648 96278 | 63905 65056 82130 88691 96279 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0133 2493 3149 3590 6666 6814 7516 | 0957 2755 3223 3779 4011 4884 5744 |
| 8983 9373 9767 | 7609 7961 8598 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0514 1140 1361 2738 2822 3078 5043 | 0455 1774 1963 2922 3101 3159 6482 |
| 8319 9367 9857 | 8274 9187 9425 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0059 1438 2927 4246 5008 6626 8298 | 0488 1657 3212 5723 6916 8059 9385 |
| 0098 1592 3066 4296 5041 6751 8574 | 0583 1789 3473 5966 6936 8069 9486 |
| 0309 1862 3143 4343 5128 6932 8632 | 0637 1840 3539 6002 7077 8145 9545 |
| 0491 1910 3244 4381 5211 6955 8718 | 0639 1899 3593 6006 7137 8224 9637 |
| 0553 2123 3303 4483 5230 7183 8814 | 0738 2084 3732 6053 7192 8234 9741 |
| 0605 2232 3423 4579 5350 7186 8832 | 0768 2121 4164 6131 7210 8393 9839 |
| 0617 2245 3463 4596 5461 7232 8888 | 0887 2185 4216 6217 7240 8628 9883 |
| 0708 2258 3514 4708 5502 7285 8946 | 0991 2229 4735 6245 7343 8995 9889 |
| 0748 2272 3628 4767 5823 7386 8994 | 1149 2246 4758 6423 7370 9134 9927 |
| 0831 2321 3773 4820 5908 7608 9224 | 1153 2321 4774 6483 7465 9168 9959 |
| 0881 2371 3946 4830 6063 7647 | 1166 2416 4928 6669 7525 9182 |
| 0961 2437 4036 4858 6214 7676 | 1167 2906 5075 6704 7636 9191 |
| 1190 2473 4146 4865 6383 7775 | 1481 3052 5222 6748 7718 9238 |
| 1207 2812 4188 4907 6460 8240 | 1488 3071 5459 6761 7846 9255 |
| 1352 2925 4234 4947 6561 8263 | 1494 3198 5546 6897 7927 9314 |

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:06/11/23

| DAY - THANGAM SERIES Dr No:212 | DAY - VAIRAM SERIES Dr No:71 |
|---|---|
| 1st Prize Rs.100000/- 929500 | 1st Prize Rs.50000/- 836433 |
| 2nd Prize Rs.7000/- 29427 | 2nd Prize Rs.7000/- 06447 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01235 11818 17794 35250 40525 | 23274 27298 40421 47972 49901 |
| 55739 66647 76277 97475 98624 | 51314 52169 71230 86527 89977 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0076 0182 1121 1855 3380 4401 5587 | 0773 0858 1053 2506 3963 4000 5519 |
| 5657 6029 9323 | 5607 7091 8176 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0843 0962 1596 1665 3876 4823 5003 | 0216 1197 1201 1839 2623 3000 4399 |
| 5583 5745 6284 | 5337 7031 7626 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0050 1594 2981 4002 5645 7117 8740 | 0125 1153 2625 4093 5905 7368 8742 |
| 0342 1690 3047 4213 5656 7356 8849 | 0134 1180 2708 4473 5947 7369 8758 |
| 0364 1743 3056 4234 5869 7414 8861 | 0159 1322 2769 4475 6077 7371 8866 |
| 0374 1820 3062 4322 5883 7559 9260 | 0241 1512 2806 4891 6136 7534 8887 |
| 0491 1847 3074 4538 6153 7972 9347 | 0256 1635 2844 4919 6360 7541 9120 |
| 0572 1848 3309 4544 6294 8088 9393 | 0345 1668 3170 5099 6423 7615 9480 |
| 0645 1957 3340 4556 6314 8101 9613 | 0364 1705 3387 5119 6434 7647 9512 |
| 0740 2118 3383 4583 6385 8172 9627 | 0454 1956 3401 5294 6449 8016 9516 |
| 0964 2148 3601 4588 6405 8245 9631 | 0477 1995 3475 5410 6776 8025 9815 |
| 0986 2355 3670 4927 6502 8247 9911 | 0554 2093 3488 5425 6900 8026 9879 |
| 1085 2461 3680 5095 6548 8314 | 0628 2499 3589 5504 6999 8208 |
| 1095 2535 3822 5206 6731 8444 | 0900 2502 3701 5586 7155 8259 |
| 1125 2642 3847 5280 6772 8519 | 0931 2581 3716 5744 7178 8315 |
| 1241 2792 3906 5392 7044 8703 | 0972 2602 4028 5869 7197 8414 |
| 1413 2937 3966 5515 7084 8716 | 1022 2610 4064 5900 7219 8517 |

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:06/11/23

| DAY - NALLANERAM SERIES Dr No:212 | DAY - MANI SERIES Dr No:71 |
|---|---|
| 1st Prize Rs.50000/- 232977 | 1st Prize Rs.50000/- 893210 |
| 2nd Prize Rs.7000/- 05069 | 2nd Prize Rs.7000/- 22192 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 12412 19974 34208 44600 48904 | 02412 16642 23610 25140 54720 |
| 56779 81126 83917 85602 94255 | 61507 64358 91661 95829 96337 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0577 5062 5641 7752 8104 8350 8409 | 0516 1027 4079 4190 4637 4973 5645 |
| 9065 9472 9894 | 6636 9587 9886 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0836 1196 4054 4437 5179 5224 7007 | 1607 1748 3731 4308 5058 5255 6248 |
| 7071 8700 8839 | 7806 9279 9353 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0000 1438 3109 4141 5739 7416 8964 | 0081 1226 3282 4820 6257 7238 9139 |
| 0063 1465 3327 4188 5845 7542 9002 | 0199 1298 3401 4851 6285 7516 9209 |
| 0113 1671 3430 4202 5902 7682 9102 | 0204 1521 3487 4876 6290 7757 9226 |
| 0169 1749 3449 4462 5961 7806 9434 | 0222 1573 3624 4949 6415 7939 9228 |
| 0342 1873 3461 4525 5962 7863 9509 | 0280 1633 3691 4966 6566 8008 9284 |
| 0361 1884 3544 4534 6122 7923 9529 | 0334 1643 4084 5099 6727 8114 9386 |
| 0364 2093 3572 4634 6176 7951 9645 | 0410 1725 4208 5312 6737 8262 9451 |
| 0419 2115 3693 4668 6297 7953 9666 | 0495 1934 4246 5389 6757 8356 9457 |
| 0438 2146 3727 4821 6434 8000 9775 | 0688 2153 4441 5396 6824 8431 9815 |
| 0514 2171 3730 4905 6445 8048 9919 | 0723 2159 4461 5523 6902 8433 9927 |
| 0777 2391 3798 5319 6518 8136 | 0744 2565 4522 5670 6944 8476 |
| 1000 2593 3822 5465 7072 8378 | 0773 2786 4605 6035 6950 8527 |
| 1034 2836 3971 5477 7136 8472 | 0814 2789 4651 6045 6955 8597 |
| 1134 2887 4026 5478 7193 8476 | 0906 2893 4807 6085 6963 8715 |
| 1339 2970 4077 5536 7322 8881 | 0930 3165 4810 6202 7127 8765 |

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:06/11/23

| DAY - KUMARAN SERIES Dr No:212 | DAY - VISHNU SERIES Dr No:212 |
|---|---|
| 1st Prize Rs.50000/- 765444 | 1st Prize Rs.50000/- 785971 |
| 2nd Prize Rs.7000/- 33888 | 2nd Prize Rs.7000/- 57523 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17627 36135 52470 54305 55562 | 09426 10102 10269 12185 25952 |
| 59366 66157 76363 82520 91672 | 70215 79564 82956 92825 94323 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0148 0650 1299 1577 5032 5087 6812 | 0190 1099 1287 2004 2266 3981 5884 |
| 7966 8155 9958 | 6293 9177 9871 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1726 2034 2626 2757 4920 5121 6223 | 0415 0809 4424 5870 6955 7547 8643 |
| 8218 8785 9099 | 8662 8922 9042 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0066 1290 2903 4518 6292 7223 8721 | 0082 1569 2939 4132 6021 7068 8566 |
| 0067 1437 3015 4586 6385 7250 8803 | 0137 1599 2945 4145 6166 7098 8583 |
| 0217 1501 3028 4588 6442 7264 8873 | 0150 1868 3097 4554 6255 7171 9270 |
| 0330 1816 3175 4870 6470 7270 8954 | 0165 1876 3162 4584 6291 7210 9366 |
| 0332 1877 3638 5240 6498 7343 9046 | 0322 1980 3201 4595 6331 7222 9680 |
| 0340 1991 3786 5266 6591 7347 9303 | 0348 1998 3479 4672 6396 7428 9689 |
| 0362 1996 3810 5304 6612 7424 9489 | 0407 2183 3493 4693 6401 7624 9746 |
| 0476 2415 3866 5447 6642 7477 9558 | 0449 2502 3576 4946 6439 7773 9758 |
| 0576 2457 4009 5549 6737 7817 9894 | 0508 2552 3707 5079 6544 7807 9886 |
| 0616 2477 4155 5580 6805 7984 9966 | 0630 2645 3719 5119 6576 7928 9931 |
| 0666 2499 4217 6012 6925 8117 | 0740 2661 3803 5216 6599 7943 |
| 0743 2636 4232 6052 7085 8354 | 0932 2693 3892 5222 6899 8119 |
| 0904 2672 4307 6107 7118 8413 | 1076 2729 3911 5656 6913 8375 |
| 1143 2692 4446 6120 7131 8670 | 1257 2798 4045 5917 6960 8489 |
| 1150 2805 4465 6200 7212 8696 | 1547 2937 4058 5972 7003 8508 |

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:06/11/23

| DAY - SWARNALAXMI SERIES Dr No:212 | DAY - LION SERIES Dr No:71 |
|---|---|
| 1st Prize Rs.50000/- 672918 | 1st Prize Rs.50000/- 214948 |
| 2nd Prize Rs.7000/- 83622 | 2nd Prize Rs.7000/- 58251 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15521 26415 37319 37775 48491 | 14233 25595 36112 47932 58935 |
| 59591 61245 61936 72692 94106 | 69435 69964 71439 82455 93633 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2228 2988 3849 4078 7006 7061 7924 | 0543 0973 1364 3013 3039 6033 6419 |
| 8139 9586 9725 | 7510 8449 8516 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0238 2165 2194 4868 4877 5489 6651 | 0081 0582 1467 3925 4879 5473 6147 |
| 6859 7382 7733 | 6968 7329 8058 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0159 1174 2766 4596 5450 7100 9226 | 0544 2004 3661 4673 5772 7154 9337 |
| 0341 1321 2782 4657 5602 7154 9242 | 0570 2220 3675 4735 5815 7170 9438 |
| 0495 1327 3085 4781 5650 7301 9302 | 0709 2414 3723 4748 5877 7285 9448 |
| 0509 1355 3177 4883 5858 7416 9326 | 0738 2436 3806 4766 6129 7489 9514 |
| 0571 1577 3356 4906 5923 7541 9363 | 0793 2725 4002 4771 6363 7813 9641 |
| 0626 1681 3448 4971 6033 7592 9612 | 0930 2803 4065 4877 6392 8017 9684 |
| 0709 1782 3545 5000 6446 8018 9634 | 0986 2877 4224 5030 6410 8141 9703 |
| 0871 1923 3756 5028 6512 8091 9749 | 1256 3049 4270 5209 6524 8152 9705 |
| 0908 1955 3808 5033 6530 8370 9773 | 1291 3091 4280 5250 6694 8427 9802 |
| 0950 2132 3825 5063 6544 8444 9848 | 1346 3318 4297 5274 6703 8504 9839 |
| 0959 2335 4185 5164 6608 8554 | 1669 3375 4418 5399 6834 8535 |
| 1092 2365 4271 5220 6868 8730 | 1719 3481 4510 5445 6944 8558 |
| 1112 2459 4278 5231 6899 8811 | 1779 3511 4512 5662 7017 8917 |
| 1138 2538 4307 5360 6924 8840 | 1855 3630 4525 5671 7085 8924 |
| 1167 2574 4524 5380 7016 9060 | 1909 3653 4626 5699 7101 8983 |

# సిఐడి పిటిషన్

≫ఆస్తులు అటాచ్‌మెంట్‌కు అనుమతి కోరుతూ ఎసిబి కోర్టులో ఎపి సిఐడి పిటిషన్ దాఖలు చేసింది.

చంద్రబాబు సన్నిహితులకు చెందిన 7 ఆస్తుల అటాచ్‌మెంట్‌కు అనుమతి కోరుతూ ఎసిబి కోర్టులో పిటిషన్ వేసిన సీఐడీ ఇప్పటికే సంబంధిత అనుమతిని కోరుతూ రాష్ట్ర హోంశాఖ లేఖను రాసింది.ఇందుకు హోంశాఖ ఉత్తర్వులు మంజూరు చేసింది.సీఐడీ అటాచ్‌మెంట్ పిటిషన్‌ను విచారణకు తీసుకున్న ఏసీబీ కోర్టు దీనిపై నిర్ణయాన్ని ప్రకటించలేదు. ఎసీబీ కోర్టు అనుమతిస్తే అటాచ్‌మెంట్ ప్రక్రియను చేపట్టే దిశలో సీఐడీ అడుగులు వేస్తోంది.

# రాష్ట్రంలో సామాజిక విప్లవం

≫ అన్నారు. గజదొంగ చంద్రబాబు, పవన్ కల్యాణ్, బిజెపి జతగట్టినా 2019 ఎన్నికల్లో ఓ సువర్ణ అధ్యాయం లిక్కించబడేలా రాష్ట్ర ప్రజలు వైఎస్సార్సీ తీర్పునివ్వడం జరిగిందన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ పార్టీని ఆదరించడం ద్వారా ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ వర్గాలకు మరింత మేలు జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాల అభివృద్ధిని విస్మరించి ఆ వర్గాలను కేవలం ఓటు బ్యాంకుగానే టిడిపి ఉపయోగించుకుందని అన్నారు. టిడిపి హయాంలో ఏ వర్గం కూడా అభివృద్ధి చెందలేదని, కేవలం సొంత పార్టీ కార్యకర్తలకు మాత్రమే దోచిపెట్టారని అన్నారు. వెలిగొండ ప్రాజెక్టు ద్వారా సాగునీరుఅందించే బృహత్కర కార్యక్రమానికి త్వరలో శ్రీకారం చుట్టడం జరుగుతుందన్నారు. నిర్వాసితులకు పరిహారం ఇవ్వడంతో పాటు సొరంగం ద్వారా నల్లమల సాగర్‌కు నీరు సరఫరా చేయడం జరిగే బృహ త్కర పక్రియ డిసెంబర్‌లో జరగనుందన్నారు. వెనుకబడిన మార్కాపురం డివిజన్‌లో మెరుగైన వైద్య సేవలు అందించాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రూ.475 కోట్లతో మెడికల్ కాలేజీని ఏర్పాటు చేశారన్నారు. కిడ్నీ వ్యాధిని నియంత్రించేందుకు ఆ మెడికల్ కాలేజీలో ఏర్పాటు కానున్న నెఫ్రాలజి విభాగాన్ని కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో మెడికల్ కాలేజీల్లో ప్రవేశాలు ప్రారంభం కానున్నాయన్నారు. అన్ని రంగాల్లో వెనుకబడిన పశ్చిమ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసే దిశగా వైఎస్సార్సీ సన్నాహాలు చేస్తుందన్నారు. సంక్షేమ పథకాలు అమలుతో ఓ అభినయ అంబేద్కర్‌గా, ఓ జ్యోతిరావుపూలేగా చరిత్రపుటలో జగన్ నిలిచిపోతారన్నారు. గత టిడిపి హయాంలో ఏ వర్గానికి కూడా మేలు జరగలేదని, జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి వర్గం సంతోషంగా జీవనంసాగిస్తుందన్నారు. ఇంగ్లీష్ మీడియం అమలు, అమ్మ ఒడి, విద్యా దీవెన, గోరు ముద్ద, వంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ విద్య, వైద్య రంగాలకు పెద్ద పీట వేశారన్నారు. మాజీమంత్రి కొలుసు పార్ధసారది మాట్లాడుతూ బీసీ వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా వైసీపీ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించిన 75ఏళ్ల తరువాత ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాల అభివృద్ధి ఒక సామాజిక విప్లవంగా సాగుతుందన్నారు. జనాభా నిష్పత్తిన గతంలో న్యాయం జరగలేదని, కేవలం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలోనే అది సాధ్యమైందన్నారు. ప్రతి పేదవానికి చదువు, వైద్యం అందించడం జరుగుతుందన్నారు. సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి దేశానికే ఆదర్శంగా నిలిచారని అన్నారు.

మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి మాట్లాడుతూ మార్కాపురం నియోజకవర్గ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నామన్నారు. అర్హత కలిగిన ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలను అందిస్తూ ఇంటి వద్దకే పాలన తీసుకురావడం జరుగుతుందన్నారు. వెలిగొండ ప్రాజెక్టుకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారని, ఆయన తనయుడు జగన్‌మోహన్‌రెడ్డి త్వరలోనే ఆ ప్రాజెక్టుకు ప్రారంభోత్సవం చేయనున్నారని అన్నారు. మార్కాపురం నియోజకవర్గంలో రూ.1700 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. మార్కాపురంలో మెడికల్ కాలేజీ, పొదిలి పెద్ద చెరువు రిజార్వాయర్ నిర్మాణం వంటి కార్యక్రమాలు సహకారం ఓ చారిత్రాత్మకం అన్నారు. మార్కాపురం పట్టణంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ హయాంలో చేపట్టిన సాగర్ మంచినీరు అందించడం జరిగిందని, అసంపూర్తిగా నిలిచిపోయిన పైపు లైను నిర్మాణానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రూ.22కోట్లు మంజూరు చేశారని, ఆనిధులతో పనులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. స్పందన కార్యక్రమం ద్వారా ప్రతి పౌరుడి సమస్యను జవాబుదారి తనంతో పరిష్కరించడం జరుగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ పార్టీని ఆదరించి గెలిపించాలనిఅన్నారు. అంతకముందు స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ విజయ సాయిరెడ్డి, వైఎస్సార్ జిల్లా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి, వైపీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షంషీర్ అలిబేగ్, మార్కాపురం మున్సిపల్ చైర్మన్ చిలంచర్ల బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్లు షేక్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, వైసీపీ నాయకులు మురారి వెంకటేశ్వర్లు, ఉత్తమ్, మున్సిపల్ కౌన్సిలర్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, వివిధ కార్పొరేషన్ల డైరక్టర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున హాజరయ్యారు. అంతక ముందు ప్రముఖులందరిని ఎమ్మెల్యే కెపి నాగార్జునరెడ్డి దుశ్శాలువాతో సత్కరించారు.

## వారం - వర్జ్యం

తేది : 07-11-2023, మంగళవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఆశ్వీయుజ మాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
దశమి పూర్తి, మఖ సా.4.23
వ.రా.1.22-3.10, దు.ఉ.8.25-9.11
2) రా.10.35-11.26
శుభసమయం ఉ.7.30-8.10
స్వాతి కార్తె
రాహుకాలం మ.3.00-4.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** ప్రభుత్వపరమైన పనులు సానుకూల పడతాయి. మీ ప్రతిభా పాటవాలు వెలుగు చూస్తాయి.

**వృషభం :** ఆర్థిక మార్గాలు మెరుగ్గా ఉంటాయి. రాజకీయపరమైన చర్చలు సాగిస్తారు. క్రయవిక్రయాలు.

**మిథునం :** గతంలో ఆత్మీయులతో ఏర్పడినటువంటి తగాదాలు నేడు సమసిపోతాయి.

**కర్కాటకం :** విలువైన ఆస్తుల పత్రాల భద్రతా విషయమై విశేషమైన జాగ్రత్తలు పాటించాలి.

**సింహం :** ఉన్నత స్థానంలోని వారు మీ నుండి సలహాలను స్వీకరిస్తారు. ఆరోగ్యం సాధారణంగా ఉంటుంది.

**కన్య :** వ్యాపారస్తులకు అనుకూలం. ఆర్థిక విషయ వ్యవహారాలలో తగు జాగ్రత్తలు అవసరం.

**తుల :** వృత్తి, ఉద్యోగాల పరంగా ఉపకరించే సంఘటనలు చోటు చేసుకుంటాయి.

**వృశ్చికం :** రహస్య సంప్రదింపులు జరుపుతారు. క్రమశిక్షణకు ప్రాధాన్యతనిచ్చి లాభపడతారు.

**ధనుస్సు :** చాలా వరకు మీ అంచనాలకు అనుగుణంగానే నేడు కాలం గడుస్తుంది. ధనలాభం.

**మకరం :** మీ మాటల చాతుర్యంతో ఎదుటివారిని ఆకట్టుకోగలుగుతారు. సందర్భోచితంగా వ్యవహరిస్తారు.

**కుంభం :** ఉల్లాసభరితంగా కాలం గడుపుతారు. కారణంలేని చికాకులు చోటు చేసుకుంటాయి.

**మీనం :** వాహనం కొనుగోలు చేసే సూచనలు గోచరిస్తున్నాయి. ఆత్మీయ వర్గానికి సహాయపడతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

సాహిత్ గత వారం జాబితా పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు fb.com/vaartha
PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM
7-11-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 278, పేజీలు : 12 వెల : 6.50

నేపాల్, ఢిల్లీలో మళ్లీ భూప్రకంపనలు 9లో

బిల్లులపై గవర్నర్లు చర్యలు తీసుకోవాలి : సుప్రీం



సోమవారం విజయవాడ ప్రధాన బస్‌స్టేషన్‌లో జరిగిన ప్రమాద దృశ్యం

# బస్సు బీభత్సం

### విజయవాడ ప్రధాన బస్‌స్టేషన్‌లో ప్లాట్‌ఫాంపైకి దూసుకొచ్చిన బస్సు

### ముగ్గురు మృతి, మరో ఇద్దరి పరిస్థితి విషమం

### గవర్నర్, సిఎం దిగ్భ్రాంతి

### మృతుల కుటుంబాలకు 10 లక్షల ఎక్స్‌గ్రేషియా, 5 లక్షలు ప్రకటించిన ఆర్టీసీ

**విజయవాడ, నవంబరు6, ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ పండిట్ నెహ్రూబస్‌స్టేషన్‌లో ఆర్టీసీ బస్సు బీభత్సం సృష్టించింది. 12వ ప్లాట్‌ఫాంపై నిరీక్షిస్తున్న ప్రయాణికులపైకి బస్సు వేగంగా దూసుకుని వెళ్లింది. ఈ ఘటనలో ఇద్దరు అక్కడిక్కడ మృతిచెందారు, మరొకరు ఆస్పత్రిలో మరణించారు. వారిలో ఆర్టీసీ బుకింగ్ క్లర్క్, ఓమహిళ, ఆరునెలల బాబు మృతి చెందారు. వీరుకాక మరోమహిళకి తీవ్ర గాయాలయ్యాయి. ఈఘటనపై గవర్నర్ నజీర్ ≫2

# ఇంటింటికి 'సంక్షేమం'

- సంక్షేమ పథకాలు అందలేదనే వారిని గుర్తించి ప్రయోజనం కలిగించాలి
- ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ కార్యక్రమాలు వివరించాలి
- 9 నుంచి 'వై ఎపి నీడ్స్ జగన్' కార్యక్రమం
- అధికారులతో సమీక్ష జరిపిన సిఎం జగన్

**విజయవాడ, నవంబరు6, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో గత నాలుగున్నరేళ్ల కాలంలో ప్రభుత్వం అమలులోకి తీసుకుని వచ్చిన ప్రతి విప్లవాత్మక మార్పు గురించి ప్రజలకు వివరించాలని ఏపీ సీఎం జగన్ ఆదేశించారు. సంక్షేమ పథకాలు అందని వాళ్ల విషయంలో వీలైనంత త్వరగా చర్యలు చేపట్టాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. ఈ నెల 9 నుంచి ప్రారంభంకాబోయే" వై ఏపీ నీడ్స్ జగన్"పై అధికారులతో సోమవారం తన క్యాంప్ కార్యాలయంలో సమీక్షను సిఎం జగన్ నిర్వహించారు. సమీక్షలో ఆయన కీలకంగామాట్లాడుతూ ప్రభుత్వం చేసిన మేలు గురించి ప్రధానంగా ప్రచారం చేయాలని అధికారుల్ని సిఎం జగన్ ఆదేశించారు. సిఎం జగన్ మాట్లాడుతూ గ్రామాల వారిగా ఎంత డిబిటి ఇచ్చాం. ఎంత మందికి ఏ విధంగా లబ్ది జరిగింది తెలియాలన్నారు. గ్రామాల వారిగా ఏయే పథకాలు ద్వారా లబ్దిపొందారో వివరించాలన్నారు. ఆర్థిక ప్రగతిలో గతంలో ఎలాఉండేవాళ్లం, ఇప్పుడు ఎలా ఉన్నామో అనే అంశాలపై ప్రజలకు తెలియజేయాలన్నారు. గత నాలుగున్నరేళ్లలో ప్రజలకు జరిగిన అభివృద్ధిని వివరించాలన్నారు. మనం తెలిసినంతలో ప్రతి కుటుంబానికి ఉపయోగపడ్డామన్నారు. మనల్ని ద్వేషించిన వారికి ప్రయోజనం కలిగించామన్నారు. మన తీరు నచ్చితే వారే ప్రేమిస్తారని భావించామన్నారు. పేదలందరికి ఏ సామాజిక వర్గంలో ఉన్నారనే అంశాన్ని పక్కనపెట్టి సహాయం అందించామన్నారు. 18 దిశ పోలీసు స్టేషన్లను ఏర్పాటు చేసామన్నారు. ప్రతి దిశ పోలీసు స్టేషన్ పరిధిలోను అత్యధికంగా మహిళా పోలీసు ఉద్యోగులనే ఏర్పాటు చేసామన్నారు. దిశ యాప్ ద్వారా ఎక్కడ మహిళలపై దాడులు, ఇబ్బందులు కలిగినట్లు సమాచారం అందితే అక్కడికి పోలీసు సిబ్బంది చేరుకుని, నేరస్తులపై చర్యలు తీసుకుంటున్నారన్నారు. కేవలం 21 రోజుల వ్యవధిలో దిశచట్టం కింద స్త్రీలకు వ్యతిరేకంగా జరిగే నేరాలను నియంత్రించేందుకు వీలుగా నిందితులపై చర్యలు తీసుకుంటున్నామన్నారు.

ఈ చట్టపరిధిలో కేసులను విచారించేందుకు ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్లను ఏర్పాటు చేసామన్నారు. ఫోరెన్సిక్ ల్యాబ్‌లతో సహా నేర నిరూపణ సాంకేతికంశాలు అందుబాటులో ఉంచామన్నారు. దిశ యాప్‌పే 1.35కోట్ల మంది అక్కచెల్లెమ్మలు డౌన్



లోడ్ చేసుకున్నారు, లక్షకుపైగా కేసులు ఈ యాప్ ద్వారా పరిష్కారం అయ్యాయన్నారు. విద్యా దీవెన కార్యక్రమం కింద రూ.నాలుగువేల కోట్ల మొత్తాన్ని ఫీజు రీయింబర్సుమెంటుగా జమచేసామన్నారు. వాహనమిత్ర, రైతుభరోసా, పింఛనుకానుక, సున్నా వడ్డీ, లానేస్తం, నేతన్ననేస్తం, మత్స్యకార భరోసా, అమ్మఒడి, ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ≫2

# ప్రజలందరికి ఉచిత వైద్యం

### జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంప్‌లకు మంచి ఆదరణ

### ఇంటి ముంగిటకే వైద్య సేవలు: సిఎం జగన్

**విజయవాడ,నవంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజా ఆరోగ్య సంరక్షణ ప్రభుత్వ ప్రధాన బాధ్యతని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. వారు తమ జేబుల్లోంచి వైద్యం కోసం ఒక్క పైసాకూడా ఖర్చు పెట్టకూడదన్నారు. వైద్యం ప్రజలకు ఉచితంగానే అందాలన్నారు. ఈ కీలకాంశాన్ని గుర్తించినందునే ప్రజల ఇంటి ముంగిటనే వైద్యసేవలు అందిస్తున్నామన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కింద నిర్వహిస్తున్న ఆరోగ్యశిబిరాలు అసాధారణమైనవన్నారు. రోగులకు జబ్బు నయం అయ్యే వరకు పూర్తి స్థాయిలో చేయూతను ఇవ్వడమే ఈ కార్యక్రమ కీలక ఉద్దేశమన్నారు.

సోమవారం సిఎం జగన్ తన కార్యాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై అన్ని జిల్లా కలెక్టర్లు, జిల్లా స్థాయి వైద్యాధికారులతో సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్షలో ఇప్పటి దాకా మంచి పురోగతిని సాధించామన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష అత్యంత ముఖ్యమైన అంశంగా మనం భావిస్తున్నామన్నారు. దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలున్నవారికి, క్యాన్సర్ ఇతర సంక్లిష్ట వ్యాధులున్న వారిని గుర్తించి వారికి అపరిమిత వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మన గ్రామ/అర్బన్ వార్డు సచివాలయాల దగ్గర నిర్వహిస్తున్న ఆరోగ్యశిబిరాలు దాదాపుగా చివరి దశకు వచ్చాయన్నారు. 10,032 గ్రామ సచివాలయాల్లో ఇంచుమించు 98శాతం, వార్డు సచివాలయాల్లో 77శాతం శిబిరాల నిర్వహణ పూర్తయిందన్నారు. శిబిరాల్లో గుర్తించిన పేషెంట్లుకు చేయూతనివ్వడం చాలా ముఖ్యమన్నారు. ఇవి సాధారణ వైద్య శిబిరాలు కావన్నారు. శిబిరాల నిర్వహణ పూర్తయ్యాక అసలు పని మొదలవుతుందన్నారు. శిబిరాల్లో గుర్తించిన రోగులకు పూర్తి స్థాయిలో చేయూతను ఇవ్వడం అనేదే అత్యంత ముఖ్యమైందన్నారు.

ఒక కుటుంబంలో ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న వాళ్లకు పూర్తిగా నయం అయ్యేంత వరకు చేదోడుగా నిలవడమే, జగనన్న ఆరోగ్య సురక్ష ప్రధాన ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో మొదటి అడుగుగా ప్రతి ఇంటికివెళ్లి జల్లెడ పడుతూ, అందరికి పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ఆ రోగులను ఆరోగ్య శిబిరాలకు తీసుకుని రావడం, పరీక్షలు నిర్వహించడం, అక్కడ మందులు ఇవ్వడం జరుగుతోందన్నారు. అర్బన్ ఏరియాల్లో 91శాతం, గ్రామీణ ప్రాంతాల్ల 94శాతం స్క్రినింగ్ పూర్తయిందన్నారు. 1.44 కోట్లు కుటుంబాల్లోని వారికి ఇప్పటికే స్క్రీనింగ్ పూర్తి చేసారన్నారు. 6.4 కోట్ల ర్యాపిడ్ పరీక్షలు నిర్వహించారు. ఇప్పుడు మనం జగనన్న సురక్ష కార్యక్రమం చివరి దశలో ఉన్నామన్నారు. ఇప్పటికే దీనికి సంబంధించిన ఒక యాప్‌ను మనం వాడుతున్నామన్నారు. క్యాంపులకు వచ్చే ప్రతి ఒక్కరి వివరాలు తీసుకుంటున్నామన్నారు. వారి ఆరోగ్య పరిస్థితులను యాప్ ద్వారా నమోదు చేస్తున్నామన్నారు.

ఈ సమాచారం ఆధారంగా తదుపరి చికిత్సలు ఎక్కడ చేయించాలనే దానిపై మన దగ్గర డేటా ఉందన్నారు. జగనన్న సురక్ష క్యాంపుల్లో నవంబర్ 5 కల్లా 85 వేల మంది పేషెంట్లును తదుపరి చికిత్సల కోసం నెట:వర్క్ ఆస్పత్రి/ టీచింగ్ ఆస్పత్రులకుఉ మ్యాప్ చేయాలన్నారు. ఆ తరువాత విలేజ్ క్లినిక్‌కు, ఫ్యామిలీ డాక్టర్‌కు, గ్రామ సచివాలయంలోని వైద్య, ఆరోగ్య సిబ్బందితో అనుసంధానం చేయించాలన్నారు. వారి ద్వారా వీరికి నయం అయ్యేంత వరకు తగిన విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. 13,850 కేసులను ఇప్పటి వరకు చేయూతను ఇచ్చి వారిని తదుపరి చికిత్సల కోసం ఆస్పత్రులకు పంపించడం జరిగిందన్నారు. మిగిలిన వారిని కూడా ఆస్పత్రులకు పంపించి వారికి మంచి చికిత్స అందించేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వారికి కావాల్సిన మందులు ఇచ్చి, వారిని నయం అయ్యేంత వరకు కూడా తగిన విధంగా చేయూతను ≫2



సోమవారం మార్కాపురంలో సామాజిక సాధికారత బస్సుయాత్ర సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తున్న మంత్రి మేరుగ నాగార్జున. చిత్రంలో మంత్రి ఆదిమూలపు తదితరులు

### ప్రతి పేదవాని ఆర్థిక బలోపేతమే ప్రభుత్వ ధ్యేయం

### 31 లక్షల పేదలకు నివేశన స్థలాల పంపిణి

### సామాజిక సాధికారత బస్సు యాత్రలో మంత్రి మేరుగ నాగార్జున

# రాష్ట్రంలో సామాజిక విప్లవం

**ఒంగోలు, నవంబరు 6, ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా సామాజిక విప్లవానికి తెరతీశారని రాష్ట్ర మంత్రి, ప్రకాశం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మేరుగ నాగార్జున స్పష్టం చేశారు. సామాజిక సాధికారిత బస్సు యాత్రలో భాగంగా మార్కాపురం పట్టణంలోని గడియారస్తంభం వద్ద ఎమ్మెల్యే కెపి నాగార్జున రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి ప్రజలనుద్దేశించి మాట్లాడారు. అంబేద్కర్ ఆలోచన, జ్యోతిరావుపూలే స్పూర్తితో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభ్యున్నతే ధ్యేయంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ దేశంలోనే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఓ చారిత్రాత్మక విప్లవానికి నాంది పలికారని అన్నారు. టిడిపిహయాంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలపై దాడులు జరిగా యని, ఎస్సీ, బీసీ వర్గాలను చంద్రబాబు అవహేళన చేసి వారి సంక్షేమాన్ని విస్మరించారని అన్నారు.

ప్రజాసంకల్ప యాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీ లన్నింటిని నెరవేర్చి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభ్యున్నతే ధ్యేయంగా రాజ్యాంగ హక్కులు కల్పిస్తూ సమాజంలో వెనుకబడిన కులాల అభ్యున్నతికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పెద్ద పీట వేశారని అన్నారు. పైసా అవినీతి లేకుండా సంక్షేమ పథకా లను పేదలకు అందిస్తూ వారి ఆర్థిక బలోపేతానికి కృషి చేయడం ద్వారా అంబేద్కర్ కోరుకున్న వ్యవస్థ సాఫల్యమైందన్నారు. విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకురావడంతో పాటు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. టిడిపి హయాంలో 600లకు పైగా హామీలను ఇచ్చిన చంద్రబాబు అన్ని వర్గాలను మోసం చేశారని ≫2



బస్సుయాత్ర బహిరంగ సభకు హాజరైన అశేష జనసందోహం

## దీపావళి సెలవు 13న

**విజయవాడ, నవంబరు6, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో దీపావళి పండుగ సెలవును 13గా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. గతంలో ప్రభుత్వం విడుదల చేసిన సెలవుల జాబితా ప్రకారం ఈ నెల 12వ తేది ఆదివారం అధికారికంగా దీపావళికి సెలవుగా ప్రకటించారు. ఈ క్రమంలో సాధారణ సెలవులు, ఆప్షనల్ సెలవుల జాబితాలో ఉద్యోగుల విజ్ఞప్తిని అనుసరించి సంప్రదాయక తిథులు ఇతరంశాలను పరిగణనలోకి తీసుకుని దీపావళి సెలవును 13న అధికారికంగా నిర్ణయించారు. గతంలో ప్రకటించిన సెలవుల క్యాలెండర్‌ను అనుసరించి 13వ తేది ఆప్షనల్ హాలీడే కాగా, ఇప్పుడు సాధారణ సెలవుగా నిర్ణయించారు. ఈ మార్పును వివరిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేసారు.

### ఫైబర్‌నెట్ కేసు
## ఆస్తుల జప్తునకు సిఐడి పిటిషన్

**విజయవాడ, నవంబరు6, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ఫైబర్‌నెట్ కేసులో ఆస్తుల అటాచ్‌మెంట్ కోసం సిఐడి విజయవాడ ఎసిబి కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ కేసులో చంద్రబాబు కీలక నిందితునిగా ఉన్నారు. చంద్రబాబుపై ఇటీవల ఫైబర్‌నెట్ కేసుకు సంబంధించి ఎసిబి కోర్టులో సిఐడి పిటిషన్ వేసింది. ఈ కేసులులో ముందస్తు బెయిల్‌కు చంద్రబాబు న్యాయవాదులు ఎపి హైకోర్టును ఆశ్రయించినట్లు సమాచారం. ఈ క్రమంలో చంద్రబాబకు సన్నిహితులకు చెందిన 7 ≫2



సోమవారం తమిళనాడు సరిహద్దుల్లో పట్టుబడిన ఎర్రచందనం దుంగలను పరిశీలిస్తున్న పోలీసు అధికారులు

# 'పుష్ప'ల ఆటకట్టు

### రూ.4.31 కోట్ల విలువైన ఎర్రచందనం స్వాధీనం

### ఐదుగురు అంతర్‌రాష్ట్ర స్మగ్లర్ల అరెస్ట్

### ఆంధ్రా, తమిళనాడు సరిహద్దుల్లో పోలీసుల దాడులు

### నిందితులపై పిడి యాక్ట్: ఎస్పీ పరమేశ్వరరెడ్డి

**తడ, నవంబరు 6 ప్రభాతవార్త:** ఆంధ్రా, తమిళనాడు సరిహద్దుల్లో తిరుపతి జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలీసులు దాడులు జరిపి పెద్దఎత్తున ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్నారు. ఇటీవల పుష్ప సినిమా తరహాలో సరిహద్దుల నుంచి తమిళనాడుకు ఎర్రచందనం అక్రమ రవాణా జరుగుతుందని అధికారులకు సమాచారం అందింది. తడ మండలం పన్నంగాడు జాతీయ రహదారి వద్ద పోలీసులు దాడులు జరిపి రెండు వాహనాల్లోని 5 వేల 388 కిలోల బరువు ఉన్న ఎర్రచందనం దుంగలను పట్టుకున్నారు. ఇందుకు సంబంధించి రెండు ఖరీదైన కార్లను కూడా స్వాధీనం చేసుకున్నారు. అంతర్ రాష్ట్ర ముఠాకు చెందిన ఐదుగురు ముద్దాయిలను పట్టుకున్నారు. ఇంతపెద్దమొత్తంలో సరుకు నిందితులతో సహా పట్టుబడటం చాలారోజుల తర్వాత చోటుచేసుకుంది. సోమవారం తిరుపతి జిల్లా పోలీసు ఉన్నతాధికారులు ఈదాడులగురించి పూర్తి సమాచారం మీడియాకు వెల్లడించారు. పెద్దపన్నం ≫2



సోమవారం పుట్టపర్తిలో మీడియాతో మాట్లాడుతున్న పురందేశ్వరి

### ప్రభుత్వ విధానాలపై మాట్లాడితే
# టిడిపి కోవర్టులా!
### బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి

**పుట్టపర్తిటౌన్, నవంబరు 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ అమలు చేస్తున్న విధానాలపై మాట్లాడితే తనను టిడిపి కోవర్టు అంటూ వైఎస్సార్సీ నాయకులు ముద్ర వేస్తారా? అంటూ రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి ప్రశ్నించారు. సోమవారం పుట్టపర్తిలో ఆమె మీడియాతో మాట్లాడుతూ, వైఎస్సార్సీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించడంలో ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ పూర్తిగా విఫలం కావడంతో తాను వైఎస్సార్సీ విధానాలపై మాట్లాడడం జరుగుతోందన్నారు. అంత మాత్రనా తాను టిడిపి కోవర్టు ఎలా అవుతానని ప్రశ్నించారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలిగా పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పర్యటన చేయాలనే ఆలోచనలో భాగంగా శ్రీసత్యసాయి జిల్లాకు విచ్చేయడం జరిగిందని, ఈ జిల్లా అంటే నందమూరి వంశానికి ప్రత్యేక అభిమానం ఉందన్నారు. తన తండ్రి నందమూరి తారకరామారావును ఈ జిల్లా ప్రజలు చాలా ప్రేమించారని, ఒక రకంగా తాను శ్రీసత్యసాయి జిల్లాలోకి రాగానే తన తండ్రీ ఆశీస్సులు అందుకున్న అనుభూతి కలిగిందన్నారు. రాష్ట్ర విభజన అనంతరం కొత్తరాష్ట్రంగా అనేక ఒడిదుడుకులు ఎదుర్కొవాల్సి వస్తోందని, ఈనేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఆంధ్రరాష్ట్రాన్ని ముందంజలో నిలపబడానికి మోడీ నాయకత్వంలో ఇతోధికంగా నిధులు ఇస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం వాటిని సద్వినియోగం చేసుకోవడంలో విఫలమైందన్నారు. పాతిక లక్షల గృహాలు మంజూరు చేయగా, గత ప్రభుత్వం కేవలం 3 లక్షల గృహాలు మాత్రమే నిర్మించిందని, ఈ ప్రభుత్వం ఏమేరకు ఇళ్లు నిర్మించిందో ప్రజలే చెప్పాలన్నారు.

ఇదే సందర్భంలో శ్రీసత్యసాయి జిల్లాలోని హిందూపురం పట్టణంలో సుమారు 2.50 లక్షల మంది జనాభా ఉండగా, త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం కేంద్ర ప్రభుత్వం అమృత్‌పథకం క్రింద రూ.195 కోట్ల నిధులు ఇవ్వడం జరిగిందన్నారు. పెనుకొండ వద్ద గల గొల్లపల్లి రిజర్వాయర్ నుండి పైప్‌లైన్ ద్వారా హిందూపురంకు త్రాగునీరు అందించేం దుకు కేంద్ర ప్రభుత్వమే ముందుకు వచ్చిందని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. జిల్లాలో జాతీయ రహదారుల నిర్మాణం కొరకు వందల కొట్ల రూపాయలను కేంద్ర ప్రభుత్వం ఇచ్చిందని, అందులో 42వ జాతీయ రహదారికి రూ.600 కోట్లు, ధర్మవరం, కదిరి నియోజకవర్గంలో పనులు చేపట్టడం జరిగిందన్నారు. పెనుకొండ, మడకశిర, నియోజకవర్గం, కొడికొండ చెక్‌పోస్టు, నుండి కర్ణాటకలోని శివర వరకు రోడ్డు నిర్మాణంకు నిధులు ఇవ్వడం తెలిసిందేనన్నారు. సర్వశిక్ష అభియాన్ క్రింద కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతోనే రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులకు, విద్యార్థినులకు ఉచిత దుస్తులు, ఉచిత బూట్లు, పుస్తకాలు, పంపిణీ చేశారని, పురందేశ్వరీ వివరించారు. రాష్ట్రంలోని అన్ని విషయాలలో కూడా కేంద్ర ప్రభుత్వమే సహాయపడుతుందే తప్ప రాష్ట్ర ప్రభుత్వం చేసిందేమీ లేదన్నారు. కానీ అనేక పథకాలకు రాష్ట్ర ముఖ్యమంత్రిపేరు పెట్టుకోవడం జరిగిందన్నారు.

వార్త

రాజకీయాలు వ్యక్తిత్వాన్ని నాశనం చేస్తాయి.

- బిస్మార్క్

# పొంచివున్న క్షీరసంక్షోభం!

వ్యవసాయరంగానికి అనుబంధ పరిశ్రమల్లో ఎంతోకీలకమైన పాడిపరిశ్రమ నేడు సంక్షోభంలో కూరుకుపోతున్నదేమోననిపిస్తున్నది. ఇప్పటికే దేశవ్యాప్తంగా కోట్లాది మంది రైతులు పాడిపశువులను అమ్ముకోవడంతో పాల ఉత్పత్తికి మంగళం పాడారు. చిన్నచిన్న డయిరీలు కొన్ని మూతపడగా, మరికొన్ని అదేబాటలో పయనిస్తున్నాయి. ప్రభుత్వరంగంలో పనిచేస్తున్న ఏవో కొన్ని డయిరీలు తప్ప అధికశాతం నష్టాల ఊబిలోనే కూరుకుపోయాయనే చెప్పొచ్చు. ప్రైవేట్‌పరంగా నడుస్తున్న పెద్దపెద్ద డయిరీలకు అంతగా ఇబ్బంది లేకపోయినా ఆ నిర్వాహకులు కూడా గడ్డు సమస్యలను ఎదుర్కొంటున్నారు. కరోనా తర్వాత పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. కార్మికుల కొరతతోపాటు దాణా ధరలు పెరగడం, కృత్రిమ గర్భధారణ సమస్యలతోపాటు పశువులకు ముద్దచర్మ వ్యాధి, పశుగ్రాసం కొరత లాంటివి చుట్టుముట్టడంతో అనేకమంది రైతులు తమ పశువులను అమ్ముకుంటున్నారు. ఫలితంగా దేశవ్యాప్తంగా పాలకొరత రానురాను పెరిగిపోతున్నది. ముఖ్యంగా వేసవిలో సమస్య మరింత జటిలమయ్యే పరిస్థితులు కన్పిస్తున్నాయి. ఈ పాలకొరతను ఆసరాగా తీసుకొని కొందరు దళారులు కల్తీ పాలను తయారు చేస్తున్నారనే వార్తలు సామాన్యుల్లో ఆందోళన కలిగిస్తున్నది. వినియోగానికి, ఉత్పత్తికి వ్యత్యాసం పెరిగే కొద్దీ దాన్ని రద్దు చేసేందుకు ఈ దళారులు కృత్రిమ రసాయనికాలతో సింథటిక్ పాలను తయారు చేస్తున్నారు. గతంలో ఎన్నోసార్లు పట్టుబడిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఈ సందర్భాల్లో కేసులను నమోదు చేసి శిక్షలు వేయించినా తిరిగివచ్చి అదే వ్యాపారంలో కొనసాగుతున్నారు. పాల కల్తీ దేశవ్యాప్తంగా పెద్ద సమస్యగా మారిందని గతంలో సుప్రీంకోర్టు ఆవేదన వ్యక్తం చేసింది. దేశంలో ప్రజలకు విక్రయించే పాలల్లో 68శాతానికిపైగా కల్తీయేనన్న వాస్తవాన్ని జాతీయ ఆహార భద్రత ప్రమాణాల మండలి తనిఖీల్లో ఎన్నోసార్లు బయటపడింది. రాష్ట్రంలో కేంద్రపాలిత ప్రాంతాల్లో అధికశాతం కల్తీ జరుగుతున్నదని నివేదికలు స్పష్టం చేశాయి. స్వచ్ఛమైన పాల లభ్యత అటు ప్రపంచవ్యాప్తంగా కూడా సమస్యగా మారింది. ప్రపంచ పాలవ్యాపారాన్ని శాసించే న్యూజిలాండ్ వంటిదేశాలు కూడా ఈ సమస్యను ఎదుర్కొంటున్నాయి. అయితే ఆ దేశాల్లో ఎప్పటికప్పుడు పటిష్టమైన చర్యలు తీసుకుంటూ నివారించగలుగుతున్నారు. కానీ భారత్‌లో ఆ పరిస్థితి కన్పించడం లేదు. పెరుగుతున్న జనాభా, పట్టణీకరణ వల్ల పాలు, పాల ఉత్పత్తులకు గిరాకీ ఊహించని రీతిలో పెరిగిపోతున్నది. దానికి అనుగుణంగా పాల ఉత్పత్తులు పెరగడంలేదు. దీంతో పాల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. కానీ పాల రైతులకు మాత్రం అంతంత మాత్రంగానే అందుతున్నది. ఇటీవల కాలంలో వెలుగుచూసిన ముద్దచర్మవ్యాధి క్రమంగా అన్ని రాష్ట్రాలకు వ్యాపించింది. గత యేడాది చివరి నాటికి దేశవ్యాప్తంగా దాదాపు 31లక్షల పశువులకు ఈ వ్యాధిసోకగా లక్షాడెబ్భైవేల పశువులు మృతిచెందాయి. ఈ వ్యాధి సోకిన పాడిపశువుల్లో పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గిపోయింది. ప్రపంచ ఆహార వ్యవసాయసంస్థ (ఎఫ్ఏఓ) నివేదిక ప్రకారం 2021-22లో ఇండియాలో దాదాపు ఇరవైకోట్ల టన్నులకుపైగా పాలను ఉత్పత్తి చేసింది. పాల ఉత్పత్తుల్లో ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉన్న భారత్ అవకాశాన్ని అందిపుచ్చుకోలేకపోతున్నదనే వాదనను తోసిపుచ్చలేం. ఏదిఏమైనా భారత్‌లో పాలకల్తీఅదుపు లేకుండాపోతున్నది. ఉత్తరప్రదేశ్, ఒడిశా, పశ్చిమబెంగాల్, తదితర రాష్ట్రాల్లో పాలనమూనా తనిఖీల్లో కల్తీ జరిగినట్లు బయటపడింది. పాల నాణ్యత పెంపు విషయంలో అటు కేంద్రప్రభుత్వానికి కానీ, ఇటు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు కానీ నిర్దిష్టమైన ప్రణాళిక లేదనే చెప్పొచ్చు. ప్రభుత్వపరంగా పథకాలు ఉన్నప్పటికీ నిధులు కేటాయించడంలో అంతంత మాత్రంగానే ఉండడం పాల ఉత్పత్తిపై ప్రభావం చూపుతున్నది. దేశవ్యాప్తంగా ప్రమాణాల నిర్ధారణ సంస్థలు పనిచేస్తున్నా వాటికి నిర్ధారణ జరిపే తీరిక, సమయం లేకుండాపోతున్నది. మరికొన్ని సంస్థల్లో పాతుకుపోయిన అవినీతి కారణంగా సమగ్ర నిఘాకొరవడింది. తెలుగు రాష్ట్రాల్లో కూడా పరిస్థితి ఇందుకు భిన్నంగాలేదు. కూలీల కొరత, పశుగ్రాసం, దాణా సమస్యలతో ఉత్పత్తులు తగ్గి, కల్తీ పెరిగిపోతున్నది. తెలుగు రాష్ట్రాల్లో ఇరవై నుంచి ఇరవైఐదు శాతం ఉన్న కొరత ప్రస్తుతం ముప్పై శాతానికి దాటిపోయిందని అది నలభైశాతానికి చేరుకున్నా ఆశ్చర్యపడాల్సిన పనిలేదని అనధికార సమాచారం. దీనిని భర్తీ చేసేందుకు కల్తీకి పాల్పడుతున్నారు. హోటళ్లల్లో విక్రయించే తినుబండారాల్లో సింథటిక్ పాలనే వాడుతున్నారు. యూరియా, వంటనూనెలు, డిటర్జెంట్ వంటి రసాయనికాలతో పాలను తయారు చేస్తున్నారు. ఇలాంటి పాలు ఎన్నోసార్లు పట్టుబడ్డాయి కూడా. శిక్షలు కఠినంగా లేకపోవడం, చాలావరకు కేసుల్లో సరైన సాక్ష్యాలు రుజువులు చేయలేకపోవడంతో చాలా కేసులు వీగిపోతున్నాయి. అందుకే చట్టాలన్నా, అధికారులన్నా కల్తీపాల వ్యాపారుల్లో భయభక్తులు లేకుండాపోయాయి. దేశవ్యాప్తంగా పరిశీలించినా ప్రస్తుతం ఇరవై కోట్ల టన్నుల పాల ఉత్పత్తి అవుతున్నట్లు అంచనా. అందరికి పాలు అందాలంటే ముప్పై కోట్లవరకు చేరాలని అంచనా వేస్తున్నారు. ఈ వ్యత్యాసాన్ని పూడ్చడానికి ఇప్పట్లో సాధ్యమయ్యే అవకా శాలు లేవని సంబంధిత వర్గాలే అంచనా వేస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో లక్ష్యం చేరడం సాధ్యంకాకపోవచ్చు. ముఖ్యంగా పాడిపరిశ్రమ భారమై రైతులు వాటిని వదిలించుకోవడానికి ఎక్కువ మొగ్గుచూపుతున్నారు. పాడిపరిశ్రమపై పాలకులు ప్రత్యేక దృష్టి పెట్టాలి. ముఖ్యంగా రైతులకు ప్రోత్సాహాలు మాటల్లో కాకుండా చేతల్లో చూపాలి.

ఒక జాతిని అది వున్న స్థితి నుంచి, అది ఉండవలసిన స్థితికి మార్చేందుకు పోరాడేవారే నిజమైన రాజనీతిజ్ఞులు.



డబ్ల్యు.ఆర్. అల్జర్

అసహ్యకర విషయాలను అద్భుతరీతిలో వివరించగలగడమే రాజనీతి శాస్త్రం.



ఐజక్ గోల్డ్‌బర్గ్

# ఓటు బ్యాంకులుగా ప్రవాస భారతీయులు!

**ప్రవాసీ భారతీయ దివస్ బడా పారిశ్రామికవేత్తల పెట్టుబడిని ఆహ్వానించే ఒక సంపన్నుల కార్యస్థలంగా రూపుదిద్దు కుంటున్నదే కానీ శ్రమ జీవులను ఒక్కతాటికి తీసుకొచ్చే శ్రమైక జీవన సౌందర్యాన్ని ఒకవేదికపై ఆవిష్కరించలేకపోతున్నది. కార్మికుడిగా వెళ్లి ఎన్నో వ్యాపారాల్లో ఉన్నతస్థాయి అందుకున్న మన భారతీయ గల్ఫ్ ప్రవాసీలు, ప్రవాసీ భారతీయ దివస్‌లో ప్రవాసీ సమ్మాన్ అవార్డు అందుకోలేకపోతున్న అంశమేబాధాకరం. ఇలా తమకు జరుగుతున్న అన్యాయాన్ని, తమపై ప్రభుత్వాల నిర్లక్ష్యాన్ని ఎన్నిసార్లు ప్రభుత్వాల దృష్టికి తెస్తున్నా, పట్టించుకున్న పాపాన పోలేని స్థితిలో తెలంగాణ శాసనసభకు జరుగుతున్న ఎన్నికలలో గల్ఫ్ సంఘాల నాయకులు పోటీలో ఉండాలని నిర్ణయించుకున్నారు. ఎన్నికల్లో నలుగురు గల్ఫ్‌సంఘాల నాయకులు నామినేషన్లు దాఖలు చేయడానికి సిద్ధమైనారు.**



రామకిష్టయ్య సంగనభట్ల

మానవజాతి పరిణామ క్రమంలో వలస ఒక ముఖ్యమైన మార్గం. విశ్వవ్యాప్తంగా నా భారతావని అనే స్వామి వివేకానందుల మాటలను నిజం చేస్తూ భారతీయ మూలాలు లేని మనుషులు లేరు. భారతీయుల మేధాశక్తి ఒక దశలో వలస పోయింది. ఆనకుండా మేధోవలస అనే పరిస్థితి వచ్చింది. మేధా సంపత్తి వైటల్‌కాలర్ ఉద్యోగాల పేరిట యూరోప్ వైపు వలసలు జరిగితే, అపార కండబలం ఉండి శ్రామికులుగా గల్ఫ్‌దేశాలకు నిరక్షరాస్యులైన కార్మికవర్గం విస్తృత స్థాయిలో వలసలు జరిగా యి. వలసల ప్రక్రియ భారత జాతివికాసానికి గణనీయమైన బాటలు పరిచింది. వ్యక్తిగత అభివృద్ధితోపాటు దేశాభివృద్ధి శర వేగంగా జరగడం ప్రారంభమైంది. 90వ దశకంలో వచ్చిన ఆర్థిక సరళీకరణ, ప్రపంచీకరణ విధానాలు కూడా కొంత అభివృద్ధికి దోహదపడ్డాయి. ఈ వలసలకు అభివృద్ధికి గల ప్రముఖమైన సంబంధాన్ని కాదనలేం. విస్మరించలేం. వలసలను విస్తృత కోణంలో అర్థం చేసుకోగలిగితే ప్రతిఒక్కరి ప్రయోజనాలు నెర వేరుతాయి. సమిష్టి ప్రయోజనాలు మెరుగుపడతాయి. ఒక వైపు ప్రపంచం ఒక కుగ్రామం అయినా నేడు సంపన్న పాశ్చాత్య దేశాల భారతీయుల సేవలు ఇంకా అవసరమైన దేశాలు స్థిర నివాసం ఏర్పర్చుకొనుట కోసం ఎన్నో రాయితీ ప్రయోజనాలు వలస మార్గాలను సులభతరం చేశాయి. అనేక దేశాలలో ప్రవాస భారతీయులు అక్కడి దేశపు చట్టసభల్లో ప్రముఖమైన స్థానాల్ని కైవసం చేసుకుంటున్నారు. వివిధ దేశాల్లో భారత సంతతివారు అందరూ కలిసి దాదాపు మూడు కోట్ల వరకూ వివిధ దేశాల్లో స్థిరపడ్డారు. మాతృదేశ అభివృద్ధికి ఎందరో దేశాభిమానంతోవిశేష కృషి చేస్తున్నారు. నేడు భారతజాతి ప్రగతిలో ప్రవాస భారతీయుల భాగస్వామ్యం చిరస్మరణీయం. గల్ఫ్‌దేశాలకు పెద్ద సంఖ్యలో మనదేశం నుండి కార్మికుల వలసలు 1970 నుండి మొదలై, నేటికీ కొనసాగుతున్నాయి. వీరి ఆర్జన మొత్తం ఈదేశానికి పంపుతున్న నేపథ్యంలో ఆర్థిక సైనికులైన గల్ఫ్‌వలస కార్మికుల వలస జీవితాల్లో గణనీయమైన మార్పు రావాల్సి ఉంది. కార్మికులుగా వలస వెళ్లిన వీరు తిరిగి కుటుంబాన్ని కలవాలి అంటే అది ఒక



గొప్ప విజయమే. ఇట్టి కార్మికులు గల్ఫ్‌నుండి 48 డిగ్రీలపై ఉండే అధిక ఉష్ణోగ్రతలో తమరక్తాన్ని చెమట చుక్కలుగా, ఆపై విదేశీ మారకంగా మార్చి పంపుతున్న క్రమంలో, విదేశీ మారకంతో క్రూడాయిల్, పెట్రోల్ వంటివి కొనడానికి ఉపయోగపడుతున్నాయి. కరోనా నేపథ్యంలో గల్ఫ్ కార్మికులు గమ్యస్థాన దేశంలో బతుకు జీవుడా అని మాతృభూమికి తిరిగి రావడానికి పడిన ఇబ్బందులు వర్ణనాతీతం. ఈ ప్రక్రియలో మొత్తంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరించిన తీరు ప్రవాసీ కార్మికులకు వారి సంక్షేమానికి కృషి చేస్తున్న నాయకులకు తీవ్ర నిరాశకు గురి చేసింది. వారి నుండి టాక్స్‌ల రూపంలో అందుకుంటున్న ప్రభుత్వాలు, వారి దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి విధానపరమైన నిర్ణయాలు తీసుకున్న దాఖలాలే లేకపోగా వారిని ఓటు బ్యాంక్‌గా మార్చుకుంటూ ఆచరణకు నోచుకోలేని హామీలతో కాలం వెళ్లదీయడం అత్యంత శోచనీయం. కార్మికుల జీవిత భీమా, ఆరోగ్య సంరక్షణ, మృత ధన సహాయం, పునరావాసం పునరేకీకరణ, నైపుణ్యంతో తిరిగి వచ్చిన కార్మికులకు తోడ్పాటు ప్రధానంగా గల్ఫ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డుఏర్పాటు చేయాలని, అప్పుడే ప్రవాసీల కృషికి గుర్తింపుఇచ్చినట్లు అవుతుందని ప్రవాసీ లేబర్ యూనియన్ బాధ్యులు చేస్తున్న అభ్యర్థనలను అరణ్యరోదనలే అవుతున్నాయి. ఒకనాడు ఉన్నత విద్య అనంతరం మోహన్‌దాస్ కరమ్ చంద్ గాంధీ దక్షిణాఫ్రికాకు వెళ్లి న్యాయవాద వృత్తి చేపట్టేలా చేసింది. 1893లో దక్షిణాఫ్రికాకు వెళ్లి మహాత్మాగాంధీ దేశం బానిస రాజులచేతిలో మగ్గిపోతుంది అనేవాస్తవాన్నిగ్రహించి జనవరి 9, 1915న దక్షిణాఫ్రికా నుంచి భారతదేశానికి జాతిపిత మహాత్మాగాంధీ తిరిగివచ్చిన దినం సందర్భంగా మహా త్ముడు ప్రవాసీ నాయకుడే అనే భావనతో ప్రవాస భారతీయుల దినోత్సవాన్ని జరుపుకుంటారు. కానీ ఈ ప్రవాసీ భారతీయ దివస్ బడా పారిశ్రామికవేత్తల పెట్టుబడిని ఆహ్వానించే ఒక సంపన్నుల కార్యస్థలంగా రూపుదిద్దుకుంటున్నదే కానీ శ్రమ జీవులను ఒక్కతాటికి తీసుకొచ్చే శ్రమైక జీవన సౌందర్యాన్ని ఒక వేదికపై ఆవిష్కరించలేకపోతున్నది. కార్మికుడిగా వెళ్లి ఎన్నో వ్యాపారాల్లో ఉన్నతస్థాయి అందుకున్న మన భారతీయ గల్ఫ్ ప్రవాసీలు, ప్రవాసీ భారతీయ దివస్‌లో ప్రవాసీ సమ్మాన్ అవార్డు అందుకోలేకపోతున్న అంశమేబాధాకరం. ఇలా తమకు జరుగుతున్న అన్యాయాన్ని, తమపై ప్రభుత్వాల నిర్లక్ష్యాన్ని ఎన్నిసార్లు ప్రభుత్వాల దృష్టికి తెస్తున్నా, పట్టించుకున్న పాపాన పోలేని స్థితిలో తెలంగాణ శాసనసభకు జరుగుతున్న ఎన్నికలలో గల్ఫ్ సంఘాల నాయకులు పోటీలో ఉండాలని నిర్ణయించుకున్నారు. ఎన్నికల్లో నలుగురు గల్ఫ్ సంఘాల నాయకులు నామినేషన్లు దాఖలు చేయడానికి సిద్ధమైనారు. ●

# భారత్, బ్రిటన్ ఆర్థిక సంబంధాలు మెరుగుపడేనా?

డా.కె.ఆసయ్య ఐఐఎస్

ప్రపంచంలోని గ్రేట్ పవర్స్ అన్నికూడా పరిస్థితుల ప్రభావం వలన తమ ఆధిపత్యాన్ని కోల్పోయి ఆధారభూతంగా మారుతున్నాయా? వలస, సామ్రాజ్యవాదం, పెట్టుబడిదారీ వ్యవస్థతో ఎదిగిన ఆధిపత్య దేశాలు పూర్వ వైభవాన్ని కోల్పోవడం వలన నూతన వసతులు, ఆదాయ మార్గాల కొరకు అన్వేషణలో పడ్డాయి. తరాల అంతరాలతో ఆ దేశాల నాయకత్వం మారుటవలన కూడా నూతన పంథాతో ఆర్థిక వనరులు, వాణిజ్యం, వ్యాపారాల కొరకు వెంపర్లాడుతున్నాయి. అందులో ఒకప్పటి సూర్యుడు అస్తమించని సామ్రాజ్య నేతలైన బ్రిటిష వారు తమ కొనసాగింపు కొరకు గతంలో వలస దేశాలతోఆర్థిక, వాణిజ్య సంపదకు కృషి చేసేవి. బ్రిటిష్ దేశంలో నాయకత్వపు మార్పు, కన్సర్వేటివ్ పార్టీ నాయకత్వానికి ఇండియా సంతతికి చెందిన రిషిసునాక్ ప్రధానమంత్రి అవ్వడం, బ్రిటన్ ఎదుర్కొనే ఆర్థిక మాంద్యాన్ని తగ్గించి పూర్వవైభవాన్ని పొందుటకు, తమ స్థితిని మెరుగుపరుచుటకు ప్రయత్నిస్తున్నారు. మిస్టర్ సునాక్, ఎంపి, కన్సర్వేటివ్ పార్టీ నాయకుడిగా ఎంపిక అయిన తర్వాత బ్రిటన్ ఆర్థికస్థితిని గూర్చి శతవిధాలుగా ప్రయత్నం చేస్తున్నారు. బ్రిటిష్ పార్టీలు, నాయకులు చోద్యం చూస్తున్నాయి. ఒకప్పటి బ్రిటిష్ వలస దేశం ఇండియా సంతతి నేటి బ్రిటిష్ దేశపాలన చేయనున్న తరుణంలో మూడో ప్రపంచ దేశాలన్ని మద్దతు పలకాలి. నేడు ప్రపంచాన్ని శాసిస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వనరులు, సహజ సంపద, విజ్ఞానాన్ని అందిపుచ్చుకొని ఒకప్పటి వలసలు ఎదిగాయి. అందులో ఇండియా ఒకటి అన్నా అతిశయోక్తికాదు. బ్రిటిష్ ఆర్థిక వ్యవస్థ ఐరోపా దేశాల ఆర్థిక వ్యవస్థలతో ముడిపడి ఉంది. ఈ దశాబ్దపు మొదటిలో కొవిడ్-19తో అన్ని దేశాలు నష్టపోయాయి. బ్రెక్సిట్ బ్రిటన్ ఐరోపా యూనియన్ నుండి వైదొలగడం వలన తన భారాన్ని కొంత తగ్గించుకొన్నది. బ్రెక్సిట్ ఐరోపా యూనియన్ దేశాలు ఏ వీసాలు, పాస్‌పోర్టులు లేకుండా బ్రిటన్‌కు వచ్చి కార్యకలాపాలు కొనసాగించవచ్చు. అందువలన బ్రిటన్‌లోని స్థానికులు కొన్ని వసతులు కోల్పోయేవారు. ఐరోపా దేశాల వారు బ్రిటన్‌లో ఉద్యోగాలు, ఉపాధిపొందుతూ స్థానికులతోపాటు పోటీపడేవారు. అంతేకాకుండా బ్రిటన్ వాణిజ్య వ్యాపారంలో కూడా పాలుపంచుకోవడం వారికి నచ్చలేదు. దానితో ఐరోపా యూనియన్ నుండి వైదొలగడం మంచిదని కన్సర్వేటివ్‌పార్టీ కోరింది. దానితో కన్సర్వేటివ్ పార్టీ నాయకుడిగా జాన్‌పాల్ ఎన్నికయ్యారు. ఆయన జర్నలిస్టులు, పాత్రికేయ వృత్తిలో ఘనుడు. దానితో తన ఆలో




చలను అమలు చేయడానికి పూనుకొన్నారు. బ్రిటన్‌లోని భూస్వాములకు కన్సర్వేటివ్ నాయకుని పాలన నచ్చలేదు. మొదటి టర్మ్‌లో బాగా పనిచేశారు. రెండోసారి పదవికాలంలో సాధారణ ద్రవ్యోల్బణం బ్రిటన్ ఆర్థికస్థితిని కోలుకోకుండా చేసింది. అంతేగాక జాన్‌స్టాన్ కన్సర్వేటివ్ పార్టీ ప్రతినిధులలో నమ్మకాన్ని కోల్పోవడమే కాక ఇతర స్కామ్‌లలో ఇరుక్కోవడం. కొవిడ్-19 ప్రపంచ ప్రజలను ఇబ్బందులు పాలుచేయడమేకాక ఎనిమిది మిలియన్ ప్రజల ప్రాణాలు తీసుకొంది. ఆర్థికంగా దెబ్బతీసింది. ఐరోపా దేశాలన్నింటి మీద దీని ప్రభావం పడింది. అదే సమయంలో రిషిసునాక్ ప్రధాని అయ్యాక బ్రిటన్‌ను చాకచక్యంగా ముందుకు నడిపిస్తున్న తరుణంలో రష్యా- ఉక్రెయిన్ యుద్ధం వచ్చింది. ఆ యుద్ధ ప్రభావం బ్రిటన్ వాణిజ్య, వ్యాపారాల మీద పడింది. అదే విధంగా బ్రిటన్ రాణి మరణం, చార్లెస్3 బ్రిటన్ రాజు కావడంతో చకచక జరిగిపోయాయి. రిషిసునాక్‌కు బ్రిటన్ ఆర్థికమంత్రిగా అనుభవం ఉంది. బ్రిటన్ దేశ వ్యాపారాలన్నీ ఐరోపా యూనియన్ దేశాలతో సంబంధం కలిగి ఉన్నాయి. బ్రిటన్ అన్ని దేశాలకు మాతృక. బ్రిటన్ రాజు, లేక బ్రిటన్ రాణిలే బ్రిటన్ వ్యాపారంలోను దేశ వ్యవహారాల్లో భాగస్వాములు. బ్రిటన్ ఆర్థికంఅంతా రాజరికం చుట్టు తిరుగుతుంది. బ్రిటిష్ ప్రజలు కావాలని రాజరికాన్ని కొనసాగిస్తూనే పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థను కొనసాగిస్తున్నది. బ్రిటన్ సుసంపన్నదేశం. ప్రపంచంలోని వలస ఆధిపత్య సామ్రాజ్యవాదాన్ని నడిపిస్తూ పెట్టుబడిదారీ వ్యవస్థతో నడుస్తున్న దేశం. అమెరికా తరువాత అంత ప్రభావంకలిగిన దేశం. బ్రిటన్ పెద్ద దేశాల ఆధిపత్యానికి తలమానిక. సంస్కరణలకు పుట్టినిల్లు. మాగ్నాకార్టా 1215తో అంకిత రాజ్యాంగం కలిగిన, విజయవంతమైన పార్లమెంటరీ ప్రజాస్వామ్యంతో కూడుకొన్నది. పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి తల్లివంటిది. నేడు ఆ సామ్రాజ్యంలో భాగమైన భారత్ సంతతికి చెందిన రిషిసునాక్ ప్రధాని కావడం. బ్రిటిష్ దేశాన్ని ఆధిపత్యం వహించడం ఎంతో శ్రేష్ఠమైన చర్య. బ్రిటన్ ఇండియా సంబంధాలు చెరగనివి. భారత్ అభివృద్ధికి బ్రిటన్ విద్య, భాష, సంస్కృతులకు పట్టణాభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నది. యుకె ప్రధాని రిషిసునాక్ ఇండో బ్రిటన్ వ్యాపార ఒప్పందాలు కుదుర్చుకున్నారు. బ్రిటిష్ ఇండియా ప్రజల మధ్య ఆర్థిక సంబంధాలను పెంపొందించుకొనుటకు కృషి జరుగుతూ ఉంది. ఇండియామార్కెట్‌లో బ్రిటిష్ న్యాయం, అకౌంటెన్సీ ద్వారా వ్యాపారలావాదేవీలు పెంచుకొన్నవి. వృత్తి సర్వీసులను ఇండియా, యూకె, ఇండియా-ఆస్ట్రేలియాతో పెంపొందించుకొంటున్నాయి. బ్రిటిష్ ప్రతిపక్ష పార్టీ అయిన బ్రిటన్ లేబర్‌పార్టీ కన్సర్వేటివ్ ప్రధాని రిషిసునాక్ ప్రతిపక్ష లేబర్ పార్టీ నాయకుడు కెయిన్ స్టార్మర్ ప్రకారం బ్రిటన్ ఓటరు మార్పు కోరుకున్నట్లు పేర్కొన్నారు. బ్రిటన్ తన వ్యాపారాలను కాపాడుకొనేందుకు అమెరిక బాటను అనుసరించుతున్నది. అటు రష్యా, ఉక్రెయిన్ యుద్ధంలోను, ఇజ్రాయిల్, హమాస్ యుద్ధంలో బ్రిటన్ తన ప్రముఖ పాత్రను పోషించనున్నది. ●

# సైన్స్‌రంగంలో పరిశోధనలు ప్రపంచానికే ఆదర్శం



సుంకవల్లి సత్తిరాజు

ఒకప్పటి సమాజంలో ప్రపంచంలో ఎవరైనాగొప్ప వ్యక్తులుంటే వారిని, వారి సేవలనుగుర్తించి గౌరవించేది. అలాంటి వ్యక్తులు ఏ రంగంలో కృషిచేసినా వారి కృషికి నీరాజనాలర్పించేది. అక్షరాస్యత అతి తక్కువగా ఉండే నాటి సామాజిక వ్యవస్థలో సామాన్య జనం సైతం ప్రపంచ గమనాన్ని మార్చిన ప్రముఖులు గురించి తమ పిల్లలకు కథలుగా వినిపించేవారు. నాటి విద్యార్థులు సైతం వివిధరంగాలకు చెందిన వ్యక్తులగురించి ప్రపంచానికి వారి ద్వారా ఒనగూడిన ప్రయోజనాల గురించి పుస్తకాల్లో చదువుకుని జ్ఞానాన్ని పెంపొందించుకునేవారు. గణిత, భౌతిక, రసాయన, జీవశాస్త్రాల్లో విశేషకృషి చేసిన శాస్త్రవేత్తలను, వారి విజ్ఞాన సంపత్తిని వేనోళ్ల కొనియాడేవారు. దురదృష్టవశాత్తు నేడు ఆ పరిస్థితులు తలకిందులైనాయి. ప్రసార, ప్రచార మాధ్యమాలు, సాంఘిక మాధ్యమాలు, రాజకీయాలు, సినిమాలు, సీరియల్స్‌తో జనజీవితాలను ప్రభావితం చేస్తున్న నేపథ్యంలో వర్తమానంలో మిగతా రంగాలన్నీ సరైన ఆదరణకు నోచుకోలేకపోతున్నాయి. ఆయా రంగాలకు చెందిన వ్యక్తులు, వారి ప్రతిభ దేశానికి వివిధరూపాల్లో వారు చేస్తున్న కృషి, కఠోరశ్రమ, నిజమైన గుర్తింపునకు నోచుకోలేకపోవడం దురదృష్టకరం. ప్రాచీనకాలానికి చెందిన కొందరు వివిధ శాస్త్రాల్లో, పలుఅంశాల్లో ప్రసిద్ధిగాంచారు. నాటికి, నేటికీ ఏనాటికీ చరిత్ర గుండెల్లో సజీవంగా మిగిలే ఉంటారు. ఇప్పటికీ గణితశాస్త్రం అనగానే శ్రీనివాస రామానుజన్ జ్ఞాప్తికి రావడం సహజం. సత్యేంద్రనాథ్‌బోస్, మనముందు, మన మధ్య నడయాడిన అబ్దుల్ కలాం తదితరులు ఎందరో వివిధ రూపాల్లో భారత జాతికి విశేష సేవలందించారు. వీరిని మరవగలమా? 'కనద'ను ప్రాచీన భారత ప్రథమ సహజశాస్త్రవేత్తగా భావిస్తారు. ఆధునిక భారత శాస్త్రవిజ్ఞానానికి ప్రేరణగా మొదటి భారత జాతీయ ప్రొఫెసర్‌గా సర్.సి.వి. రామన్‌గా పిలవబడే చంద్రశేఖర వెంకటరామన్ భౌతిక శాస్త్రంలో అనితర సాధ్యమైన ప్రతిభకనపరచి ఖండాంతర ఖ్యాతి నార్జించాడు. నోబెల్ బహుమతి పొందిన మొదటి భారతీయ శాస్త్రవేత్తగా చరిత్ర సృష్టించాడు. ఇంతటి ప్రతిభగల శాస్త్రవేత్తను స్మరించుకోవడం మన కనీస బాధ్యత. ఒకప్పటికీ, ఇప్పటికీ సైన్స్‌ను గుర్తించడంలోనూ, సైన్స్‌ద్వారా చేకూరిన ఫలితాలను అనుభవించడంలోనూ గణనీయమైన మార్పులొచ్చాయి. సైన్స్‌లేనిదే మానవ మనుగడ లేదు. ఇది అక్షరసత్యం. అయితే విజ్ఞాన శాస్త్ర ఫలాలను ఆరగిస్తూ, అందుకు కారణమైన శాస్త్రవేత్తల కృషిని మరవడం క్షంతవ్యంకాదు. సైన్స్ ప్రపంచ గమనాన్ని మార్చేసింది. మూఢ నమ్మకాలవలన అభివృద్ధి అడుగంటుతుందని, శాస్త్రవిజ్ఞానం సమాజాన్ని పురోగతిలో నడిపిస్తుందని నిరూపితమైనది. ఎంతో మంది తమ ప్రాణాలను బలిపెట్టి, సైన్స్‌కు పట్టిన గ్రహణాన్ని తొలగించారు. తమ పరిశోధనా ఫలితాలతో జనజీవనాన్ని సమూలంగామార్చేశారు. సైన్స్‌కారణంగా ప్రపంచంలో ఎన్నోఆవిష్కరణలు జరిగాయి. సౌకర్యవంతమైన జీవన విధానం అలవడింది. భారతదేశంలోసైన్స్ సాధించిన ప్రగతి, ప్రాచీన కాలం నుండి నేటి ఆధునిక యుగం వరకు భారతీయ శాస్త్రవేత్తలు సాగించినకృషి, పోషిస్తున్న పాత్ర అనిర్వచనీయమైనది. ఎంతో మంది శాస్త్రవేత్తలు భారతీయ ప్రతిభ



ను ప్రపంచానికి చాటిచెప్పి, గుర్తింపు తెచ్చారు. అటువంటి వారిలో సర్ సి.వి రామన్ అగ్రస్థానంలో నిలబడతారని చెప్పడంలో అతిశయోక్తి లేదు. భౌతిక శాస్త్రంలో విశేష కృషి చేసి, ఆధునిక సైన్స్ రంగంలో నోబెల్ బహుమతి పొందిన మొదటి భారతీయుడిగా సి.వి.రామన్ ప్రఖ్యాతి గాంచారు. 'రామన్ ఎఫెక్ట్' ద్వారా సర్.సి.వి రామన్ ప్రజ్ఞకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభించింది. ఆధునిక భారతీయ సైన్స్‌కు ఆద్యుడిగా జగదీష్ చంద్రబోస్ పేరొందగా 'రామన్ ఎఫెక్ట్' ద్వారా చంద్రశేఖర వెంకటరామన్ ప్రపంచ శాస్త్రవేత్తలను ఆశ్చర్యపరచి అనేక ప్రశ్నలను పటాపంచలు చేసి, తనను అనుమానించి, అవమానించిన వారి నోటితోనే ప్రశంసల వర్షం కురిపించుకున్న అపారమైన మేధాసంపత్తి గల భారతీయ శాస్త్రవేత్త సి.వి.రామన్. భారతీయ ప్రతిభ అణగదొక్కబడుతున్న కాలంలో తన ఆలోచనాపరిధిని సైన్స్‌కు జతపరచి, ఆధునిక శాస్త్రవిజ్ఞానంలో, భౌతికశాస్త్రంలో అంతుబట్టని విషయాలను తన మేధస్సుతో అతి తక్కువ ఖర్చుతో పరిశోధనలు చేసి సత్ఫలితాలు సాధించి భారత ఖ్యాతిని ఇనుమడింప చేసిన చంద్రశేఖర్ వెంకటరామన్ అప్పటి బ్రిటిష్ ఇండియా ఏలుబడిలో ఉన్న మద్రాసు ప్రెసిడెన్సీలో ప్రస్తుత తమిళనాడు రాష్ట్రంలోని తిరుచిరాపల్లివద్ద గల అయ్యాన్ పెటాయ్ అనే గ్రామంలో 1888 నవంబరు 7వ తేదీన జన్మించాడు. భౌతిక శాస్త్ర అధ్యాపకుడిగా పనిచేసిన తన తండ్రి ప్రభావం రామన్‌పై విశేష ప్రభావం చూపించింది. చిన్నవయసులోనే కాంతికి సంబంధించిన వివిధ అంశాలపై తీవ్రంగా అధ్యయనం చేసి కాంతిధర్మాలను విశ్లేషించి రామన్ ఎఫెక్ట్‌కు ఊపిరిపోశారు. రామన్ ఎఫెక్ట్ ఒక అద్భుతమైన పరిశీలనాంశం. మొదట్లో రామన్ ఆలోచనలను, సిద్ధాంతాలను హేళన చేసిన శాస్త్ర ప్రపంచం తుదకు ఆయన పరిశోధనలను ధృవీకరించడం జరిగింది. భారతీయ శాస్త్ర ప్రతిభ ప్రపంచ పటంలో సగర్వంగా తలెత్తుకుతిరిగింది. యువతను సైన్స్ దిశగా ప్రోత్సహించడానికి, శాస్త్ర విజ్ఞానం పట్ల అవగాహన పెంపొందించడానికి రామన్‌కు దక్కిన గౌరవం దోహదంచేసింది. ఒకప్పుడు భారతదేశం మేధాశక్తిని విమర్శించిన దేశాలు నేడు భారతీయ యువతలోని తెలివితేటలనుగుర్తించి తమ దేశంలోని ఉద్యోగాల్లో భారతీయులకు విస్తృత అవకాశాలు కల్పించడం భారతీయులకు గర్వకారణం. భారతదేశం అణు, సాంకేతిక, వైద్య అంతరిక్ష రంగాల్లో సాధిస్తున్న ప్రగతి అత్యద్భుతం. కొవిడ్ మహమ్మారితో అతలాకుతలమైపోతున్న ప్రపంచానికి వ్యాక్సిన్ కనిపెట్టి ఇతర దేశాలకు సరఫరా చేసి, భారత్ తన సత్తా చాటింది. భవిష్యత్తులో కూడా భారతదేశం సైన్స్‌రంగంలో అనేక పరిశోధనలు చేసి ప్రపంచానికి ఆదర్శంగా నిలువగలుగుతుందని ఆశించడంలోఎలాంటి అతిశయోక్తిలేదు. మానవ మస్తిష్కంలో జనించే ఆలోచనలు కార్యరూపం దాల్చి, ఆవిష్కరణలకు దారితీస్తే అలాంటి ప్రక్రియను 'విజ్ఞానం' అని చెప్పవచ్చు. నిప్పుపుట్టించడం, వంటచేయడం, గృహాలు నిర్మించుకోవడం, ఆయుధాలను తయారుచేయడం ఇలా ఒకటేమిటి ప్రతిఆలోచన అర్థవంతమైన ఫలితాలకు దారితీసినక్రమాన్ని సైన్స్‌గా పేర్కొనవచ్చు. విజ్ఞానం అంటేఏమిటో కనీస నిర్వచనం తెలియని రోజుల్లోనే భారతదేశం పలు రూపాల్లో విజ్ఞానం వెల్లివిరిసింది. మేధస్సుకు, నాగరికతకు, విజ్ఞానానికి భారతదేశం పెట్టింది పేరు. అయితే అప్పటి పరిస్థితుల్లో భారతదేశం తన ప్రతిభను ప్రపంచానికి చాటలేకపోయింది. భారతీయుల విజ్ఞానం ఇతర దేశాలకు తరలిపోయింది. అయినప్పటికీ భారతీయుల ప్రతిభ కనుమరుగు కాలేదు. భారతీయుల సైన్స్‌పరిజ్ఞానం దశదిశలా వ్యాపించే రోజులు నెలకొన్నాయి. పురాతన భారతీయ విజ్ఞాన శాస్త్రం కూడా నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందడం గర్వకారణం. ఆధునిక విజ్ఞానశాస్త్రంలో భారతీయ ఉపఖండంలో ఆరాధ్యుడిగా ఆధునిక సైన్స్‌రంగానికి తమానికంగా రామన్ ప్రఖ్యాతి గాంచాడు. రామన్ ఎఫెక్ట్‌కు భారతీయ భౌతిక శాస్త్రానికి ఎనలేని ఖ్యాతినార్జించింది పెట్టింది. జీవించి మరణించడం సహజ ప్రక్రియ. మరణించినా చరిత్రలో సజీవంగా మిగలడం కొంతమందికే సాధ్యం. అటువంటి ప్రతిభావంతుల్లో రామన్ అగ్రగణ్యుడు. ●

# ప్రజావాక్కు



## ప్రజాస్వామ్యం గెలిచేదెప్పుడు?

**భారతదేశం** అతిపెద్ద ప్రజాస్వామ్యదేశం అని ప్రపంచవ్యాప్తంగా మనం గొప్పలు చెప్పుకుంటున్నాం తప్పా పాలనలో నిజమైన ప్రజాస్వామ్యాన్ని మాత్రం చూడలేకపోతున్నాం. సర్పంచ్ నుండి పార్లమెంట్‌దాకా ప్రతి ఎన్నికల్లో మూడునుంచి నాలుగు పార్టీలు పోటీ చేయడం వల్ల నలభై శాతం ఓట్లు వచ్చిన పార్టీ అధికారంలోకి వస్తుంటే అరవైశాతం ఓట్లని పంచుకున్న పార్టీలు ప్రతిపక్షంలో కూర్చుంటున్నాయి. అంటే మెజారిటీ ప్రజలకు ఇష్టం లేని నాయకులే పాలకులవుతున్నారు. ఓటు బ్యాంక్ కోసం ప్రభుత్వాలు పథకాల్ని అమలు చేస్తూ దేశాన్ని అప్పుల ఊబిలో ముంచుతున్నాయి. ప్రతి ఎన్నికనిడబ్బు, మద్యం శాసిస్తూ వస్తోంది. పట్టణాల నుండి గ్రామాల దాకా ఓటర్లందరూ ప్రలోభాలకు గురవుతూనే ఉన్నారు. ఎన్నికల్ని డబ్బు శాసించినంత కాలం, ప్రజలు ప్రలోభాలకు గురైనంత కాలం దేశంలో ప్రజా స్వామ్యం ఓడిపోతూనే ఉంటుంది.

-పసునూరి శ్రీనివాస్, మెట్‌పల్లి

## ప్రమాదకరంగా వాయు కాలుష్యం

దేశ రాజధాని న్యూఢిల్లీలో వాయు కాలుష్యం ఆందోళన కలిగిస్తుంది. అక్కడి ప్రజలపై వాయు కాలుష్య తీవ్రత గణనీయంగా పెరిగింది. శ్వాసకోశ సమస్యలు, దగ్గు, జలుబు, కళ్ల మంటలువంటి సమస్యలతో బాధపడుతున్నారు. పాఠశాలలకు రెండు రోజులు సెలువులు కూడా ప్రకటించారు. న్యూఢిల్లీలో పొరుగు రాష్ట్రాల్లో వ్యవసాయ వ్యర్థాలను తగులబెట్టినప్పుడు వెలువడే వాయుకాలుష్యం దేశ రాజధానిని చుట్టుముట్టడం పరిపాటిగా మారింది. దీనికితోడు అడ్డగోలు భవన నిర్మాణాలు, కూల్చివేతలు, కాలం చెల్లిన వాహనాల వినియోగం మొదలైన వాటి వల్లకాలుష్యం ప్రమాదకరంగా మారుతుంది. ఢిల్లీ ప్రభుత్వానికి, కేంద్రంలోని అధికార ప్రభుత్వానికి సఖ్యత లేకపోవడం వలన వాయుకాలుష్యం అరికట్టడం సాధ్యంకావడం లేదు.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## ప్రభుత్వ ఆస్పత్రుల్లో అపరిశుభ్రత

**ఆరోగ్యమే** మహాభాగ్యం అన్నారు పెద్దలు. పేద ప్రజలకు వరప్రసాదంగాప్రభుత్వహాస్పిటల్స్ లు కొనసాగుతున్నాయి. మండల కేంద్రాలు, జిల్లా కేంద్రాల్లో ఉన్న ప్రభుత్వ అస్పత్రులకునిత్యం పేదప్రజలు వస్తుంటారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైద్య ఆరోగ్య శాఖకు కోట్లాది రూపాయలు వార్షిక బడ్జెట్‌లో కేటాయించడం జరుగుతుంది. హాస్పిటల్‌లో ప్రతి చోట పరిశుభ్రంగా ఉంచేలా వైద్యఆరోగ్యశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి.

- ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్‌జిల్లా

## పెరుగుతున్న పేదరికం

**స్వాతంత్ర్యానంతరం** డెబ్భై సంవత్సరాల మన ప్రజాస్వామ్య పరిపాలనలో పేదరికం తగ్గకుండా మందేలేని ఒక దీర్ఘకాలిక వ్యాధిలా ఎంతోమంది ప్రాణాలను బలితీసుకుంటోంది. మరెంతో మందిని బిచ్చగాళ్లుగా ఈ సమాజానికి పరిచయం చేస్తోంది. ఒకనాడు పేద కుటుంబాలవారు ఆర్థిక స్తోమత లేక చదుకోవడానికి మాత్రమే మధూకర మెత్తుకునేవారు. వారినికొక ఇంటిలో బతిమాలి వారికి ఇంటిపని చేసిపెట్టిబదులుగా ముష్టి ఘాతంగా మారాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల వల్ల కొంత మందికి ఊరటకలుగుతున్నా పథకాలకు అర్హత పొందే అవకాశం లేక, అవగాహన లేక అడ్రసు ప్రూఫ్ లేక అనేక మంది అన్నార్తులుగా మిగులుతున్నారు. ఎవరైనా ఏదైనా పెడతారేమో అని ఎదురు చూసే సాధుజంతువుల్లాంటి వాళ్లెందరో ఉన్నారు.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

## సౌకర్యాలు కల్పించాలి

**ఎదుటి** వ్యక్తిని కూర్చోమని చెప్పడం మన భారతదేశ సంప్రదాయం. ఇది మన సంస్కృతిలో ఒక భాగం. ప్రజలు తమ పనుల కోసం, వారికున్న సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాలకువెళ్లినప్పుడు అక్కడవారు కూర్చుకోవడానికి తగినసౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత. కానీ ఇప్పటికీ కొన్ని ప్రభుత్వ ఆఫీసుల్లోప్రజలువారిపనుల కోసం వెళ్లినప్పుడు ఒక్కోసారి సంబంధిత అధికారులు సమయానికి ఉండకపోవచ్చు. లేదావేరే అత్యవసరపనుల్లో నిమగ్నమై ఉండొచ్చు. అలాంటప్పుడు వచ్చినవారు అక్కడే గంటల తరబడి వేచి చూడాల్సివస్తోంది. ఈ రకమైన సమస్యలు ప్రభుత్వ కార్యాలయాల్లో దర్శనమిస్తున్నాయి. కావునా అన్ని ప్రభుత్వ ఆఫీసుల్లో ప్రజలు వచ్చినప్పుడు వారు కూర్చోడానికి సరైన సౌకర్యాలు కల్పించాలి. అలాగే అక్కడ తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యాలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి.

-లింగనబోయిన మహేష్, జనగామ జిల్లా

## గతం గతః

**అప్పుడెప్పుడో** వారు అలా ఉండేవారని చెడ్డవారని ఎవరిని పట్టించుకోకుండా ఎవరికి సహాయం చేయకుండా ఉండేవారని అంటుంటారు. అప్పుడెప్పుడో చెడు ప్రవర్తన కలిగి అలావుంటే ఇక ఎప్పటికి అలాగే ఉంటారని ఏముంది? కసాయిలు, కఠినాత్ములు కూడా కరుణామూర్తులుగా, స్నేహశీలురులుగా, సేవా తత్పరులుగా మారిన వారెందరో ఉన్నారు. వ్యక్తులతోనైనా, రాష్ట్రాల్లోనైనా, వేగంతోనైనా మరెక్కడైనా కాని మార్పులు జరగడం సహజం.

-మిథునం, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

### 8నుంచి ఎస్ఆర్ఎంలో యాంటీబయోటిక్స్‌పై

# అంతర్జాతీయ సదస్సు

మంగళగిరి,నవంబర్ 6,ప్రభాతవార్త : ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ఈనెల 8,9తేదీల్లో యాంటీబయోటిక్స్ భవిష్యత్తుపై అంతర్జాతీయ సదస్సు జరగనుంది.రెండురోజుల పాటు జరిగే ఈ సదస్సులో ఆరు దేశాలకు చెందిన సుమారు 40మంది ప్రఖ్యాత శాస్త్రవేత్తలు,ప్రొఫెసర్లు పాల్గొంటున్నారు.ఎస్ఆర్ఎం యూనివర్సిటీ బయోలాజికల్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో హైబ్రిడ్ మోడ్‌లో జరిగే ఈ సదస్సును ఎస్ఆర్ఎం యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్ కుమార్ అరోరా ప్రారంభించనున్నారు.ఈ సదస్సు నిర్వహణకు డిబిటి వెల్కమ్ ట్రస్ట్ ఆర్థిక సహకారాన్ని

**-హాజరుకానున్న వివిధ విదేశాలకు చెందిన 40 మంది శాస్త్రవేత్తలు**

అందిస్తుంది.రోగ నిరోధకత,యాంటీబయోటిక్స్ భవిష్యత్తు వంటి కీలక అంశాలపై శాస్త్రవేత్తలు సదస్సులో సమగ్రంగా చర్చించనున్నారు.రోగ కారకాల మూలంగా ఎదురవుతున్న సవాళ్ళను పరిష్కరించడానికి దోహద కీలక నిర్ణయాలు,ఆలోచనలను పరస్పరం చర్చించుకునే దిశగా సదస్సును నిర్వహించనున్నట్లు సదస్సు కన్వీనర్లు ప్రొఫెసర్ జయశీలన్ మురుగయ్యన్,డాక్టర్ సుదర్ సన్ గోవిందరాజన్ లు పేర్కొన్నారు.భారత్ తో పాటు జర్మనీ,నెదర్లాండ్స్,బంగ్లాదేశ్,యూకే దేశాలకు చెందిన శాస్త్రవేత్తలు హాజరవుతున్నారు ఈ సదస్సులో యాంటీబయోటిక్స్ భవిష్యత్తుపై తమ అనుభవాలను పంచుకోనున్నారు.ఈ సందర్భంగా శాస్త్రీయ పద్ధతిలో వర్క్‌షాపులు,బృంద చర్చలు ఏర్పాటు చేస్తున్నామని,యూకే ఇన్నోవేట్,ఎమ్మార్ ఇన్స్టిట్యూట్(నెదర్లాండ్స్) గ్లోబల్ ఏఎంఆర్ హబ్ (జర్మనీ)లతోపాటు దేశంలోని వివిధ యూనివర్సిటీలు,పరిశోధనా సంస్థల నుండి 200మంది విద్యార్థులు హాజరవుతున్నారని కన్వీనర్లు పేర్కొన్నారు.

# గుంటూరు వార్త



వైకాపా ప్రజాసంకల్ప యాత్ర ప్రారంభించి ఆరేళ్లు పూర్తయిన సందర్భంగా జడ్పీలో కేక్‌కట్‌చేస్తున్న గుంటూరు జడ్పీ చైర్‌పర్సన్ హెనీ క్రిష్టినా. పార్టీ శ్రేణులు తదితరులు (గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి)

# తెదేపా రైతులకు ఏం చేసిందో... రికార్డులే చెబుతాయి : ప్రత్తిపాటి

చిలకలూరిపేట,నవంబర్6,ప్రభాతవార్త: రైతులకు తెలుగుదేశం పార్టీ ఏం చేసిందో రికార్డులే చెబుతాయి అని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. సోమవారం ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఖరీఫ్ సీజన్‌లో ఎండిన పంటలను మాజీమంత్రి ప్రత్తిపాటి, టిడిపి రాష్ట్ర వ్యవసాయ స్టీరింగ్ కమిటి సభ్యులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరవు మండలాలపై రాష్ట్ర వ్యవసాయశాఖ మం త్రి కాకాణి గోవర్ధనరెడ్డి వ్యాఖ్యలకు రికార్డులే సాక్ష్యమంటూ ప్రత్తిపాటి సూటిగా సమాధానం ఇచ్చారు. తమ హయంలో అనంతపురం జిల్లాకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చామని, ఇన్‌పుట్ సబ్సిడిని సమర్ధంగా అమలుచేసిన జిల్లా కూడా అదేనని ప్రత్తిపాటి తెలిపారు. తాను వ్యవసాయశాఖ మంత్రిగా ఉన్నప్పుడే అనంతపురం జిల్లాకు రూ 1500 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడి విడుదల చేసినట్లు ఆయన గుర్తుచేశారు. ఆ సమయంలో అత్యధికంగా సబ్సిడి అందుకున్న అత్యధిక ఉద్యానవన పంటలు పండించిన జిల్లాగా కూడా అనంతపురం నిలిచిందనే విషయం గమనించాలని ప్రత్తిపాటి తెలిపారు. 90శాతం రాయితీలపై డ్రిప్, స్పింక్లర్లు అందించామని ఆయన తెలిపారు. వ్యవసాయ రంగానికి ఇచ్చిన పథకాల్లో ఇప్పుడు ఎన్ని అమలు చేస్తున్నారో మంత్రి కాకాని సమాధానం చెప్పాలని ప్రత్తిపాటి డిమాండ్‌చేశారు. జగన్ చేతగాక రైతు సమస్యలను గాలికి వదిలేసి రైతు పథకాలన్నీ రద్దు చేశారని ప్రత్తిపాటి మండిపడ్డారు. పైగా ఈ క్రాపింగ్, రైతు భరోసా కేంద్రాలపేరిట రైతులను జగన్ ప్రభుత్వం భారీగా మోసం చేసిందని ప్రత్తిపాటి ధ్వజమెత్తారు. రైతుభరోసా కేంద్రాలలో ఎక్కడ రైతులకు కావలసిన అన్ని అవసరాలు తీరుతున్నాయో మీడియాకు చూపించాలని ప్రత్తిపాటి డిమాండ్‌చేశారు. ఉరవకొండ నియోజకవర్గం పరిధిలో కూడేరు, కలగళ్ల, ఇప్పేరులో దెబ్బతిన్న వేరుశనగ పంటలను, ఉలవ పంటలను పరిశీలించారు. అనంతరం సత్యసాయిజిల్లా పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండలం బోలేమర్రి సమీపంలో వేరుశనగలను పరిశీలించారు. అక్కడనుండి మడకశిరమండలం కోడిగానిపల్లిలో దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ 60శాతం లోటు వర్షపాతం ఉన్నా ప్రభుత్వం ప్రత్యామ్నాయ ప్రణాళికలు, రైతులకు భరోసా ఇవ్వాలని ఆలోచన, అరువది పంటలకు నీరిచ్చి కాపాడుదామనే ప్రయత్నం కూడా చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో



విద్యుత్ హెచ్చుతగ్గులతో మోటార్లు కాలిపోతున్నాయని రైతులు తమ సమస్యలను వెళ్లబోసుకున్నారని ప్రత్తిపాటి తెలిపారు. జిల్లాలో 10లక్షల ఎకరాలు శనగపంట వేసేవారని ఈ సారి 5లక్షల ఎకరాలలో కడా సాగుచేస్తే అవికూడా ఎండిపోతున్నాయని ప్రత్తిపాటి తెలిపారు.ఎండిపోయి దెబ్బతిన్న వాణిజ్య పంటలకు రూ 50వేలు, వేరుశనగలాంటి పంటలకు రూ 25వేలు పరిహారం రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని ఖరీఫ్‌లో ఇచ్చిన రుణాలను మాఫీ చేయిలని ప్రత్తిపాటి డిమండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ స్టీరింగ్ కమిటి సభ్యులు, టిడిపి బృందం సోమిరెడ్డి, కాలవ శ్రీనువాసులు, పయ్యావుల కేశవ్, పరిటా సునీత తదితరులు పాల్గొన్నారు.

# వర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులకు ప్రోత్సాహకాలు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,నవంబరు6, ప్రభాతవార్త: వర్సిటీలోని డాక్టర్ వై.యస్.ఆర్ ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులకు ప్రోత్సహాకాలు దక్కాయి. మెకానికల్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ ఎం.డి తౌసిఫ్ అహ్మద్‌కు సంకల్ప్-2022 ప్రోగ్రాంలో భాగంగా ఆచార్య ఎన్.జి రంగా అగ్రికల్చర్ యూనివర్సిటీ పోషన్ ఇంకుబేటర్ నుంచి రూ.5లక్షల ప్రోత్సా హక బహుమతి లభించింది. చైన్ డ్రాగన్ బోర్డ్ అనే ప్రోడక్ట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్



కి సంబందించి ఈ ప్రోత్సాహక బహుమతికి తౌసిఫ్ ఎంపికయ్యారు. అలాగే ఇదే విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్, ఐక్యుఏసి అసిస్టెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ యం.గోపీకృష్ణకు అవుట్ స్టాండింగ్ పేపర్ అవార్డు ఎల్స్‌వేర్ ఇంటర్నేషనల్ జర్నల్ నుంచి 300 యూ.ఎస్.డాలర్ల నగదు బహుమతి లభించింది. మ్యాగ్నిషియం మ్యాట్రిక్స్ కాంపోజిట్ ఫర్ బయో మెడికల్ అప్లికేషన్స్ అనే అంశంపై గోపీ కృష్ణ రాసిన పరిశోధన పత్రం ప్రచురితమైంది. ఇదే కళాశాలలోని ఈసిఈ విభాగం నాలుగో సంవత్సరం చదువుతున్న పి.జయభరత్ రెడ్డి అనే విద్యార్థికి మాస్ చిప్ అనే హైద్రాబాద్‌కి చెందిన చిప్ డిజైనింగ్ కంపెనీలో అనలాగ్ డిజైన్ ఇంజనీరింగ్ ట్రైనీగా ఎంపికయ్యారు. ఈట్రైనింగ్‌కి ఏడాదికి రూ.6లక్షలు వేతనం లభిస్తుంది. ఈ సందర్భంగా ముగ్గురిని వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్, రెక్టార్ ప్రొఫెసర్ పి.వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.కరుణ, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.సిద్దయ్య, డీన్ ప్రొఫెసర్ ఈ.శ్రీనివాసరెడ్డి, మెకానికల్ విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ సి.హెచ్ తిరుమలరావు, ఈసిఈ కోఆర్డినేటర్ డాక్టర్ జి.ప్రతిభ, అధ్యాపకులు, ఉద్యోగులు అభినందనలు తెలియజేశారు.

## ముఖ్యమంత్రికి తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం కృతజ్ఞతలు

గుంటూరు కల్చరల్,నవంబర్ 6,ప్రభాతవార్త : రాష్ట్రంలోని జర్నలిస్టుల చిరకాల వాంఛ నెరవేర్చబోతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస జగన్మోహనరెడ్డికి తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ప్రత్యేక కృతజ్ఞతలు,అభినందనలు తెలియజేస్తుందని ఆ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అద్యక్షులు మేడవరపు రంగనాయకులు తెలియజేశారు.స్థానిక అరండల్‌పేట తెలుగు జర్నలిస్టుల సంక్షేమ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు రంగనాయకులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సొంతిల్లు అనేది ఒక కల,ఒక ఆస్తి,ఒక భరోసా అని దాదాపు గా రెండు దశాబ్ధాలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జర్నలిస్టులకు అది చిరకాల వాంఛగా మిగిలిందని ప్రస్తుత ముఖ్యమంత్రి రాష్ట్రంలోని ప్రతి ఒక్క జర్నలిస్టుకు మూడు సెంట్ల ఇంటి స్థలాలు ఇచ్చేందుకు ప్రత్యేక మంత్రివర్గ సమావేశం ద్వారా నిర్ణయం తీసుకున్నందుకు త్వరలో రాష్ట్రంలోని జర్నలిస్టులందరూ "థ్యాంక్యూ సీఎం" పేరుతో ప్రత్యేక కార్యక్రమం చేసు న్నట్లు చెప్పారు.ఈ సందర్భంగా తమ తరపున చొరవ తీసుకొని రాష్ట్ర ముఖ్యమంత్రిని ఒప్పించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి,రాష్ట్ర సమాచార శాఖమంత్రి చెల్లుబోయిన వేణుగోపాలరావు,రాష్ట్ర మీడియా సి.రాఘవాచారి ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావులకు కూడా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షులు,ఉపాధ్యక్షులు ఏ.శివకేశవరావు, నేలపాటి రవి,వర్కింగ్ ప్రెసిడెంట్స్ మాలంపాటి శ్రీనివాసరావు,వంగపాటి శివ,ప్రధాన కార్యదర్శి కె.రామారావు,సహాయ కార్యదర్శులు మామిడాల శ్రీనివాసరావు,చెవుల శ్రీనివాసరావు, ఎమ్మెస్సార్ ప్రసాద్,ఎన్ఎస్ఆర్ రాజు,యజ్ఞ నారాయణ,కాటూరి వంశీ,ఎస్ శివశంకరరావు పాల్గొన్నారు.

# చెస్‌లో 'స్టెమ్' విద్యార్థుల ప్రతిభ

గుంటూరు విద్య,నవంబర్ 6,ప్రభాతవార్త : నవంబర్ 14న జరగబోయే బాలల దినోత్సవం సందర్భంగా స్థానిక బ్రాడీపేటలోని ఆధ్య బాలానంద కేంద్రంలో నిర్వహించిన చదరంగం పోటీల్లో స్టెమ్ పాఠశాల విద్యార్థులు విజయం సాధించి బహుమతులు పొందారు.బాలికల విభాగంలో సబ్ జూనియర్స్‌లో ఎం.లాస్యశ్రీ తృతీయస్థానం,జూనియర్ విభాగంలో కె.ఆరాధ్య రెండోస్థానం, అమృతవర్షిణి మూడవస్థానం,సీనయర్ విభాగంలో ఎన్ వర్షిత రెండోస్థానం,ఎండి సఫీనా మూడవ



స్థానంలో బహుమతులు సాధించగా,బాలుర విభాగంలో సబ్‌జూనియర్స్ ధృవ్ ఐదవస్థానం,సీనియ్ విభాగంలో కె.కార్తీకేయ ఐదవస్థానం సాధించి విజేతలుగా నిలిచారు.విజేతలను రెవ.ఫాదర్ భరత్‌రెడ్డి అభినందించారు.పాఠశాల ప్రార్ధనా కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశిస్తూ విద్యతోపాటు క్రీడలు మరియు మానసిక వికాసానికి చదరంగం వంటి క్రీడలు విద్యార్థులకు ఎంతో తోడ్పడతాయని వివరించారు.విద్యార్థులను ఉద్దేశించి వైస్ ప్రిన్సిపాల్ జయశీలి,ఉపప్రధానోపాధ్యాయిరాలు రమాదేవి,మౌనిక,ఉపాధ్యాయులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.విద్యార్థుల విజయానికి విశేషకృషి కనబరిచిన కోచ్ విజయ్‌కుమార్‌ను ఫాదర్ భరత్‌రెడ్డి అభినందనలు తెలిపారు.

# 'తెలుగు భాష పరిరక్షణకు నడుం బిగించాలి'

గుంటూరు కల్చరల్,నవంబర్ 6,ప్రభాతవార్త : తెలుగు సాహిత్య మూలస్థంభాలైన నాటక పద జానపద ప్రక్రియలపై గంగప్ప చేసిన పరిశోధన అజరామరమని మాజీ ఉప సభాపతి డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ తెలిపారు.వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో జరిగిన ఆచార్య గంగప్ప సాహితీ పురస్కార ప్రధానసభలో మండలి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.తెలుగు భాష పునరుజ్జీవానికి ప్రతిఒక్కరు ఉద్యమించాల్సిన తరుణం వచ్చినట్లు ఆయన పిలుపు నిచ్చారు.తెలుగు భాష కనుమరుగై పోతున్న తరుణంలో దాన్ని కాపాడుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అమ్మనుడి పత్రిక సంపాదకులు గంగప్ప పురస్కార గ్రహీత డాక్టర్ సామల రమేష్‌బాబు పిలుపునిచ్చారు.తెలుగు భాషోద్యమానికి గంగప్ప శ్రీకారం చుట్టారని చెప్పారు.ఈ సభకు పోలవరకు కళాసమితి అధ్యక్షులు గోళ్ళ



నారాయణరావు అధ్యక్షత వహించారు.సభలో ఆచార్య షేక్ మస్తాన్ దేవస్థాన కమిటి అధ్య క్షులు సిహెచ్ మస్తాన య్య పురస్కార కమిటీ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ గుమ్మా సాంబశివ రావు డాక్టర్ కందిమళ్ళ సాంబ శివరావు కోశాధి కారి డాక్టర్ వి.సింగా రావు తదితరులు పాల్గొన్నారు.

# 'సంస్థల మనుగడకు ప్రజాసంబంధాలు దోహదం'

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,నవంబరు6, ప్రభాతవార్త: ప్రజా సంబంధాలతో ఆయా సంస్థల అభివృద్ధి రెట్టింపుఅవుతుందని ఏఎన్‌యు జర్నలిజం విభాగాధిపతి డాక్టర్. జి.అనిత అన్నారు. వర్సిటీ జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్స్ విభాగం, పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా





(పిఆర్ఎస్ఐ, అమరావతి చాప్టర్)లు సంయుక్తంగా గుంటూరులోని హిందూ కాలేజ్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఎంబిఏ విద్యార్థులకు సోమవారం ప్రజాసంబంధాలతో కార్పోరేట్ కమ్యునికేషన్స్‌ని ఏవిధంగా పొందవచ్చు అనే అంశంపై ఒక రోజు వర్క్‌షాపు జరిగింది. ఈ వర్క్‌షాపులో ముఖ్యఅతిధిగా పాల్గొన్న అనిత మాట్లాడుతూ ప్రస్తుతం కార్పోరేట్ సంస్థలకు అవసరమైన ప్రజా సంబంధాలను కమ్యూని కేషన్స్ ద్వారా ఎలా ఎలా పొందవచ్చో వివరించారు. ప్రజా సంబంధాలు ఏవిధంగా సంస్థ మనుగడకు దోహదపడతాయో, వాటి వలన ఆయా సంస్థల అభ్యున్నతి ఏవిధంగా జరుగుతుందో కూలంకుషంగా విశదీకరించారు. అలాగే కమ్యూనికేషన్స్, ప్రజా సంబంధాలు లేకపోతే ఆయా సంస్థల మనుగడ ఎలా ఉంటుంది, ఎటువంటి సమస్యలను ఆయా సంస్థలు ఎదుర్కొంటాయి అనే అంశాలను ఉదాహరణలతో వివరించారు. ఇందులోముఖ్యంగా మాస్ మీడియా పాత్ర ఎంతవరకు ఉంటుంది, ప్రజా సంబంధాలు లేని సంస్థల స్థితిగతులు ఎలా ఉంటాయో అనే అంశాలను తెలియజేశారు. అలాగే గుంటూరు దూరదర్శన్ రిపోర్టర్ రవిశంకర్, వర్సిటీ పరిశోధకురాలు యరమాల ఒలీవలు ప్రజా సంబంధాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ వర్క్‌షాపుల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.వి.రమణ, ఐక్యుఏసి డైరెక్టర్ డాక్టర్ కె.లలిత, అధ్యాపకులు వైష్ణవిలు పాల్గొన్నారు.

# అజీజ్ ప్రేమ్‌జీ యూనివర్శిటీ పిజి యుజి'లకు దరఖాస్తులు

విజయవాడ, నవంబర్ 6, ప్రభాతవార్త :అజీజ్ ప్రేమ్‌జీ విశ్వ విద్యాలయం బెంగుళూరు, భోపాల్ క్యాంపస్‌లో పిజి యుజి కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. రెండేళ్ల ఫుల్‌టైమ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులు అయిన ఎంఎ ఎడ్యుకేషన్, ఎంఎ డెవలప్‌మెంట్, మాస్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్, ఎంఎ ఎకనామిక్స్ నాలుగేళ్ల ఫుల్‌టైమ్ రెసిడెన్షియల్ అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులు బిఏ ఆనర్స్, బిఎస్సీ ఆనర్స్, డ్యూయల్ డిగ్రీ బిఎస్సీ, బిఈడి'లకు పిజి యుజి కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. విద్యార్థుల్లో నైపుణ్యం సామాజిక నిబద్ధతను పెంపొందించే కఠినమైన విద్యను అందిచడం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది అర్ధవంతమైన కెరీర్ అవకాశాలు, ఉన్నత విద్యా మార్గాలకు దారి తీస్తుంధని తెలిపారు.

# చౌకడిపోలకు కందిపప్పు సరఫరా హుళక్కేనా..

ఎ కొండూరు, నవంబరు 6, ప్రభాతవార్త :ప్రభుత్వ ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా చౌక డిపోలకు సరఫరా చేస్తున్న కందిపప్పు గత 3 నెలల నుండి డీలర్లు ఎండియు ఆపరేటర్ల ద్వారా పంపిణీ చేయకపోవడం పట్ల ఎ కొండూరు మండలంలోని వినియోగదారులు తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రభుత్వం ఇప్పటికే చౌక డిపోల ద్వారా పేదలకు సరఫరా చేసే నిత్యవసర సరుకుల్లో గత ప్రభుత్వం పంపిణీ చేసిన అనేక నిత్యవసర సరుకులను ఈ పాటికే మంగళం పాడడం ఒక్క బియ్యం పంచదార తప్ప మిగతా సరుకులను పంపిణీ చేయకపోవడం ప్రజా పంపిణీ వ్యవస్థకే తూట్లు పొడిచినట్లుగా ఉందని పలువురు వినియోగదారులు ఆరోపించారు. గత తెలుగుదేశం ప్రభుత్వం చౌక ధరల దుకాణ డీలర్ల ద్వారా పంపిణీ చేసిన బియ్యం, పంచదార, కందిపప్పు, గోధువ, , గోధుమలు, నూనె లాంటి సరుకులను పంపిణీ చేసి ఆదుకోవాలని పేద వినియోగదారులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# పంచాయతీ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి

పెదకాకాని,నవంబర్6ప్రభాతవార్త: పెదకాకానిగ్రామ పంచాయితీలో పనిచేస్తున్న గ్రీన్ అంబాసిడర్లకు రూ.6వేలు ఇస్తున్నారని.కుటుంబ పోషణకు ఏమాత్రం సరిపోవని.పెరిగిన ధరలకు అనుకూలంగా




కనీస వేతనం ఇవ్వాలని ఇవ్వాలని సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ తెలిపారు.ఈకార్యక్రమానికి గ్రామపంచాయితీ ఎంప్లాయిస్ వర్కర్స యూనియన్ జిల్లానాయకుడు నరసింహరావు అధ్యక్షత వహిచారు.ఈసందర్భంగా శివాజీ మాట్లాడుతూ నిత్యవసర వస్తువులు ధరలు విపరీతంగా పెరగడంతో ధరలకు అనుకూలంగా జీతాలు ఇవ్వాలని తెలిపారు.పెండిగ్ జీతాలు వెంటనే చెల్లించాలని,పిఎస్ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డియాండ్ చేశారు.ఈకార్యక్రమంలో గ్రామపంచాయితీ కార్మికులు పాల్గొన్నారు.

## 'నిర్లక్ష్యంతో ఆరోగ్యశ్రీ నిర్వీర్యం'

గుంటూరు కల్చరల్,నవంబర్ 6,ప్రభాతవార్త : పేదలకు అత్యాధునిక కార్పొరేట్ వైద్యాన్ని అందుబాటులోనికి తేవాలని సుమారురెండు దశాబ్ధాలుగా ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పరిస్థితి నేడు అధమంగా ఉందని ఇందుకు ప్రభుత్వ విధానాలు,ప్రైవేటు,కార్పొరేట్ హాస్పటల్స లాభాపేక్ష కారణమని అవగాహన సంస్థ విమర్శిస్తుంది.ఆరోగ్యశ్రీ పథకం క్రిందకు వచ్చే ఆస్పత్రుల సంఖ్య పెరిగిందని,ప్రభుత్వం ఎటా కొన్ని వేలకోట్లు ఖర్చుచేస్తుందని అయితే ఆశించిన పలితం నెరవేరటం లేదని అవగాహన సంస్థ ప్రకటిస్తుంది.ఆరోగ్యశ్రీ అనుమతులు రావడం ఆలస్యమవుతుందని అనుమతులు వచ్చిన తర్వాత ఒకవరుసలో శస్త్రచికిత్సలు నిర్వహిస్తామని,జాప్యమైతే రోగం ముదిరి ప్రాణాలమీదకొస్తుందని భయపెట్టడం ఆరోగులు ఆస్తులమ్ముకొని అప్పులుచేసి శస్త్రచికిత్సలు చేయించుకుంటున్నారని అవగాహన సంస్థ తెలియజేస్తుంది.ఆరోగ్యశ్రీ లక్ష్యం నెరవేరాలంటే ప్రైవేటు,కార్పొరేట్ ఆస్పత్రుల పట్ల కఠినంగా వ్యవహరించాలని,వైద్యులు కూడా తమ వృత్తి నిబద్ధతను పాటించాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

# యార్డుకు 28వేలకు పైగా మిర్చిబస్తాల రాక



గుంటూరు,నవంబర్ 6, ప్రభాతవార్త : గుంటూరు మిర్చియార్డుకు వివిధ ప్రదేశాల నుంచి 28,283 బస్తాల మిర్చి సోమవారం అమ్మకానికి యార్డుకు వచ్చాయి.వీటిలో 24,409 బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి.ఇంకా 12,537 బస్తాల మిర్చి నిల్వఉంది.కామన్ వెరైటీ 334 రకం రూ.10,000 నుంచి 23,000వరకు,ఐదవ నంబర్ రకం రూ.16,000నుంచి 18,000 వరకు, 273 నంబర్ రకం రూ.23,000 వరకు, 341 నంబర్ రకం రూ.9,000 నుంచి 21,000 వరకు, తేజ రకం రూ.10,000నుంచి రూ.24,300వరకు, బాడిగి రూ. 9,700 నుంచి 23,000వరకు,తాలురకం రూ.6,000 నుంచి రూ.14,500 ధరపలికింది.

## షిర్యాదిదారుల సమస్యలకు తక్షణ పరిస్కారం

ఎకొండూరు: ఫిర్యాదు లకు సత్వర పరిష్కా రాలను అందించాలని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. సోమవారం మున్సిపల్ కార్పొరేషన్ లోని కమాండ్ కంట్రోల్ రూంలో జరిగిన స్పందన కార్యక్రమంలో ఆయన 23 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి సమస్యలున్న విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమంలో అందించాలన్నారు. సోమవారం జరిగిన స్పందనలో ఇంజనీరింగ్-7,టౌన్ ప్లానింగ్-11, రెవిన్యూ-1,హెల్త్-3,ఎస్టేట్ విభాగం-1 ఫిర్యాదులను ఆయన స్వీకరించారు. అడిషనల్ కమీషనర్ కెవి సత్యవతి,చీఫ్ మెడికల్ ఆఫీసర్ రత్నావళి,ప్రాజెక్ట్ ఆఫీసర్ (యుసిడి)రోహిణి,డిప్యూటీ సిటీ ప్లానర్ జుబిన్ శిరన్ రాయ్,చీఫ్ ఇంజనీర్ ప్రభాకరరావు,డిప్యూటీ కమీషనర్(రెవిన్యూ)ఏడిహెచ్ శ్రీనివాస్,ఏఒ నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కొల్లిపర సాయినాథుడు

## చిరువ్యాపారులకు తోపుడు బండ్లు పంపిణీ

మంగళగిరి,నవంబర్ 6,ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్,రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి జవ్వాది కిరణ్‌చంద్ సంయుక్త సహకారంతో పెదవడ్లపూడి గ్రామంలో 12మందికి టిఫిన్ తోపుడు బండ్లు,ప్లాట్‌ఫామ్ రిక్షా,ఇస్త్రీ బండ్లను పంపిణీచేశారు.గ్రామంలో లబ్దిదారులకు నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త నందం



అబద్ధయ్య, నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ,మండల పార్టీ అధ్యక్షుడు తోట పార్థసారధి,టిడిపి నాయకులు ఈ బండ్లను అందజేశారు.మీనిగ కమల,గుడిమెట్ల శ్రీనివాసరావు,కానపాల రత్నమ్మ,అవుల రత్నకుమారిలకు టిఫిన్ బండ్లు అందించగా పడమట రత్నకుమారి,తోకల పద్మ,వందిపాటి మేరమ్మ,షేక్ కరీముల్లా,ముతకన రాజ,షేక్ గబ్బర్‌లకు తోపుడు బండ్లను,కలపాల రెడ్డి చిన్నపుస్వామికి ఫ్లాట్‌ఫామ్ రిక్షా,నున్న వెంకటకిషోర్‌కు ఇస్త్రీ బండిని,కిరణ్‌చంద్ అందజేశారు.ఈ సందర్భంగా నారా లోకేష్‌కు,కిరణ్‌చంద్‌కు తెలుగుదేశం పార్టీ కి లబ్దిదారులు ధన్యవాదాలు తెలిపారు.సమన్వయకర్త నందం అబద్దయ్య మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పనులేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.పేదల జీవనోపాధి కోల్పోయేలా జగన్ ప్రభుత్వ వ్యవహరిస్తుందని విమర్శించారు.టిడిపిని పలు ఇబ్బందులు పెడుతూ ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలు ఆగకుండా నారా లోకేష్ అమలు చేస్తున్నారన్నారు.కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షులు యేళ్ళ శివరామయ్య,సీనియర్ నాయకులు మాదల రమేష్ బాబు,చిట్టిబొమ్మ వెంకటేశ్వరరావు,గుడిమెట్ల మరియదాస్,యేమినేని సుధాకర్,మీనిగల వెంకటేష్,కటారి సాంబయ్య,జాలాది సందీప్,ఎండి కరీముల్లా,బోయపాటి రమేష్,జవ్వాది రామారావు,కాకర్లమూడి సారంగపాణి,కంచర్ల బుల్లబ్బాయి,శానం రఘు,షేక్ ఖదీర్,గుడిమెట్ల శంకర్,వంటి మీసాల ప్రమీల,షేక్ రజాక్,షేక్ అష్మాద్,పవన్,గోపి తదితరులు పాల్గొన్నారు.

## 'నిరుపేదలైన ఎస్సీ, ఎస్టీలకు మిగులు సాగు భూములు ఇవ్వాలి'

యద్దపాడు, నవంబర్ 6, ప్రభాతవార్త : మండలంలోని మిగులు భూములు నిరుపేదలైన ఎస్సీ, ఎస్టీలకు సాగు చేసుకునేందుకు ఇవ్వాలని గత కొద్ది నెలల క్రితం ఏపి గిరిజన సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద పలు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది,



నూతన బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్ వైవిబి కుటుంబ రావుకు ఏపి గిరిజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బి శ్రీనునాయక్ వివరించి తదుపరి వినతిపత్రం సోమవారం అందజేసారు. అనంతరం కార్యాలయం వద్ద నిరసన వ్యక్తపరిచారు. ఈ విషయాన్ని స్థానిక మంత్రికి, జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లడము జరిగినది, పనిచేస్తున్న తహశీల్దార్‌ను బదిలీపై పంపటం తదుపరి సర్వే ప్రక్రియ ఆగిపోయినది, భూముల లెక్కలు మరుగున పడిపోయాయన్నారు. భూముల లెక్కలు తేల్చి నిరుపేదలైన వారికి అందజేయాలని డిమాండ్ చేయటం జరిగిందన్నారు. పట్టణ అధ్యక్షుడు పాలపర్తి శ్రీనివాసరావు, కోశాధికారి బి రాంబాబు నాయక్, యమర్ల సుబ్బారావు, ఎడ్లూరి నాగేశ్వరరావు, కారసాల పిచ్చయ్య, కమల బాబు, కారసాల సుబ్బయ్య పాల్గొన్నారు.

## రోడ్డుప్రమాదంలో యువకుడు మృతి

యద్దపాడు, నవంబర్ 6, ప్రభాతవార్త : యద్దపాడు గ్రామం సెంటరు వద్ద జాతీయ రహదారి నుండి క్రింద పడి యువకుడు మృతి చెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించి స్థానిక ఎస్సై పి సురేష్‌కుమార్ వివరిస్తూ చిలకలూరిపేట వైపు నుండి ద్విచక్రవాహనం



పై గుంటూరు వైపు వెళుతున్న తెనాలికి చెందిన ప్రభు కుమార్(31) ద్విచక్రవాహనం అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొని ఎగిరి జాతీయ రహదారిపై నుండి క్రింద ఉన్న సర్వీస్ రోడ్డు పై పడిపోవటంతో తలకు బలమైన గాయాలు కావటంతో సంఘటనా స్థలంలోనే మృతి చెందటం జరిగిందన్నారు. ఇతనిది తెనాలి పట్టణంలోని రామలింగేశ్వర్ నగర్‌గా గుర్తించటం జరిగిందని, ఇతనికి భార్య ఇరువురు కుమారులు ఉన్నారని, ఇతను తెనాలిలో ఫోటో స్టూడియో నిర్వహించుచున్నట్లు తెలిపారు. ప్రభుకుమార్ మృతదేహాన్ని చిలకలూరిపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించటం జరిగిందన్నారు.

## ఖోఖో పోటీలకు ఒప్పిచెర్ల విద్యార్థిని ఎంపిక

కారంపూడి, నవంబరు 6 ప్రభాతవార్త: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గత నెల, నవంబరు నెలలో మంగళగిరి మండలం నిడమర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అండర్-14




బాల బాలికల ఖోఖో ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టు ఎంపికలు జరిగాయి. ఇందులో భాగంగా కారంపూడి మండలంలోని ఒప్పిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న షేక్ మహీమున్నీసా పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయలలిత తెలిపారు. మహీమున్నీసా ఈ నెల 9 నుండి 11వ తేదీ వరకు చిత్తూరు జిల్లాలోని బంగారుపాలెంలో జరిగే రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొంటుందని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు చిన్న రత్తయ్య తెలిపారు. సోమవారం పాఠశాలలో విద్యార్థినికి జరిగిన అభినందన సభలో గ్రామ సర్పంచ్ ఐరికిరెడ్డి రమణ కొండలు, విద్యాకమిటీ ఛైర్మన్ అన్నపూర్ణ, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ఆశా, దుర్గాదేవి, నిర్మల, రమాదేవి, రఫి, అంజిరెడ్డి, బలరామ్, హనుమంతరావు, కిరణ్ కుమారి, సీతామహాలక్ష్మి, సునీత, వెంకయ్యమ్మ, సంధ్య, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని అభినందనలు తెలియజేశారు.

## ఎస్టీ బాలికల హాస్టల్‌లో మందుల పంపిణీ



కారంపూడి, నవంబరు 6 ప్రభాతవార్త: స్థానిక ఎస్టీ బాలికల హాస్టల్‌లో విద్యార్థినులకు సీజనల్ వ్యాధులపై ఆయుర్వేద మందులను ఆయుర్వేద వైద్యాధికారి కె.ఉదయలక్ష్మి సోమవారం పంపిణీ చేశారు. ప్రతి విద్యార్థి ఆయుర్వేద మందులను ఉపయోగించి కోవాలని దీనిద్వారా దీర్ఘకాలిక వ్యాధులు నిర్మూలన అవుతాయన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే 'కొమ్మాలపాటి' జన్మదిన వేడుక



పెదకూరపాడు, నవంబర్ 6 ప్రభాతవార్త : నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ పుట్టిన రోజు సందర్భంగా టిడిపి జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి షేక్ ముంతాజ్ సోమవారం పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లిం మైనార్టీలకు టిడిపి ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. ఏ సమస్య ఉన్నా శ్రీధర్ ముస్లింల వెన్నంటే ఉంటారన్నారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టారు.


## తెదేపాకు పట్టం కట్టండి: వంగా సాంబిరెడ్డి



కొల్లిపర,నవంబరు 6 (ప్రభాతవార్త): రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి వంగా సాంబిరెడ్డి అన్నారు.సోమవారం మండల పరిధిలోని హనుమాన్‌పాలెం, అన్నవరం గ్రామాలలో మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆదేశాల మేరకు బాబుకోసం మేము-భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం జరిగింది.టీడీపీ మండల అధ్యక్షుడు భీమవరపు చిన కోటిరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సాంబిరెడ్డి మాట్లాడుతూ నవరత్నాల పేరుతో వైసీపీ ప్రభుత్వం పేద ప్రజలను మోసం చేస్తుందన్నారు.చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు.టీడీపీ నాయకులు గుడిబండి గోవర్ధనరెడ్డి,టీడీపీ జిల్లా కార్యదర్శి కంచర్ల అమ్మతరావు,కొల్లి కోటిరెడ్డి,పాలడుగు జోగేంద్రరావు,తాతా అంజనేయులు,నక్కా సంతోష్‌రావు,తాతా అనిల్,తాతా శివయ్య,పందిపాటి అశోక్,కారుమంచి సుధీర్,పిల్లి లలితమోహన్,కారుమంచి శంకరరావు,ఇన్నూరాపూరి బాబూరావు,పుట్టి దాసు,కారుమంచి అబ్రహం,గాలి యోహాను,కొమరబత్తిని పూర్ణచంద్రరావు,పిల్లి ఏసురత్నం పాల్గొన్నారు.

## నేడు ఆలయ 21వ వార్షికోత్సవం





జైపూర్ నుంచి సాయినాథుని విగ్రహం

ఈ వార్తకు 1,2 ఫొ... రైటప్:1.షిర్డీనగర్‌లో... 2.ప్రత్యేక అలంకర...

కొల్లిపర,నవంబరు 6 ప్రభాతవార్త: మండల కేంద్రం కొల్లిపరలోని షిర్డీనగర్‌లో వెలసిన శ్రీషిర్డీసాయినాథుడు దేవాలయం 21 వార్షికోత్సవాలకు సిద్దమైంది.దీనిలో భాగంగా ముందు రోజు మంగళవారం 7 వ తేదీ స్వామివారికి వివిధ అభిషేకాలతో కార్యక్రమాలు జరగనున్నాయి.ఓం సాయి శ్రీసాయి జయజయ సాయి నామ ఏకాహం నిర్వహిస్తారు.14వ తేదీన ఉదయం 6.30 గంటలకు ఏకాదశ రుద్రాభిషేకం,పంచామృతాలతో అభిషేకం,9 గంటలకు విశేష అలంకరణ,9.30 గంటలకు సామూహిక అష్టోత్తరపూజ,10 గంటలకు శ్రీసద్గురు సాయిబాబా దివ్యరూప సందర్శనం,సామూహిక భజన కార్యక్రమం,తదనంతరం భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమం జరుగుతుందని సాయి సేవాపథం సభ్యులు తెలిపారు.

కృష్ణానది పరివాహక ప్రాంతమైన కొల్లిపర గ్రామంలో అనతికాలంలో విశేష ప్రాచుర్యాన్ని ఘడించిన దేవాలయాలలో షిర్డీనగర్‌లోని శ్రీషిర్డీసాయినాథుని మందిరం ప్రథమంలో నిలుస్తుంది.ఈ మందిరం నిర్మాణానికి మాజీ శాసనసభ్యులు అవుతు రామిరెడ్డి విశేషకృషి చేసి ఆలయాన్ని చూడచక్కని రీతిలో భక్తులను ఆకట్టుకునే విధంగా రూపకల్పన చేసారు.మెట్టమొదటగా కొల్లిపర వాసి భీమవరపు వెంకటేశ్వరరెడ్డికి అనే భక్తునికి సాయిబాబా కలలోకి రావటంతో తన గ్రామంలో శ్రీషిర్డీ సాయిబాబా ఆలయం నిర్మించాలనే తలంపు కలిగింది.వెంటనే భీమవరపు గోపిరెడ్డి 34 సెంట్ల స్థలంలో దాతల సహకారంతో నిర్మాణం చేపట్టారు..ఆయన ఒక కమిటీని ఏర్పాటుచేసి వివిధ గ్రామల్లో పెద్దలను కలిసి ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరటం..వారు కూడా తమకు తోచిన విధంగా సహకారం అందించటం జరిగింది.తరువాత కొద్ది రోజులకు వెంకటేశ్వరరెడ్డికి ఆరోగ్యం కుంటుపడింది.అటు వంటి సమయంలో ఆధ్యాత్మిక చింతన కలిగిన మాజీ శాసనసభ్యులు అవుతు రామిరెడ్డి శ్రీషిర్డీసాయిబాబా దేవాలయాన్ని పూర్తి చేయాలనే దృఢసంకల్పం కలిగింది.ఆలయ నిర్మాణం ఆయన తన భుజస్కంధాలపై వేసుకుని హైదరాబాదులో ఉన్న సాయిభక్తులు,స్నేహితుల దగ్గరకు, గ్రామాలలోని పెద్దలను కలిసారు.2000 సంవత్సరం ఫిబ్రవరి 17 వ తేదీన అవుతు రామిరెడ్డి,వారి సతీమణి బసవమ్మ దంపతులు ఆలయ శంకుస్థాపన చేసి,2002 సంవత్సరం నవంబరు 14 వ తేదీన శ్రీశ్రీశ్రీ స్వామి సత్యపదానంద ప్రభాకర్ చేతులు మీదుగా విగ్రహప్రతిష్ఠ జరిగింది.దాదాపు రూ.50 లక్షలతో వ్యయంతో నిర్మించిన ఈ ఆలయంలో బాబా వారి దివ్య మంగళ విగ్రహం భక్తులను తన్మయ పరుస్తుంది.ఏదో తెలియని అనుభూతి,మానసిక ప్రశాంతతను చేకూరుస్తున్న ఆధ్యాత్మిక వాతావరణంలో అభయహస్తం ఇస్తూ బాబా విగ్రహం భక్తులకు నేత్రానందంగా దర్శనమిస్తుంది.

**జైపూర్ నుంచి సాయినాథుని విగ్రహం**

జైపూర్ నుంచి నిపుణులైన శిల్పులచే శ్రీషిర్డీ సాయినాథుని విగ్రహం చాలా చక్కగా తయారు చేయించారు.మందిరం ఆవరణలో ధుని ఏర్పాటు చేసారు.షిర్డీలోని ధుని నుంచి తెచ్చిన అగ్ని కణికలతో దీనిని ప్రారంభించటం విశేషం.ఈ ధుని ఇక్కడ ఏడాది పొడుగునా వెలుగుతూనే ఉంటుంది.మందిరంలో బాబా వారికి ప్రతి గురువారం నాలుగు సార్లు హారతులను ఇస్తారు.అలాగే గోత్ర నామాలతో పాలాభిషేకం,పల్లకీసేవ నిర్వహిస్తున్నారు.

**కొల్లిపర శ్రీసాయి దేవాలయంలో ప్రతి గురువారం అన్నదానం**

కొల్లిపర శ్రీసాయి దేవాలయంలో ప్రతి గురువారం భక్తులను అన్నదానం చేస్తున్నారు.కార్తీకమాసంలో ప్రతి రోజూ 200 మంది గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.శాశ్వత అన్నదాన పథకాన్ని నిర్వహించేందుకు వీలుగా మందిరం ప్రక్కన

## కొలకలూరులో 'ఆలపాటి' పెళ్లి కానుక

తెనాలి, నవంబర్ 6, ప్రభాత వార్త : పేద, మధ్య తరగతి కుటుంబాల్లో నిర్వహించుకునే శుభ కార్యక్రమాలకు తెనాలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయ కర్త మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఎంతో ఉదారంగా అమలు చేస్తున్న పెళ్లి కానుక కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొలకలూరు గ్రామంలో షేక్ అజీజ్ గోసియా దంపతుల కుమార్తె ఆఫ్రిన్ వివాహ



కార్యక్రమంలో సోమవారం మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆత్మీయ అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెళ్లి కానుక ఉంగరాన్ని ఆలపాటి స్వయంగా పెళ్లి కుమార్తెకు అందజేసి ఆశీస్సులు అందించారు. రాజకీయాలకు అతీతంగా గడచిన జూన్ మాసం నుండి మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కొనసాగిస్తున్న ఆలపాటి పెళ్లి కానుకలో భాగంగా హిందూ సాంప్రదాయ పెళ్లిళ్లకు మంగళ సూత్రం, ఇతర సంప్రదాయ పెళ్లిలకు ఉంగరాన్ని బహుకరించడం నియోజకవర్గంలో ప్రాధాన్యతను సంతరించుకున్న అంశమనే చెప్పాలి.

## ప్రతిపక్షంపై కక్ష సాధింపుచర్యలు మినహా పాలకులు సాధించిందేమీ లేదు: ఆలపాటి

తెనాలి, నవంబర్ 6, ప్రభాత వార్త : అధికార పార్టీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను దోపిడి దుర్మార్గాలను ప్రశ్నించే ప్రతిపక్షంపై కక్ష సాధింపు తప్ప ఈ ముఖ్యమంత్రి ప్రజలకు చేసింది ఏమీ లేదని అన్ని సామాజిక వర్గాలు ఇబ్బందులకు గురవుతున్నారని భవిష్యత్‌కు గ్యారెంటీ బాబు షూరిటీ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. స్థానిక మండలంలోని



కొసవరం గ్రామంలో సోమవారం సాయంత్రం నిర్వహించిన భవిష్యత్తు గ్యారెంటీ చైతన్య యాత్ర కార్యక్రమంలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకుంటూ రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అందించే మినీ మ్యానిఫెస్టో అంశాలను ప్రజలకు వివరించారు. ఇదే సంద ర్భంలో పార్టీ రూపొందించిన షూరిటీ బాండ్లను మహిళలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కేసన కోటేశ్వరరావు, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు. పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో భవిష్యత్ గ్యారెంటీ బాండ్లు పంపిణీ : తెలుగుదేశం పార్టీ క్రియాశీలక కార్యకర్తల ఆధ్వర్యంలో భాగంగా ప్రజా చైతన్యం లక్ష్యంగా చేపట్టిన భవిష్యత్తుకు గ్యారెంటీ బాబు షూరిటీ కార్యక్రమాన్ని మండలంలోని జగ్గడిగుంటపాలెం గ్రామంలో సోమవారం సాయంత్రం గ్రామ పార్టీ నాయకులు పట్టణ తెలుగుదేశం నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. వైసిపి ప్రభుత్వం చంద్రబాబుపై మోపిన అక్రమ కేసులు రిమాండ్ బెయిల్ రాకుండా అడ్డుకునే విధానం పలు అంశాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా గ్రామంలో మహిళలకు బాబు షూరిటీ బాండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాటం రవి, తాటిపర్తి, గోలి శ్రీనివాసరావు, బాబి, కిలారి అనిత, యనమల అనిత, తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కాగా పట్టణంలోని 27వ వార్డులో పట్టణ పార్టీ అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమ ప్రచారాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు.

## 'జగనన్న ఆరోగ్య సురక్ష'తో పూర్తిస్థాయి వైద్య సేవలు

తెనాలి, నవంబర్ 6, ప్రభాత వార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా వైద్య సేవలు పొందే వారికి ఆనారోగ్య సమస్య పూర్తిగా నయమయ్యే వరకు వైద్య సేవలను అందించే విధంగా కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని ప్రజలందరూ జగనన్న ఆరోగ్య సురక్ష సేవలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమీషనర్ ఎం.జస్వంతరావు అన్నారు. స్థానిక త్రీటౌన్



పోలీస్ స్టేషన్ సమీపంలో గల 39వ సచివాలయ ఆవరణలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో డాక్టర్ వి.మహిత, డాక్టర్ వి.దేవికావాణి, డాక్టర్ బాబూరావు, డాక్టర్ సాయివెంకట్, డాక్టర్ అశోక్ చక్రవర్తి, డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ సాయి ప్రతిమ వైద్య సేవలను అందించారు. ఈ క్రమంలో జనరల్ ఓపి 117మంది, సైకియాట్రిక్ ఓపి 10మంది, సర్జరీ ఓపి 71మంది, పిజిషియన్ ఓపి 52మంది, పిడియాట్రిక్స్ ఓపి 9మంది, ఆర్థో మెట్రీషియన్ ఓపి 69మందికి వైద్య సేవలను అందించారు. మందులు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని డిఎల్‌డిఓ కె.పద్మావతి పర్యవేక్షించారు. ఆహార పదార్ధాలను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సౌజన్యంతో మున్సిపల్ కమీషనర్ ఎం.జస్వంతరావు చేతుల మీదుగా అందజేశారు. డి.పి.ఎం.ఓ.జంగం శ్యామ్, అసిస్టెంట్ మలేరియా అధికారి ప్రభాకర్‌రెడ్డి, యు.ఎల్.వి.ఆరోగ్య విస్తరణాధికారి అంకిరాజు చంద్రమౌళి, సబ్ యూనియన్ అధికారి శ్రీకంఠం ఉమాకాంత్, బందారు మల్లేశ్వరరావు, నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.,

## మనసున్న మనిషి కొమ్మాలపాటి



పెదకూరపాడు, నవంబర్ 6 (ప్రభాతవార్త) : నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా అహర్నిశలు శ్రమించి రెండు వేల కోట్ల పై చిలుకు నిధులు సాధించుకొచ్చి నాలుగు దశాబ్దాలుగా అభివృద్ధి, సంక్షేమంలో కుంటుబడిన పెదకూరపాడు నియోజకవర్గం యొక్క దశ దిశ మార్చిన ఘనత కొమ్మాలపాటి శ్రీధర్‌కే దక్కుతుందని జిల్లా తెదేపా కార్యదర్శి అరిమిళ్ల రమేష్ అన్నారు. సోమవారం పెదకూరపాడు తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన భారీ కేకును కట్ చేశారు. రాంగోపాలరావు, వడ్డమూడి అప్పారావు, మిలటరీ మోహాల్, మక్కెన సాగర్, మద్దిరాల గంగాధర్, వెల్లంకెరువు సురేష్, జాగర్లమూడి రఘు, గుంటుపల్లి కోటేశ్వరరావు, చెన్నుపాటి బుజ్జిబాబు, కంచర్ల సుధాకర్, ముంతాజ్, కల్పన, అనుబంధ సంఘాల నేతలు, క్రియాశీలక కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యాపార లైసెన్సులు రెన్యూవల్ చేయించుకోని వారికి నోటీసులు: మునిసిపల్ కమిషనర్ ఆదేశం

తెనాలి, నవంబర్ 6, ప్రభాత వార్త : ప్రతి సంవత్సరం వ్యాపార సంస్థల వారు తమ వ్యాపార లైసెన్సులను రెన్యూవల్ చేయించుకోవాలని ప్రతి సంవత్సరం ఫిబ్రవరి నెలలో ఈ ప్రక్రియ కొనసాగుతుందని కాగా ఈ సంవత్సరం ఇంకా రెన్యూవల్ చేయించుకోని వారు వెంటనే రెన్యూవల్ చేయించుకోవాలని లేదా మున్సిపలిశాఖ నోటీసులు జారీ చేస్తుందని మున్సిపల్ కమీషనర్



ఎం.జస్వంతరావు అన్నారు. తమ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో పట్టణంలో లైసెన్సులు రెన్యూవల్ చేయించుకోకుండా వ్యాపారాలు నిర్వహిస్తున్న వారికి నోటీసులు ఇచ్చే విషయంలో అలసత్వం వహించరాదన్నారు. వ్యాపార సంస్థల తనిఖీలు చేపట్టి లైసెన్సు రెన్యూవల్‌కు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ క్రమంలో పట్టణంలో మున్సిపలశాఖ అధికారులు పాపుల్లో తనిఖీలు చేపట్టి లైసెన్సు రెన్యూవల్ చేయించుకోవానికి నోటీసులు ఇచ్చే దిశగా కార్యాచరణ చేపట్టారు. ప్రతిరోజు మున్సిపల్ సిబ్బంది పట్టణంలోని వ్యాపార సంస్థల్లో ఒక నిర్దేశించిన కార్యచరణ ప్రకారం తనిఖీలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్‌పెక్టర్లు ఆకారపు రామచంద్రరావు, గుమ్మడి ప్రసాద్, శానిటేషన్ సెక్రటరీలు ఎ.ఉమామహేశ్వరరావు, కె.నాగరాజు, పి.శ్రీనివాస్, ఎస్.నరేష్‌బాబు, నగర దీపికలు భారతి, సుహాసిని, డి.రవీంద్ర పాల్గొన్నారు.

## ఉన్నత ఆశయసాధన దిశగా విద్యా, వైద్య రంగాలకు తగు ప్రాధాన్యం: వేజండ్ల

తెనాలి, నవంబర్ 6, ప్రభాతవార్త : వేజళ్ల వెంకట సుబ్బారావు స్మారక విద్యా ట్రస్టు ద్వారా ఉన్నతమైన ఆశయాల సాధనకు ప్రాధాన్యం కల్పిస్తూ ప్రతి సంవత్సరం విద్యా, వైద్య రంగాలకు తగు ప్రాధాన్యం కల్పించడం జరుగుతుందని ట్రస్టు వ్యవస్థాపకులు ఉత్తమ ప్రధానోపాధ్యాయ అవార్డు గ్రహీత విశ్రాంత ప్రధానోపాధ్యాయులు వేజళ్ల ఉమామహేశ్వరరావు అన్నారు. తన తండ్రి వేజళ్ల వెంకట సుబ్బారావు పేరిట ఏర్పాటు



చేసిన విద్యా ట్రస్టు ఆధ్వర్యంలో వెంకట సుబ్బారావు 89వ జయంతిని పురస్కరించుకుని ఐతానగర్‌లోని ఎన్ఎస్ ఎస్ఎం హైస్కూల్లో పలు కార్యక్రమాలు సోమవారం చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్ధులకు వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం, క్రీడా రంగాల్లో పోటీలు నిర్వహించి విజేతలకు ట్రస్టు ద్వారా బహుమతులు అందజేశారు. అదే విధంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమానుద్దేశించి ట్రస్టు వ్యవస్థాపకులు వేజళ్ల ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ తమ తండ్రి ఆశయాలను ముందుకు తీసుకువెళ్లే కార్యచరణలో ప్రధానంగా విద్య, వైద్య రంగాలకు తగు ప్రాధాన్యం ఇస్తున్నామని అదే విధంగా వృద్ధుల సేవను కూడా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజకిషోర్ అధ్యక్షత వహించగా విద్యా కమిటీ ఛైర్మన్ రాజు మాట్లాడుతూ విద్యార్ధులకు ప్రభుత్వం ద్వారా అందించే సదుపాయాలతో పాటు సేవా సంస్థలు అందించే సహకారం మరింత తోడ్పాటును ఇస్తుందని ఆ దిశగా విద్యార్ధులు లభించిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ విద్యలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి బెల్లంకొండ వెంకట్ విద్యార్ధుల చేత పర్యావరణ పరిరక్షణ అంశంపై ప్రతిజ్ఞ చేయించారు. ట్రస్టు సభ్యులు ఓంకార్ ప్రసాద్, బి.శివరామకృష్ణప్రసాద్, శివసాయి ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ

తెనాలి, నవంబర్ 3, ప్రభాత వార్త : రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం ఆధ్వర్యంలో బాలికలకు సైకిళ్ళు పంపిణీ కార్యచరణ ఒక ప్రాధాన్యత ప్రకారం కొనసాగిస్తున్నామని ఇప్పటి వరకు 115మంది



బాలికలకు సైకిళ్ళు పంపిణీ చేయడం జరిగిందని రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం అధ్యక్షులు పావులూరి రాంబాబు పేర్కొన్నారు. సోమవారం క్లబ్ సభ్యులు దూళిపాళ్ళ రవీంద్రప్రసాద్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని దూళిపాళ రామకోటేశ్వరరావు జ్ఞాపకార్థం ఇద్దరు బాలికలకు సైకిళ్లు పంపిణీ చేశారు. క్లబ్ సభ్యుల సహకారంతో పాఠశాల విద్యార్ధినులకు సైకిళ్ళు పంపిణీ కొనసాగిస్తున్న నేపధ్యంలో నల్లూరి లోకేశ్వరరావు ఆధ్వర్యంలో మరో బాలికకు సైకిలు అందజేశారు. డాక్టర్ దూళిపాళ రవీంద్రనాథ్ మాట్లాడుతూ క్లబ్ తరఫున జరిగే ప్రతి సేవా కార్యక్రమంలో తన వంతు సహకారం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో గణేష్‌యాత్ కన్వీనర్ వీరపల్లి మురళి, ఈదర శ్రీనివాసరావు, క్లబ్ కార్యదర్శి నల్లూరి వెంకటేశ్వరరావు, కోశాధికారి కె.ఎల్.జగదీశ్వరరావు, వెంకటరత్నం, జి.వి.నారాయణ, చేతనరాజు, కొఠారి నరేష్, ప్రవీణ్, కిరణ్, మురళీకృష్ణ, సుభాని, అర్జున తదితరులు పాల్గొన్నారు.

## మహమ్మద్ సుభాని 36వ గ్యార్మీ జెండా పండుగ

తెనాలి, నవంబర్ 6, ప్రభాత వార్త : సంప్రదాయ పండుగలో పాలు పంచుకోవడం ఆనందంగా ఉందని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. స్థానిక 14వ వార్డు చినరావూరు తోటలో మహమ్మద్ సుభాని 36వ గ్యార్మీ జెండా పండుగ వేడుక షేక్ గౌస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ



మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆత్మీయ అతిథిగా పాల్గొని జెండా పండుగ ఉత్సవ వేడుక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ నాయకులు మహ్మద్ ఖుద్దూస్, షేక్ కాలేషా, మస్తాన్, జాని, గిరి గణేష్, పాలడుగు సురేంద్ర, ముస్లిం యువత, శఖమూరి చిన్నా, గద్దం సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## శకుంతల హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

నరసరావుపేట, నవంబర్ 6 ప్రభాతవార్త : శకుంతల హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్యశాల డాక్టర్ ఎలా శ్రీనివాస్ పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించారు.



గ్యాస్ట్రో లివర్ కేర్ వైద్యశాల నుండి ఉత్తమ వైద్య పరీక్షలు, సేవలు అందిస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈపూరు మండలంలో నిర్వహించిన వైద్య శిబిరానికి 170 మందికి పైగా హాజరయ్యారని పేర్కొన్నారు. హాజరైన ప్రతి ఒక్కరికీ ఉచిత ఓపి, పరీక్షలు, వైద్య సలహాలు ఇవ్వడం జరిగిందన్నారు. జీర్ణకోశ సమస్యలపై ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. కడుపులో అల్సర్, అజీర్తి, గ్యాస్, నులి పురుగులు, బరువు తగ్గడం వంటి సమస్యలకు తక్షణమే వైద్యులను సంప్రదించాల్సిన అవసరం ఉందన్నారు. అదే విధంగా మద్యపానం వలన కలిగే అనర్థాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. శకుంతల జనరల్ మరియు గ్యాస్ట్రో లివర్ కేర్ నందు అందించే వైద్య సేవలను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ ఎలా శ్రీనివాస్ ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## పిల్లల చదువులపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలి : యండమూరి

నరసరావుపేట, నవంబర్ 6 ప్రభాతవార్త : పిల్లల చదువులపై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రముఖ రచయిత, విద్యావేత్త యండమూరి వీరేంద్రనాథ్ అన్నారు. స్థానిక టౌన్‌హాల్లో ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది. కార్యక్రమంలో పట్టణ



ప్రముఖ వైద్యులు, పబ్లిక్ స్కూల్ కార్యదర్శి డాక్టర్ నాగోతు ప్రకాష్, శ్రీదత్త హాస్పటల్ ఎం.డి. డాక్టర్ గర్నేపాటి కృష్ణకాంత్, కె.సుభాష్ తదితరులు పాల్గొని మాట్లాడారు. డబ్బు లేకపోయినా పర్వాలేదని, ఉన్నత చదువులు మనిషిని జీవితంలో అత్యున్నత స్థాయికి తీసుకెళ్తాయని తెలిపారు. ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ద్వారా విద్యార్థులు గ్లోబల్ లీడర్స్‌గా తీర్చిదిద్దబడతారని తెలియజేశారు. డాక్టర్ నాగోతు ప్రకాష్ మాట్లాడుతూ అత్యుత్తమ ఉపాధ్యాయులతో వచ్చే విద్యా సంవత్సరం నుండి తమ స్కూల్ కార్యక్రమాలు ప్రారంభిస్తామని తెలియజేశారు. ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యా సేవలను తల్లిదండ్రులు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## జ్యూయలర్స్ సమావేశం



నరసరావుపేట, నవంబర్ 6 ప్రభాతవార్త : రాష్ట్ర బులియన్ గోల్డ్ సిల్వర్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు కపలవాయి విజయ్‌కుమార్ కాకినాడలో జరిగిన జ్యూయలర్స్ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కపలవాయి విజయ్‌కుమార్‌కు తూర్పు గోదావరి జిల్లా బంగారు వర్తక సంఘం సభ్యులు ఘనంగా సత్కారం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బంగారు, వెండి, డైమండ్ వర్తకులకు సంబంధించిన ఉన్న సమస్యలను ప్రత్యేకంగా చర్చించామన్నారు. సమావేశానికి రాష్ట్ర నాయకులు శంకరరావు, శాంతిలాల్, మల్లేశ్వరరావు, అనిల్‌కుమార్, నాగేశ్వరరావు హాజరయ్యారని పేర్కొన్నారు. వర్తకులు ప్రస్తుతం ఉన్నటువంటి నిబంధనలు, అనుసరించాల్సిన విధానాలను తెలియజేశామన్నారు. బంగారు, వెండి వర్తకులు ఐకమత్యంగా ఉండాలని సూచించారు. సమస్యలపై రాష్ట్ర కార్యవర్గం ఎప్పటికప్పుడు స్పందించి పరిష్కరించేందుకు కృషి చేస్తుందని ఈ సందర్భంగా కపలవాయి విజయ్‌కుమార్ తెలియజేశారు.

## ఓట్లు విషయంలో అప్రమత్తంగా ఉండాలి : డాక్టర్ కడియాల



నరసరావుపేట, నవంబర్ 6 ప్రభాతవార్త : ఓట్ల నమోదు ప్రక్రియలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలుగుదేశంపార్టీ మెడికల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు అన్నారు. రెడ్డినగర్, బిసి వెల్ఫేర్ హాస్టల్, మున్సిపల్ బాయ్స్ స్కూల్, పెద్దచెరువు, నవోదయనగర్, ఎన్‌జిఓహోంలలో ఏర్పాటు చేసిన బూత్‌లను వారు సందర్శించారు. డబుల్ ఎంట్రీ అయిన ఓటును తక్షణమే తొలగించాలని సూచించారు. ఓటర్ లిస్ట్‌లో చనిపోయిన వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. 147వ బూత్‌లో డబుల్ ఎంట్రీలు ఉన్నట్లు గుర్తించామన్నారు. దొంగ ఓట్లను సహించబోమన్నారు. 146వ బూత్‌లో బిఎల్ఓ సెలవులో ఉన్నారని, ఇన్‌ఛార్జిగా ఉన్న వారికి అవగాహన లేదన్నారు. ఆయా బూత్‌లకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. పార్టీ నాయకులు, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు, బూత్ ఇన్‌ఛార్జిలు ఓట్ల వెరిఫికేషన్‌లో అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట డాక్టర్ కడియాల లలిత్, కొండలు, శివ తదితరులు పాల్గొన్నారు.

## జగన్ చిత్రపటానికి పాలాభిషేకం



నరసరావుపేట, నవంబర్ 6 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి సోమవారం పాలాభిషేకం నిర్వహించారు. పల్నాడు జిల్లా ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గోపిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు మూడు సెంట్లు ఇంటి నివాస స్థలాన్ని ఇచ్చేందుకు సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం జీవో జారీ చేసిందన్నారు. సంక్రాంతి కానుకగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను ఇవ్వడం జరుగుతుందన్నారు. గతంలోనూ జర్నలిస్టులకు అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహించిందని తెలిపారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు పాత్రికేయులు సహకరించాలని, ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలకు చేరువ చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కోరారు. పల్నాడు జిల్లా ప్రెస్‌క్లబ్ కమిటీ సభ్యులు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికి కృతజ్ఞతలను తెలియజేశారు. సిఎం చిత్రపటానికి పాలాభిషేకం అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిని ప్రెస్‌క్లబ్ నాయకులు సాక్షి రమణారెడ్డి, టీవీ-9 ప్రసాద్, వార్త జగన్‌మోహన్‌రెడ్డి, సుంకిరెడ్డి, అప్పారావు, శివ తదితరులు సత్కరించారు.

## లింగంగుంట్లలో రూ.87 లక్షలతో త్రీఫేస్ విద్యుత్ సరఫరా



నరసరావుపేట, నవంబర్ 6 ప్రభాతవార్త : మండలంలోని లింగంగుంట్ల గ్రామంలో రూ.87 లక్షలతో త్రీఫేస్ విద్యుత్ సరఫరా చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం ఈ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. గ్రామంలో సింగిల్ ఫేస్ కరెంట్ ఉండటం వలన ఇళ్లల్లో తరచూ ఫ్రిజ్‌లు, ఏసీలు, ఇతర విద్యుత్ పరికరాలు కాలిపోతున్నాయన్నారు. ఈ సమస్యను శాశ్వితంగా పరిష్కరించేందుకు రూ.87 లక్షల వ్యయంతో 300 కొత్త విద్యుత్ స్తంభాలను, 100 కేవీ నూతన ట్రాన్స్‌ఫార్మర్‌లను, త్రీఫేస్ కరెంట్ సరఫరా పనులను ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డితో పాటు విద్యుత్‌శాఖ అధికారులు శ్రీనివాసరావు, ఏడుకొండలు, గ్రామ పెద్దలు, ఏఈలు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే రాష్ట్రానికి భవిష్యత్తు : డాక్టర్ అరవింద్‌బాబు

నరసరావుపేట, నవంబర్ 6 ప్రభాతవార్త : చంద్రబాబుతోనే రాష్ట్రానికి భవిష్యత్తు అని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. పట్టణంలోని ప్రకాష్‌నగర్, రామిరెడ్డిపేట ప్రాంతాలలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. జగన్ ప్రభుత్వం ప్రజలకు అన్యాయం చేస్తుందన్నారు. టిడిపి మేనిఫెస్టోపై విస్తృత ప్రచారాన్ని నిర్వహించి ప్రజలకు మేనిఫెస్టో గురించి వివరించారు. అభివృద్ధి అసలు కనిపించడం లేదన్నారు. తెలుగుదేశం ప్రకటించిన సూపర్-6 పథకాలను వివరించారు. యువనేత డాక్టర్ చదలవాడ అదిత్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధికార ఓట్ల అక్రమాలకు వైకాపా పాల్పడుతుంది : టిడిపి

నరసరావుపేట, నవంబర్ 6 ప్రభాతవార్త : అధికార వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఓట్ల నమోదు ప్రక్రియలో అక్రమాలకు పాల్పడుతుందని, అందుకు అధికారులు వత్తాసు పలుకుతున్నారని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఆరోపించారు. సోమవారం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. డబల్ ఎంట్రీలు, డెత్ ఓట్ల తొలగింపుల్లో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. డాక్టర్ అరవింద్‌బాబుతో పాటు పార్టీ నాయకులు జగ్గయ్య, శేఖర్, పులిమి రామిరెడ్డి, షరీఫ్, సురేష్, శ్యామ్ పాల్గొన్నారు.

## వైఎస్ విగ్రహానికి ఘననివాళి



చిలకలూరిపేట, నవంబర్ 6, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజా సంకల్పయాత్ర ప్రారంభించి ఆరు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పట్టణం లోని వైసిపి కార్యాలయంలో వైసిపి నేతలు విడదల గోపి, మల్లెల రాజేష్ నాయుడు ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహనికి పూలమాలవేసి నాయకులు నివాళులు అర్పించారు. అనం తరం భారీ కేక్‌ను కట్‌చేసి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు తినిపించారు.

## మండల టిడిపి కార్యకర్తల సమావేశం

సత్తెనపల్లి, నవంబర్ 6 ప్రభాతవార్త : పట్టణంలోని రఘురాంనగర్‌లో గల కన్నా క్యాంప్ కార్యాలయంలో సోమవారం సత్తెనపల్లి రూరల్, మండల తెలుగుదేశంపార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి



సమావేశం నిర్వహించారు. సమావేశంలో మాజీమంత్రి కన్నా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారంటీలో టిడిపి సూపర్ సిక్స్ పథకాలైన మహాశక్తి, అన్నదాత, పూర్ టు రిచ్, యువగళం, ఇంటింటికి నీరు, బీసీలకు రక్షణ చట్టం ఈ పథకాల వల్ల బాబుతోనే మన భవిష్యత్తుకు గ్యారంటీ అని గ్రామాల్లోని ప్రజలకు వివరించే విధంగా కార్యకర్తలందరూ పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆళ్ళ అమరేశ్వరరావు, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు, బూత్ ఇన్‌ఛార్జిలు, యూనిట్ ఇన్‌ఛార్జిలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, సత్తెనపల్లి రూరల్ మండల తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబటిని మర్యాదపూర్వకంగా కలిసిన జర్నలిస్టులు



సత్తెనపల్లి, నవంబర్ 6 ప్రభాతవార్త : రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబును సోమవారం సత్తెనపల్లి జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం ఇళ్ళ స్థలాలు కేటాయించడంపై మంత్రివర్గం ఆమోదం తెలపడంతో జర్నలిస్టులు సంతోషం వ్యక్తం చేశారు. త్వరలోనే విధి విధానాలు తెలియజేసి జర్నలిస్టు కుటుంబాల్లో ఆనందం నింపుతామని మంత్రి అంబటి రాంబాబు తెలియజేశారు.

## దళిత సమ్మేళన సభకు బయలుదేరిన ఎస్సీ సెల్ నాయకులు

సత్తెనపల్లి, నవంబర్ 6 ప్రభాతవార్త : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును రాష్ట్ర ప్రభుత్వం అన్యాయంగా, అక్రమంగా, కక్ష్యపూరితంగా అరెస్ట్ చేసిందని రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎమ్మెస్ రాజు అన్నారు. రాజు చేపట్టిన ప్రజాస్వామ్య పరిరక్షణ సైకిల్ యాత్ర ముగింపు సందర్భంగా



దళిత సమ్మేళన సభకు ఎస్సీ సెల్ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు సోమవారం బయల్దేరారు. నాయకులకు టిడిపి ఇన్‌చార్జి కన్నా లక్ష్మీనారాయణ సంఘీభావం తెలియజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

సత్తెనపల్లి, నవంబర్ 6 ప్రభాతవార్త : వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయాలని కేంద్రం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా ఈ నెల 8న ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనున్న విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కోట సాయికుమార్ పిలుపునిచ్చారు. పట్టణంలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ



విశాఖ ఉక్కు సాధించే కార్యక్రమంలో నాడు 32 మంది విద్యార్థులు, యువకుల ప్రాణత్యాగం, అనేక మంది రైతులు తక్కువ ధరకే భూమి అందించి నిర్మించుకున్నారన్నారు. వాటిని పట్టించుకోకుండా కేంద్రం విశాఖ ఉక్కును నష్టాల పేరుతో ప్రైవేటీకరణ చేయాలని నిర్ణయించడం బాధాకరమన్నారు. కేంద్రం చేపట్టిన ఈ చర్యను రాజకీయ పార్టీలు అడ్డుకోక పోగా వంత పలకడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. విభజన హామీల ప్రకారం ప్రభుత్వ రంగంలో నిర్మించాల్సిన కడప ఉక్కు పరిశ్రమను ప్రైవేట్ రంగంలో నిర్మించడం రాష్ట్రానికి పాలకులు చేస్తున్న ద్రోహం అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరగబోయే విద్యాసంస్థల బంద్‌లో అన్ని విద్యాసంస్థలు, విద్యార్థులు, యువకులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు రాజ్‌కుమార్, సిపిఎం సత్తెనపల్లి మండల కార్యదర్శి పెండ్యాల మహేష్, విద్యార్థి సంఘ నాయకులు పాల్గొన్నారు.

## 'కులగణన ఎన్నికల జిమ్మిక్కుగా కాకుండా నిర్వహించండి'

గుంటూరు కల్చరల్, నవంబర్ 6, ప్రభాతవార్త : కులగణన చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని అవగాహన సంస్థ స్వాగతిస్తుందని, అయితే ఈ కార్యక్రమం బిసి లను మోసంచేయడానికి ఎన్నికల జిమ్మిక్కుగా కాకుండా సక్రమంగా చట్టబద్దత కల్పించి నిర్వహించాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది. ఇప్పటికే కుల గణనను పూర్తిచేసిన బీహార్ రాష్ట్రానికి వెళ్ళి అధ్యాయనం చేసిరావడం, నివేదిక రూపొందించడం, చర్చించడం లాంటి పనులు నిర్మాణాత్మకంగా జరగాల్సి ఉందన్నారు.

## జాతీయ కరాటే పోటీల్లో గుంటూరు క్రీడాకారుల విజయకేతనం

గుంటూరు స్పోర్ట్స్, నవంబర్ 6, ప్రభాతవార్త : ఈనెల 5న విజయవాడ రైల్వే ఇనిస్టిట్యూట్ వర్క్‌షాప్ గుంటుపల్లిలో 22వ జాతీయస్థాయి కరాటే పోటీలు జేకె కుజోరియా కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయస్థాయి పోటీలు నిర్వహించారు. పోటీలకు దాదాపుగా అన్ని రాష్ట్రాల నుంచి 1120మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొనడం జరిగింది. ఈ పోటీల్లో గుంటూరు జిల్లాకు చెందిన ఏఎస్ జూడో కరాటే బాడీ పిట్‌నెస్ అకాడమీ క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరిచి విజయకేతనం ఎగురవేశారు. ఈ





సందర్భంగా అకాడమీ ఎండి ఆలపాటి రవికుమార్ మార్షల్ ఆర్ట్స్ లాంటి క్రీడల్లో రాణించాలంటే తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో అవసరం అని తెలియజేశారు. గెలుపొందిన క్రీడాకారులకు అకాడమీ కోచ్ ప్రసన్న కుమార్ గెలుపొందిన క్రీడాకారులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఆర్పిడి చీఫ్ పి.రాంబాబు గెలుపొందిన





క్రీడాకారులకు, ఎండి ఆలపాటి రవికుమార్, కోచ్ లక్ష్మీ ప్రసన్న కుమార్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. విజేతల వివరాలు : అండర్ 6 కేటగిరిలో ఏ.సంతోష్ తృతీయస్థానం, అండర్ 7 కేటగిరిలో తేజమయి ప్రథమస్థానం, అండర్ 8 కేటగిరిలో కె.హర్ష ప్రథమస్థానం, అండర్ 9 కేటగిరిలో ఏ.విరూప్ ప్రథమస్థానం, అండర్ 10 బాలికల కేటగిరిలో శ్రావణ సింధూర తృతీయస్థానం, అండర్ 10బాలుర విభాగంలో కె.హర్షిత ద్వితీయస్థానం, ఆర్ వేదేష్ తృతీయస్థానం, అండర్ 11 కేటగిరిలో సంజువర్ధన్ ద్వితీయస్థానం, సంజయ్ తృతీయస్థానం, అండర్ 12 కేటగిరిలో రతన్ ప్రథమస్థానం, అండర్ 17 బాలికల కేటగిరిలో అక్షమప్రియ ప్రథమస్థానాలు కైవశం చేసుకున్నారు.

## నేషనల్ బాస్కెట్ బాల్ పోటీలకు వాగ్దేవి విద్యార్థి ఎంపిక



నరసరావుపేట టౌన్, నవంబర్ 6 ప్రభాతవార్త : నేషనల్ బాస్కెట్ బాల్ పోటీలకు ఏపి తరపున వాగ్దేవి కళాశాలకు చెందిన విద్యార్థిని చిలకా సింధూర ఎంపికయ్యారు. అక్టోబర్ 27 నుండి 31 వరకు చిత్తూరు జిల్లా మదనపల్లిలో రాష్ట్రస్థాయి బాస్కెల్ బాల్ పోటీలలో గుంటూరు జిల్లా జట్టు తరపున తమ విద్యార్థిని చిలకా సింధూర పాల్గొనడం జరిగిందన్నారు. సింధూర నవంబర్‌లో జరిగే నేషనల్ మీట్‌కు రాష్ట్ర జట్టు తరపున ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. సింధూరను అభినందించిన వారిలో కళాశాల సెక్రటరీ రాయల శ్రీనివాసరావు, డైరెక్టర్లు రామకోటేశ్వరరావు, కపలవాయి రాజేంద్రప్రసాద్, పాశం కృష్ణారావు, అచ్యుతరావు, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## దీర్ఘకాలిక వ్యాధులపై విద్యార్థులకు వ్రాత పరీక్ష

నకరికల్లు, నవంబర్ 6 ప్రభాతవార్త : దీర్ఘకాలిక వ్యాధులపై విద్యార్థులకు వ్రాత పరీక్షను సోమవారం నిర్వహించారు. జిల్లా సైన్స్ కోఆర్డినేటర్ ఏఏ మధుకుమార్ వివరాలను తెలియజేశారు. మున్సిపల్ హై స్కూల్‌లో ఈ కార్యక్రమం జరిగింది. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏపి సాక్స్ సహకారంతో 9, 10వ తరగతి విద్యార్థులకు హెచ్ఐవి, టీబీలపై పరీక్ష నిర్వహించారు. జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ రవి, డాక్టర్ మురళీ, డాక్టర్ హనుమకుమార్, డిపిఎం మధు, హెచ్ఎం రవికాంత్ పాల్గొన్నట్లు సైన్స్ కోఆర్డినేటర్ ఏఏ మధుకుమార్ తెలిపారు. మున్సిపల్ గరల్స్ హైస్కూల్, తిలక్‌స్కూల్, ఏపి మోడల్ స్కూల్ ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను సాధించగా ప్రోత్సాహక బహుమతులను ఉప్పలపాడు జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు సాధించారు.

## అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థికసాయం

నరసరావుపేట, నవంబర్ 6 ప్రభాతవార్త : అగ్ని ప్రమాదానికి గురైన ఇళ్లకు సంబంధించి బాధితులకు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సోమవారం రూ.25 వేలను ఆర్థిక సహాయంగా అందించారు.



రొంపిచర్ల గ్రామంలో ఈ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడుతూ అగ్ని ప్రమాదానికి గురైన కుటుంబాలకు రూ.25 వేలు ఆర్థిక సహాయం, నిత్యావసర సరుకులు, 50 కేజీల బియ్యం, పిల్లలకు పుస్తకాలు, దుప్పట్లు అందజేసినట్లు తెలిపారు. అదే విధంగా ప్రభుత్వం తరపున ఇళ్ళ పునర్ నిర్మాణానికి సహాయం చేస్తామని తెలిపారు. ఈ మేరకు తహాశీల్దార్‌కు, గృహ నిర్మాణశాఖ సిబ్బందికి ఎమ్మెల్యే గోపిరెడ్డి ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సామాజిక ఆరోగ్యకేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి రజిని

చిలకలూరిపేట, నవంబర్6, ప్రభాతవార్త: విశాఖ పశ్చిమ నియోజకవర్గం గోపాలపురంలో నూతనంగా రూ5.50 కోట్లతో నిర్మించిన ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని విశాఖపట్నం ఇన్‌చార్జి మంత్రి,



రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విశాఖ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త అడారి ఆనంద్, నగర మేయర్ గోలగాని హరివెంకట కుమారి, జిల్లా కలెక్టర్ ఎ మల్లిఖార్జున, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మైనార్టీ మోర్చా కోస్తాంధ్ర జోన్ ఇన్‌చార్జీగా షేక్ రఫీ

గుంటూరు విద్య, నవంబర్ 6, ప్రభాతవార్త : భారతీయ జనతాపార్టీ మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బాజి సోమవారం మైనార్టీ మోర్చా కోస్తాంధ్ర జోన్ ఇన్‌చార్జిగా షేక్ రఫీని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా షేక్ రఫీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ ఎస్సీ ఎస్టీబిసి మైనార్టీలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తున్నారని వాటిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్ళి పార్టీ బలోపేతానికి కృషిచేస్తానని మైనార్టీలను కలుపుకొని రాబోయే ఎన్నికల్లో పార్టీని గెలుపు దిశగా ముందుకు తీస్కెళ్తానని తెలిపారు. తనను నియమించిన మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు షేక్ బాజీకి ధన్యవాదాలు తెలుపుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరికి జిల్లా అధ్యక్షులు వనమా నరేంద్రకి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. మైనార్టీ మోర్చా కోస్తాంధ్ర జోన్ ఇన్‌చార్జిగా నియమితులైన షేక్ రఫీని రాష్ట్ర మైనార్టీ మోర్చా ఉపాధ్యక్షులు షేక్ అబ్దుల్ ఖుద్దూస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్ గౌస్‌మీరా, మైనార్టీ మోర్చా సోషల్ మీడియా రాష్ట్ర కోకన్వీనర్ షేక్ భాషా, మైనార్టీ నాయకులు షేక్ సాంబశివరావు, డేవిడ్‌రాజు, అఖిల్, గోపి తదితరులు అభినందించారు.

## చెవి, ముక్కు, గొంతు సమస్యలపై నిర్లక్ష్యం తగదు

గుంటూరు కల్చరల్, నవంబర్ 6, ప్రభాతవార్త : వృద్ధాప్యంలో సహజంగా వచ్చే చెవి, ముక్కు, గొంతు





సమస్యల పట్ల నిర్లక్ష్యం తగదని, భవిష్యత్తులో వచ్చే సమస్యలు నివారించాలంటే సమస్య చిన్నదిగా ఉన్నప్పుడే వైద్యుని సంప్రదించాలని అవగాహన సంస్థ ఆరోగ్యసభలో ప్రముఖ ఈఎన్‌టి సర్జన్ డాక్టర్ రామచంద్రారెడ్డి అన్నారు. సంస్థ కార్యాలయంలో నిర్వహించిన ఆరోగ్యసభకు కోఆర్డినేటర్‌గా టి.వి.సాయిరామ్ వ్యవహరించారు. చెవి నుండి మెదడుకు వెళ్ళే నరాల్లో సమస్య వల్ల, చెవిలో ఎముకలు దెబ్బతినటం వలన సమస్యలు వస్తాయని వాటిని ఇటీవల వచ్చిన అధునాతన వినికిడి పరికరాలు వచ్చాయని అవి శబ్ధం స్పష్టంగా వినపడేలా చేస్తున్నాయన్నారు. చివరగా సభ్యులు అడిగిన వ్యక్తిగత సమస్యలకు సలహాలు, సూచనలు ఇచ్చి ప్రసంగాన్ని ముగించారు. సమావేశంలో విశ్రాంత ఉపాధ్యాయులు ఎం.వి.ప్రసాద్, సంస్థ సీనియర్ సభ్యులు బి.వి.రావు, వేమన ట్రస్ట్ అధ్యక్షుడు సిహెచ్ అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


R.V.R. & J.C. COLLEGE OF ENGINEERING

Chowdavaram, Guntur Dt-522019 :: Approved by AICTE :: Permitted by Govt. of AP

Autonomous :: Affiliated to ANU :: Non-minority institution :: NAAC A+ Grade

B.Tech., Courses Accredited by NBA - CSE, INF, EEE, MEC & CHE from 2021-22 to 2023-24; CIV & ECE from 2022-23 to 2024-25

Website: rvrjcce.ac.in; Ph:0863-2288201

ADMISSION NOTIFICATION FOR FIRST YEAR M.TECH., CATEGORY-B SEATS

Applications are invited from eligible candidates for admission into I-Year M.Tech., under 30% 'B' Category seats (which includes 15% Management Quota + 15% NRI Quota) for the academic year 2023-24 for the following courses.

| M.Tech: | CSEG | STRC | PSEG | CESP | CSTH | MCDG |
|---|---|---|---|---|---|---|
| Sanctioned intake | 06 | 06 | 06 | 06 | 06 | 06 |
| Category 'B' Seats (30%) | 02 | 02 | 02 | 02 | 02 | 02 |

Applications can be obtained from the College Office from 06-11-2023 onwards. Filled in applications along with copies of relevant certificates and non-refundable Application / Registration fees of Rs.1600/- in cash or by DD drawn on any nationalized bank in favour of the College, shall be submitted in the College Office in person between 10.00 am to 3.00 pm or by post, so as to reach on or before **09-11-2023.** The eligibility and admission will be as per Government rules. Tuition Fee of Rs.44,000/- shall be paid as per the Govt. Orders. Merit / selected list will be displayed on the College website and Notice Board as per rules.

Chowdavaram,
06-11-2023.

Sd/-
SECRETARY & CORRESPONDENT

# దీపావళికి 'గేమ్ చేంజర్' సాంగ్



గ్లోబల్‌స్టార్ రామ్‌చరణ్ హీరోగా సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలోరూపొందుతున్న భారీ బడ్జెట్ పాన్ ఇండియా మూవీ గేమ్ చేంజర్.. ఎన్నోసూపర్‌హిట్ బ్లాక్ బస్టర్లను రూపొందిన ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటే శ్వర సినీ క్రియేషన్స్ బ్యానర్ ఈమూవీని నిర్మి స్తోంది.. భారీ బడ్జెట్‌తో నిర్మాతలు దిల్‌రాజు, శిరీష్ భారీ అంచనాలకు ధీటుగా నిర్మిస్తున్నారు.. ఆర్‌ఆర్‌బి వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత రామ్ చరణ్ చేస్తున్న సినిమా కావటంతో గేమ్ చేంజర్‌పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఈ సినిమా నుంచి గతంతోఓ పాట లీక్ అయ్యింది. దీనిపై నిర్మాత దిల్‌రాజు ఆగ్రహం వ్యక్తంచేసిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో సాంగ్ లీక్‌పై సైబర్ పోలీసుస్టేషన్‌లోఫిర్యాదు చేశారు. ఈ లీలకులో భాగమైన ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాగా దీపావళి కానుకగా ఈచిత్రం నుంచి తొలిపాటను విడుదల చేస్తున్నారు.. కియారా అద్వానీ, అంజలి, సముద్రఖని, ఎస్‌జె సూర్య, శ్రీకాంత్‌నటిస్తున్నారు.



**న్యూ ఈవెంట్ పిక్:** వరుణ్‌తేజ్, లావణ్యత్రిపాఠి వెడ్డింగ్ రిసెప్షన్ వేడుకలో మెగాస్టార్ చిరంజీవి

# రవితేజ 'ఈగల్' టీజర్ రిలీజ్

మాస్ మహారాజా రవితేజ, మోస్ట్ ఎవైటెడ్ ఇంటెన్స్ అండ్ యూనిక్ యాక్షన్ థ్రిల్లర్ 'ఈగల్'.. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్నారు. టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ప్యాక్టరీ నిర్మాణంలో సంక్రాంతికి ఈచిత్రం రాబోతోంది.. రవితేజ డిఫరెంట్ షేడ్స్‌ను చూపించిన గతంలో విడుదల చేసిన గ్లింప్స్ వైరల్‌గా మారింది..సినిమా టీజర్‌ను విడుదల చేసి ప్రమోషన్స్‌ను స్టార్ట్‌చేశారు.. కొండలో లావని కిందకి పిలవకు.. ఊరు ఉండదు.. నీ ఉనికి ఉండదు..అంటూ రవితేజ పవర్‌ఫుల్ వాయిస్ ఓవర్‌తో స్ట్రాంగ్ వార్నింగ్ ఇస్తూ టీజర్ ఓపెన్ అయ్యింది. ప్రజలకు అపోహగా, ప్రభుత్వాలు దానిపెట్టిన కథగా హీరోగా చేసే విధ్వంసాన్ని విజువల్స్ అద్భుతంగా ప్రజెంట్ చేశాయి.. చివరిగా రవితేజ పవర్‌ఫుల్‌గా పరిచయమవుతూ డిఫరెంట్ అవతార్స్ లో ప్రేక్షకులను మెస్మరైజ్ చేశారు. కార్తీక్ ఘట్టమనేని తన అద్భుతమైన టేకింగ్‌తో డైరెక్షన్‌లో తన నైపుణ్యాన్ని చూపించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా టీజీ విశ్వప్రసాద్ నిర్మించిన ఈచిత్రం నిర్మాణం విలువలు అత్యున్నతంగా ఉన్నాయి.. అనుపమ పరమేశ్వరన్,శ్రీనివాస్ అవసరాల మధ్య సంభాషణ,నవదీప్ మాటలు రవితేజ పాత్రకు మరింత ఎలివేషన్ ఇచ్చాయి.. వినయ్ డెడ్లీ విలన్‌గా కన్పించారు. కావాన ధాపర్ మరో హీరోయిన్‌గా , మధుబాల కీలకపాత్రలోకన్పించనున్నారు.. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 13న ఈచిత్రం అన్ని దక్షిణాది భాషలతోపాటు హిందీలోవిడుదల కానుందని మేకర్స్ మరోసారి స్పష్టం చేశారు.



# స్పెషల్ థీమ్ సాంగ్!



యాక్షన్ హీరో గోపీచంద్ దర్శకుడు శ్రీను వైట్ల దర్శకత్వంలో ఓ మూవీ చేసేందుకు సిద్ధమైన సంగతి విదితమే.. ఈసినిమా గురించి తాజాగా ఓ ఆసక్తికరమైన వార్త విన్పిస్తోంది.. ఈసినిమాలో హీరో గోపీచంద్ చాలా ఇంటెన్స్ క్యారెక్టర్‌లో కన్పించనున్నారు.. అంతేకాకుండా ఇందులో గోపీచంద్ యాదాద్రి నరసింహస్వామి భక్తుడిగా కన్పించనున్నారని తెలిసింది.. యా దాద్రి నరసింహస్వామిపై ఓ స్పెషల్ థీమ్ సాంగ్‌ను కూడ ప్లాన్ చేస్తున్నారని సమాచారం.. అంతేకాకుం డా ఈచిత్రంలో ఈ సాంగ్‌కు లీడ్ వచ్చే భారీ యాక్షన్ సీక్వెన్స్ కూడ ఉంటుందని అంటున్నారు. మొత్తంగా ఫుల్ యాక్షన్ అండ్ ఎమోషనల్ డ్రామా గా ఈచిత్రం ఉండనుందని తెలుస్తోంది.. దీంతో పాటు పాటు దర్శకుడు శ్రీనువైట్ల మార్క్ కామెడీ ఎలిమెంట్స్ ఫుల్‌గా ఉంటాయని తెలి సింది.. స్పెషల్ సాంగ్‌లో బాలీవుడ్ బ్యూటీ ఊర్వశి రౌతేలాతో ఈ ఐటమ్ సాంగ్‌ను చేయిస్తే బాగుం టుందనే ఆలోచనలో మేకర్స్ ఉన్నారని తెలిసింది. చిత్రాలయం స్టూడియోస్ సంస్థపై ప్రొడక్షన్ నెంబర్ 1గా వేణు దోనేపూడి ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్నారు.. మరిన్ని వివరాలను తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.

# నాగార్జున విడుదల చేసిన 'శాంతల' సాంగ్

ఇండో అమెరికన్ ఆర్ట్స్ పతాకంపై కెఎస్ రామారావు సమర్పణలో అమెజాన్ ప్రైమ్‌లోబ్లాక్ బస్టర్‌గా నిలిచిన ఫ్యామిలీ మాస్ ఫేమ్ అశ్లేష్ ఠాకూర్ ప్రధాన పాత్రలో, నీహాల్ హీరోగా త్రివిక్రమ్ శేషు దర్శకత్వంలోడాక్టర్ ఇర్రింకి సురేష్ నిర్మించిన పీరియడ్‌చిత్రం 'శాంతల'... ఈచిత్రం రెండోపాట 'చెలి మొహమే... ' పాటను హీరో 'కింగ్' నాగార్జున విడుదల చేశారు.. పాటను వీక్షించి యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. యూనిట్‌సభ్యులు మాట్లాడుతూ, మా శాంతల చిత్రంలోని



రెండోపాటను నాగార్జున విడుదల చేయటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆయనకు మా కృతజ్ఞతలు అని తెలిపారు. ఈపాటను ఎస్‌పిబి చరణ్ ఆలపించారు. కృష్ణకాంత్ సాహిత్యం అందించారు. హళిబేడు, బేలూరుల్లో జరిగిన ఒక యదార్ధ సంఘటన ఆధారంగా ఈచిత్రాన్ని తెరకెక్కించినట్టు తెలిపారు.. నవంబర్ 17న విడుదల అవుతుందని మేకర్స్ తెలిపారు. విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందించారు.




హ్యాపీ బర్త్‌డే స్టార్స్

## హీరోలకు సమానంగా ఇమేజ్

ఫేస్ ఆఫ్ ది సినిమాగా చెప్పుకునేది హీరోనే. ఆ హీరోలకు సమానంగా ఇమేజ్ తెచ్చుకున్న హీరోయిన్లు అరుదుగా వస్తుంటారు. అలాంటి అరుదైన నాయిక అనుష్కశెట్టి. తన అందం, అభినయం, విజయాలతో హీరోలకు సమానంగా ఇమేజ్, మార్కెట్ సంపాదించుకున్నారామె.. ఆమె నటించిన లేడీ ఓరియెంటెడ్ సినిమాలు అరుంధతి, రుద్రమదేవి, భాగమతి బాక్సాఫీసు వద్ద తిరుగులేని విజయాలను సాధించి ఈ విషయాన్ని ప్రూవ్ చేశాయి.. రీసెంట్‌గా ఆమె నటించిన మిస్‌శెట్టి మిస్టర్ పోలిశెట్టి బ్లాక్‌బస్టర్ హిట్ అందుకుంది.. ఈసినిమాలో ఆమె చేసిన అన్విత క్యారెక్టర్ ప్రేక్షకుల హృదయాలను హత్తుకుంది.. తన నటన హైలెట్‌గా సాగిన ఈచిత్రం ఒక స్పెషల్ మూవీగా ప్రశంసలు అందుకుంది.. స్టార్ హీరోలందరితోనూ బ్లాక్‌బస్టర్ హిట్స్ అందుకుంటూనే సోలోగా హీరోయిన్ ఓరియెంటెడ్ మూవీస్‌తో మెప్పించటం ఆమెకే సాధ్యమైందని చెప్పొచ్చు.. వేదం సినిమాలో సరోజ కేరెక్టర్‌లో అనుష్క నటనకు మంచి ప్రశంసలు దక్కాయి. నాగార్జున హీరోగా సూపర్ మూవీతో టాలీ వుడ్‌లో అడుగు పెట్టారామె.. మొదటి సినిమాతోనే అందం, అభినయంతో ప్రేక్షకులను ఆకట్టు కుంది.. ఆమె 50 వచిత్రం భాగమతి 2ను యూవీ క్రియేషన్స్‌లో భారీగా ప్లాన్ చేస్తున్నారు.

# ఆ ఎమోషన్ వెంటాడుతుంది: మారేష్ శివన్



దినేష్ తేజ్, హెబ్బాపటేల్, పాయల్ రాధాకృష్ణలు ప్రధాన పాత్రల్లో తెరకెక్కించిన చిత్రం అలా నిన్నుచేరి.. మంచి ఫీల్ గుడ్ మూవీగా రాబోతోంది.. ఈ మూవీని విజన్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై కొమ్మాలపాటి శ్రీధర్ నిర్మిస్తున్నారు.. ఈచిత్రాని కొమ్మాలపాటి సాయిసుధాకర్ నిర్మిం చారు.. ఆస్కార్ గ్రహీత చంద్రబోస్ పాటలు రాశారు.. ఈచిత్రం నవంబర్ 10న విడుదల కానుంది.. ఈక్రమంలో దర్శకుడు మారేష్ శివన్ మీడియాతో మాట్లాడ్డారు. ఈ కథను నేను 2012 లో రాశాను.. అదే బ్యాక్‌డ్రాప్‌లో కథ జరుగుతుంది.. ప్రతి మనిషిలో జరిగే కథ ఇదే. ప్రేమ, లక్ష్యం ఒకేసారి ఎంచుకోవాల్సి వస్తే ఏంచేస్తారు. ఏంచేయాలి? అనే మెసేజ్‌తో మూవీని తీశాను.. చిత్రాన్ని చూసిన తర్వాత కొంత మందైనా మారతారు.. థియేటర్ నుంచి బయటకు వచ్చిన తర్వాత కూడ అదే ట్రాన్స్‌లో ఉంటారు. నా జీవితం అనే కాదు.. ప్రతి ఒకనకరి జీవితం లో అలాంటి సంఘటనలు జరిగి ఉంటాయి.. అందరికీ ఈసినిమా కనెక్ట్ అవుతుంది... ఈ సీన్ మా లైఫ్‌లో జరిగిందే.. ఆ సీన్ మా జీవితంలో జరిగిందే..అని అనుకుంటారు.. ఇది 2012లో రాసుకున్న కథే అయినా... ఇప్పటి వారికి కూడా కనెక్ట్ అవుతుంది... టెక్నాలజీ పరంగా పెరిగినా,... ఎమోషన్స్ మాత్రం అవే ఉంటాయి.. అందరికీన ఒకే రకమైన ఎమోషన్స్ ఉంటాయి. మా సినిమా కుటుంబం చూడదగ్గ సినిమా...హుషారు టైం నుంచి దినేష్ నాకు స్నేహితుడు.. ఓ సారి బెక్కం వేణుగోపాల్‌గారికి ఈ కథను చెప్పాను. చివరకు దినేష్ వద్దకే ఈ కథ వెళ్లింది... దినేష్ అప్ కమింగ్ యాక్టర్.. ముందు 200 థియేటర్లలో విడుదల చేస్తున్నాం... మౌత్ టాక్ బాగుంటే మళ్లీ థియేటర్లు పెంచొచ్చు.. అని అనుకుంటున్నాం.

# కొత్త లారెన్స్‌ను చూస్తారు...

రాఘవ లారెన్స్, ఎస్‌జె సూర్య ప్రధాన పాత్ర ల్లో నటించిన హైయాక్షన్ డ్రామా జిగర్ తండ డబుల్ ఎక్స్ దీపావళి సందర్భంగా ఈ మూవీ నవంబర్ 10న రిలీజ్ కానుంది.. కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. స్టోన్ బెంచ్ ఫిలింస్ బ్యానర్‌పై ఈచిత్రాన్ని కార్తికేయన్ నిర్మించారు.. ఈచిత్రాన్ని మేకర్స్ తమిళ, తెలుగు, హిందీ భాషల్లో రిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా రాఘవ లారె న్స్, ఎస్‌జె సూర్య మీడియాతో ప్రత్యేకంగా మాట్లాడారు. రాఘవ లారెన్స్ మాట్లాడుతూ, కార్తీక్ సుబ్బరాజ్‌గారిపై నమ్మకంతోఈసినిమాను చేయటానికి రెడీ అయ్యామని అన్నారు. కాబట్టి ఎలాంటి టెన్షన్ లేదన్నారు. జిగర్ తండ సినిమానే నేను చేయాల్సిందని, కానీ మిస్ అయ్యింద న్నారు. దీంతోరెండో పార్ట్‌లో నటిద్దామని నేనే కార్తీక్ గారిని అప్రోచ్ అయ్యానని తెలిపారు. అప్పటి కింకా కథ రెడీ కాలేదని చెప్పారని, కథ రెడీ కాగానే నాకు ఫోన్ చేశారని రాఘవ తెలిపారు. ఆయన చెప్పినట్టే యాక్ట్ చేశామన్నారు. ఓ పీరియాడిక్ మూవీ అని, మంచి బ్యాక్‌డ్రాప్‌లో మూవీ ఉంటుం దని అన్నారు. సినిమాలో మంచి యాక్షన్ పార్ట్‌తోపాటు సెకండాఫ్‌లో మంచి ఎమోషన్ కంటెంట్‌తో కొత్తగాఉంటుందన్నారు.. ఇప్పటి వరకుమీరు చూసిన లారెన్స్‌ను కాకుండా కొత్త లారెన్స్‌ను చూస్తార న్నారు. ఎస్‌జె సూర్య మాట్లాడుతూ, ఈచిత్రం పై భారీ అంచనాలు నెలకొన్నాయని తెలిపారు. ప్రేక్షకుల అంచనాలకు తగ్గట్టుగా చిత్రం ఉంటుందన్నారు. మంచి మెసేజ్ కూడ ఉంటుందన్నారు. నా డైరెక్షన్‌లోనే నేను యాక్ట్ చేయాలనకునే ప్లాన్‌లోఉన్నానని, త్వరలోనే వివరాలు తెలియజేస్తానని తెలిపారు.




# 'సోదరా' ఫస్ట్ లుక్ రిలీజ్

సంపూర్ణేష్‌బాబు, సంజోష్ ముఖ్యపాత్రల్లో 'సోదరా' మూవీని నిర్మిస్తున్నారు అన్నదమునమల బం ధం ఎంత గొప్పదో మనందరికీ తెలిసిందే.. అలాంటి అన్నదమ్ముల బంధాన్ని వెండితెరపై మనకు ఆవిష్కరించబోతున్న చిత్రమే ఇది.. తెలుగు చిత్ర సీమలో ఎందరో సోదరులు ఉన్నారు.. అలాంటి సోందరులందరికీ ఆ బంధాన్ని అద్ధంపట్టేలా చూపించటానికి ఈ సోదరా రాబోతోందని మేకర్స్ తెలిపారు.. ఇటీవల విడుదలైన మోషన్ పోస్టర్‌కు మంచిస్పందన వచ్చింది. తాజాగా సోమవారం ఈమూవీ ఫస్ట్‌లుక్‌ను రిలీజ్ చేశారు.. సంపూర్ణేష్‌బాబు,,సంతోష్ ఇద్దరూ పెళ్లికొడుకు గెటప్‌లోఒకరు తాళి ఒకరు రోజా పువ్వు పట్టుకుని ఉండగా, వెనుక మేళాలతో ఉన్న పోస్టర్‌ను రిలీజ్ చేశారు.. ఈ పోస్టర్‌ను చూస్తుంటే ఈసినిమా అత్యంత హాస్య భరితంగా ఉండేలా దర్శకుడు మన్మోహన్ మేనంపల్లి ఈచిత్రాన్ని తెరకెక్కించినట్టు తెలుస్తోంది..



సమంత. సౌత్‌లో క్వీన్ బీ అని తరచుగా పిలవబడే పేరు.. నిష్కళంకమైన రూపంతో తన అందాన్ని కాపాడుకోవటంలో అచంచలమైన నిబద్ధతో తన అభిమానులను అబ్బురపరుస్తుందనే సంగతి తెలిసిందే.. తన తీవ్రమైన షెడ్యూల్స్, ప్రయాణాలు,. షూటింగ్ కమిట్‌మెంట్‌లు, పండుగ వేడుకలు, వివాహాలు , తన విలువైన సెలవుదినాలకు సంబంధం లేకుండా, ఆమె ఎపుడూ అందం, గాంభీర్యం ప్రదర్శిస్తూనే ఉంటుంది. ఆమె అద్భుతమైన ప్రదర్శనలు, స్వీయ సంరక్షణ పట్ల అంకితభావం ఆమెను ఫ్యాషన్ ప్రపంచంలో ఒక ఐకాన్‌గా మార్చాయి.. ఇటీవల సమంత తన గ్లామరస్ చిత్రాలను పంచుకోవటానికి ఇన్‌స్టాగ్రామ్‌లోకి వెళ్లటంతో తన అభిమానులకు దృశ్యమాన ఆనందాన్ని అందించింది.. ఈ ఆకర్షణీయమైన చిత్రాల్లో, ఆమె రాచరికమైన నీలిరంగు దుస్తులను ధరించి కన్పించింది.. వేషధారణ, సంప్రదాయం, ఆధునికత సంపూర్ణ సమ్మేళనం , క్లిష్టమైన ఎంబ్రాయిడరీ డిజైన్‌లో చిల్లౌట్ అయ్యింది.. గాంభీర్యం, అందానికి ఎంతో ప్రాధాన్యతనిచ్చేలా ఆ ఫొటోలున్నాయి. ఇపుడవి వైరల్ అవుతున్నాయి.

# మణిరత్నం మూవీలో కమల్ లుక్





విశ్వనటుడు కమల్‌హాసన్ హీరోగా లెజెండరీ దర్శకుడు మణిరత్నంతో మళ్లీ చాలా ఏళ్ల తర్వాత ఓ సినిమా చేయబోతున్న సంగతి తెలిసిందే.. ఈచిత్రం కమల్ కెరీర్‌లో 234వ చిత్రంగా రానుంది.. ఈ సినిమాకు సంబంధించి తాజా అప్‌డేట్ వచ్చింది. కమల్ ఫస్ట్‌లుక్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. టైటిల్ అనౌన్స్‌మెంట్ వీడియోను సోమవారం సాయంత్రం విడులైంద.. ఈసినిమాకు ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రం సహనిర్మాతల్లో కమల్ కూడ ఉన్నారు. నవంబర్ 7న కమల్‌హాసన్ పుట్టినరోజు పురస్కరించుకుని ఈసినిమా నుంచి క్రేజీ అప్‌డేట్స్ రాబోతున్నాయని తెలిసింది.. ఈసినిమా కోసం ప్రముఖ ఎడిటర్ శ్రీకరప్రసాద్ పనిచేయనున్నారు. ఇప్పటికే ఆయన 9 జాతీయ అవార్డులను గెలుచుకున్న విషయం విదితమే.. రాజ్‌కమల్ ఇంటర్నేషనల్ ఫిల్మ్స్, మద్రాస్ టాకీస్ బ్యానర్లపై కమల్‌హాసన్, మణిరత్నం,ఆర్.మహేంద్రన్, శివ అనంతి సంయుక్తంగా సినిమాను నిర్మిస్తున్నారు. రెడ్ జెయింట్ ఫిల్మ్స్ పతాకంపై ఉదయనిధి స్టాలిన్ ఈచిత్రాన్ని సమర్పిస్తున్నారు.

# ఇద్దరు లేడీస్ చేసిన ఇలాంటి ఫైట్‌ను మీరు చూసుండరు: కత్రినా కైఫ్



బాలీవుడ్‌న స్టార్ హీరోయిన్ కత్రినా కైఫ్ హీరోయిన్‌గా నటించిన తాజా స్పై థ్రిల్లర్ మూవీ 'టైగర్ 3'.. యష్‌రాజ్ ఫిలిమ్స్ నిర్మిస్తున్న స్పై యూనివర్స్‌లో తొలి మహిళా స్పైగా నటించి మెప్పించింది కత్రినా.. మరో సారి టైగర్ 3 చిత్రంలో వామ్మో అనేలా అద్భుతమైన యాక్షన్ సన్నివేశాల్లో నటించారు. టర్కీ హమామ్‌లో కత్రినాపై చిత్రీకరించిన టవల్ ఫైట్ ఇంటర్నెట్‌లో వైరల్ అయ్యింది... హీరోమాత్రమే చేసే ఫైట్ సీక్వెన్స్‌లోన ఓ హీరోయిన్ ఎంత గొప్పగా నటించగలదో కత్రినా ఇందులో చూపించారు.. ఈసందర్భంగా ఆమె మాట్లాడారు. అందరూ మెచ్చుకునేలా రిస్క్‌తో కూడిన యాక్షన్ సన్నివేశాల్లో నటించటానికి నేనేంతో ఇష్టపడి కష్టపడి చేశానని అన్నారు. టైగర్ ప్రాంచైజీ చిత్రాల్లో నాకు మర్చిపోలేని గొప్ప అనుభూతులున్నాయని తెలిపారు. ఓ యాక్షన్ హీరోయిన్‌గా అని నన్నెంతో గొప్పగా ఆవిష్కరించాయి.. ఈ ప్రాంచైజీలో జోయా అనే స్పైగా నటించానని అన్నారు. జోయా ఓ ఫైటర్‌గా ఇందులో కన్పిస్తుందని, టైగర్‌లానే ఆమె ఎవరినైనా ఎదరించటమే కాదు. తుది వరకు నిలబడి పోరాడుతుందన్నారు.. అందుకనే ఆ పాత్రలో నటించటానికి నేనెపుడూ ఎగ్జయిట్ అవుతుంటానని తెలిపారు.. ఈ పాత్రను పురుషులతో సమానంగా పోరాడే ఓ మహిళను ఆడియెన్స్ చూస్తారని అన్నారు. ఇక హమామ్‌లో చిత్రీకరించిన టవల్ ఫైట్ ఇంటర్నెట్‌లోలో ఎంతో వైరల్ అయ్యిందని తెలిపారు.. అయితే ఆ ఫైట్‌ను ఎంతో కష్టడి చిత్రీకరించినట్టు తెలిపారు. ఎందుకంటే ఆవిరులతో నిండిన గదిలో పోటాపోటీగా ఫైట్ సీన్ అన్నారు. దీన్ని గ్లిప్పింగ్ కిక్స్, పంచ్‌లతో చేయటం ఎంతో కష్టంతో కూడుకున్నదని, ఇద్దరు మహిళలు ఇలా నువ్వా? నేనా? అనేంతగా పోరాడే ఫైట్‌సీన్ ఇప్పటి వరకు ఇండియన్ సిల్వర్ స్క్రీన్‌పై రాలేదన్నారు. ఇలాంటి ఆలోచన చేసిన ఆదికి ధన్యవాదాలు అని అన్నారు. డైరెక్టర్ మనీష్, యాక్షన్ టీం ఈ ఫైట్ సీన్‌ను ప్లానింగ్‌తో చిత్రీకరించిన విధానానికి హ్యాట్సాఫ్ అన్నారు. ఇదొక టీం ఎఫ్టర్ అనిచూసే వారందరికీ నచ్చుతుందన్నారు.. ఇందులో టవల్ ఫైట్‌లో నాతో మిచెల్ లీ నటించారని తెలిపారు. మా మధ్య జరిగే ఈఫైట్ సీన్ మెప్పిస్తుందని నేను భావిస్తున్నానని పేర్కొనాననరు. ఇప్పటి వరకు చాలా మంది మహిళలు ఇండియన్ సిల్వర్ స్క్రీన్‌పై యాక్షన్ సీక్వెన్సుల్లో నటించారని, అయితే వాటిలో కొన్ని మాత్రమే బెస్ట్‌గా నిలిచాయని, అలాంటి బెస్ట్ ఫైట్స్‌లో ఇదొకటిగా నిలుస్తుందన్నారు. దీనికి ప్రేక్షకులు ఎలా స్పందిస్తారో చూడాలని నేను ఆతృతగా ఎదురుచూస్తున్నాను అని కత్రినా పేర్కొన్నా రు. సూపర్‌స్టార్ సల్మాన్‌ఖాన్ టైటిల్ పాత్రలోనటించిన 'టైగర్ 3' చిత్రంలో ఆయన సరసన జోయా పాత్రలో కత్రినా కైఫ్ నటించారు. యష్‌రాజ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై ఈ మూవీని మనీష్ శర్మ దర్శకత్వంలో ఆదిత్య చోప్రా నిర్మించారు. ఈచిత్రం దీపావళి సందర్భంగా నవంబర్ 12న హిందీ, తెలుగు, తమిళ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.



రాచరికమైన నీలిరంగు డిజైనర్‌తో మెరుపులు

# నేపాల్‌లో మళ్లీ భూకంపం



కఠ్మాండు/న్యూఢిల్లీ, నవంబరు 6: నేపాల్‌లో మళ్లీ భూకంపం వచ్చింది. దాని ప్రభావం భారత దేశ రాజధాని ఢిల్లీలోనూ కనిపించింది. సోమవారం నేపాల్‌లో రెక్టర్ స్కేల్‌పై 5.6 నమోదైన తీవ్రతతో భూకంపం సంభవించింది. ఇది మూడు రోజుల్లోనే వచ్చిన రెండో భూకంపం కావడం గమనార్హం. అయితే ఈ తీవ్రత కారణంగా ఢిల్లీతోపాటు మరికొన్ని పట్టణాలను తాకినట్లు తెలిసింది. దీని ప్రభావంతో ఢిల్లీలోని పలు ఇళ్లు, కార్యాలయాల్లో వస్తువులు కదిలినట్లు సమాచారం. ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యకు ఉత్తరాన 233 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉన్నట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. కాగా నేపాల్‌లో గత శుక్రవారం రాత్రి 11.47 గంటల సమయంలో భారీ భూకంపం వచ్చింది. 6.4 తీవ్రత నమోదు కావడంతో 157 నిండు ప్రాణాలు బలైపోయాయి. వాయవ్య నేపాల్‌లోని మారుమూల పర్వత ప్రాంతాల్లో సంభవించిన ఈ విపత్తులో గాయాలపాలైన 150 మందిని చికిత్స నిమిత్తం ఆస్పత్రుల్లో చేర్చారు. ఇళ్లు నేలమట్టమైన ఘటనల్లో రుకమ్, జజర్‌కోట్ జిల్లాలు ఎక్కువగా.. శనివారం సాయంత్రం వరకు 159 సార్లు భూప్రకంపనలు సంభవించాయి.

## న్యూఢిల్లీలోనూ ప్రకంపనలు

## ఆరుబయటే వేలమంది బాధితులు

నేపాల్ భూకంప తీవ్రతకు భారత్‌లోని పలు ప్రాంతాలు కంపించాయి. ఢిల్లీతోపాటు యుపి, బిహార్‌లలో ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. ప్రజలు ఉలిక్కిపడి ఇళ్ల నుంచి బయటకు వచ్చేశారు.

**నేపాల్‌లో పెనుభూకంపంతో నిలువ నీడలేదు.. వీడని భయం!**

పెను భూకంపం బారి పడిన నేపాల్‌లో తలదాచుకునే చోటుకూడా లేక కొన్నివేల మంది ప్రజలు ఆరుబయటే కాలక్షేపం చేస్తున్నారు. రాత్రుళ్లు చలిని తట్టుకోలేక ఇబ్బంది పడుతున్నారు. కళ్ల ముందు ఇంకా విలయమే కదలాడుతుంటే కునుకు రావడం లేదని బాధితులు చెబుతున్నారు. బీటలు వారిన ఇళ్లలోకి అడుగుపెట్టేందుకు వారు సాహసించలేకపోతున్నారు. పదేపదే చిన్నా పెద్దా ప్రకంపనలు కొనసాగుతూనే ఉన్నాయి. సహాయక శిబిరాల ఏర్పాటుకు సరిపడినన్ని టెంట్లు లేకపోవడంతో ఈ పరిస్థితి నెలకొంది. ప్రాణాలు కోల్పోయిన 157 మందిలో 120 మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. పశ్చిమ నేపాల్‌లోని పర్వత ప్రాంతాలకు చేరుకోవడం ఇబ్బందికరంగా మారినా సహాయక బృందాలు ఆదివారం ఆ ప్రయత్నాలను ముమ్మరం చేశాయి. తీవ్రంగా దెబ్బతిన్న రెండు జిల్లాలకు నాలుగు వేల మంది సైనికుల్ని, సాయుధ పోలీసు దళాలను పంపించారు. శిథిలాల్లో చిక్కుకున్న వారిని కాపాడేందుకు తొలి 72గంటలు కీలకం కావడంతో దానికిఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నట్లు సైనిక ప్రతినిధి బ్రిగేడియర్ కృష్ణ భండారి తెలిపారు. సైనిక హెలికాప్టర్ల ద్వారా ప్రజలకు సాయం అందించేందుకు నేపాల్ హోంశాఖ ప్రయత్నిస్తోంది. సహాయ, పునరావాస చర్యల్లో విదేశీ సాయాన్ని పొందేందుకు తొందరపడడం లేదని నేపాల్ ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఈ విషయంలో తగినంత అనుభవం, సామగ్రి తమకు ఉన్నట్లు వివరించాయి. భూకంపాలను తట్టుకుని నిలిచే గృహనిర్మాణాలను ప్రభావిత ప్రాంతాల్లో యేడాదిలోగా చేపట్టేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని కేబినెట్ సమావేశంలో నిర్ణయించారు.

**రూ. 10 కోట్ల ఔషధాలు, సామగ్రి పంపిన భారత్**

నేపాల్ భూకంప బాధితులను ఆదుకునేందుకు భారత్ తరఫున తొలివిడగా రూ. 10 కోట్ల విలువైన ఔషధాలు, రగ్గులు, టెంట్లు, టార్పాలిన్లు తదితర 11 టన్నుల సహాయక సామగ్రి వాయుసేన రవాణా విమానంలో ఆదివారం కఠ్మాండుకు పంపించినట్లు విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్.జైశంకర్ తెలిపారు.



## గాజాస్ట్రిప్‌పై ఇజ్రాయెల్

# ఐడిఎఫ్ భీకరదాడి

## 450 హమాస్ కేంద్రాలు నేలమట్టం

గాజాస్ట్రిప్, నవంబరు 6: ఇజ్రాయెల్ రక్షణ దళాలు.. గాజాస్ట్రిప్‌పై భీకరదాడులు చేశాయి. గత 24 గంటల్లో మెరుపుదాడితో హమాస్ కేంద్రాలను నేలమట్టం చేశాయి. హమాస్‌కు గాజాలో పట్టు ఉన్న ప్రదేశాలపై ఐడిఎఫ్ లక్షిత దాడులు చేసింది. గాజాస్ట్రిప్‌లోని సుమారు 450 ప్రాంతాలపై ఇజ్రాయెల్ దాడిచేసి ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఇజ్రాయెల్ భీకర దాడి వల్ల అండర్‌గ్రౌండ్ కేంద్రాలన్నీ దెబ్బతిన్నాయి. హమాస్‌కు చెందిన కేంద్రాలపై విస్తృతస్థాయిలో దాడులు కొనసాగిస్తున్నట్లు ఇజ్రాయెల్ మిలిటరీ పేర్కొన్నది. చాలా భీకరంగా దాడులు జరిగినట్లు హమాస్ కూడా ప్రకటించింది. తాజా దాడుల్లో సుమారు 200 మంది వరకు మరణించి ఉంటారని అంచనా వేస్తున్నారు. హమాస్‌కు చెందిన ఫీల్డ్ కమాండర్లు భారీ సంఖ్యలో ప్రాణాలు విడిచి ఉంటారని ఇజ్రాయెల్ పేర్కొన్నది. బెటాలియన్, బ్రిగేడియర్ స్థాయిల్లో ఉన్న కమాండర్లు హతమైనట్లు తెలిపారు. హమాస్ సీనియర్ నేతలే లక్ష్యంగా దాడులు చేసినట్లు ఇజ్రాయెల్ చెప్పింది.

## గాజాపై దాడుల వెనుక అమెరికా

## ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ



టెహ్రాన్, నవంబరు 6: పాలస్తీనాలోని గాజా ప్రాంతంలో ప్రజలపై దాడులకు ఇజ్రాయెల్‌ను అమెరికా ప్రోత్సహిస్తోందని ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ ఆరోపించారు. గాజాపై బాంబు దాడులను తక్షణమే ఆపేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇరాక్ ప్రధాని మహ్మద్ షియా అల్ సుదానీతో భేటీ అనంతరం ఇరువురు నేతలు మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా అమెరికా, ఇజ్రాయెల్‌పై ఇబ్రహీం రైసీ తీవ్ర విమర్శలు చేశారు. పాలస్తీనా ప్రజలపై క్రూరమైన దాడులను ప్రోత్సహిస్తూ ఇజ్రాయెల్‌కు అమెరికా సాయం చేస్తోంది. వీలైనంత త్వరగా గాజాలో బాంబు దాడులు ఆగుతాయని మేం నమ్ముతున్నాం. వెంటనే కాల్పుల విరమణ ప్రకటించి, గాజాలోని ప్రజలకు తక్షణ సాయం అందజేయాలి. అమెరికా, యూరోపియన్ దేశాల మద్దతుతో మానవత్వానికి వ్యతిరేకంగా తీవ్రమైన నేరాలకు పాల్పడుతూ ఇజ్రాయెల్ మారణహోమం సృష్టిస్తోంది అని ఇబ్రహీం రైసీ తీవ్ర విమర్శలు చేశారు. పాలస్తీనా ప్రజలపై క్రూరమైన దాడులను ప్రోత్సహిస్తూ ఇజ్రాయెల్‌కు అమెరికా సాయం చేస్తోంది. వీలైనంత త్వరగా గాజాలో బాంబు దాడులు ఆగుతాయని మేం నమ్ముతున్నాం. వెంటనే కాల్పుల విరమణ ప్రకటించి, గాజాలోని ప్రజలకు తక్షణ సాయం అందచేయాలి. అమెరికా, యూరోపియన్ దేశాల మద్దతుతో మానవత్వానికి వ్యతిరేకంగా తీవ్రమైన నేరాలకు పాల్పడుతూ ఇజ్రాయెల్ మారణహోమం సృష్టిస్తోంది అని ఇబ్రహీం రైసీ ఆరోపించారు. కొద్ది రోజుల క్రితం గాజాలో దాడులు చేస్తోన్న ఇజ్రాయెల్‌ను ఒంటరి చేయాలని ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కో ఆపరేషన్ దేశాలను ఇరాన్ కోరింది. అంతకుముందు పశ్చిమాసియా పర్యటనలో ఉన్న అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్, ఇరాక్ ప్రధానితో బాగ్దాద్‌లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇరాక్, సిరియాలోని అమెరికా దళాలపై జరిగినవి ఇరాక్ ప్రేరేపిత దాడులని బ్లింకెన్ ఆరోపించారు. బ్లింకెన్‌తో భేటీ అనంతరం ఇరాక్ ప్రధాని, ఇరాక్ అధ్యక్షుడితో సమావేశమై గాజాలోని పరిస్థితిపై చర్చించారు.



## బిల్లులపై గవర్నర్లు చర్యలు తీసుకోవాలి

## అనుమతిలో జాప్యంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్య

న్యూఢిల్లీ,నవంబరు 6 : రాష్ట్రాల అసెంబ్లీలు ఆమోదించిన బిల్లుల అంశం తమవద్దకు చేరకముందే గవర్నర్లు తప్పనిసరిగా వాటిపై చర్యలు తీసుకోవాలని సుప్రీం కోర్టు అభిప్రాయపడింది. అసెంబ్లీలో తీర్మానించి పంపినబిల్లులకు ఆమోదం తెలపడంలో గవర్నర్లు ఉద్దేశపూర్వకంగా జాప్యం చేస్తున్నారంటూ కొన్నిరాష్ట్రాలు ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో పంజాబ్ గవర్నర్ తీరుపై అక్కడి ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ విచారణ సమయంలో భారత సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. బిల్లుకు సంబంధించిన అంశం కోర్టుకు రాకముందే గవర్నర్లు నిర్ణయం తీసుకోవాలిన పేర్కొంది. ఈ క్రమంలో గవర్నర్లకు ఆత్మ పరిశీలన కూడా అవసరమని సుప్రీం ధర్మాసనం అభిప్రాయపడింది. గవర్నర్ వద్ద ఉన్న బిల్లుల పెండింగు అంశంపై పంజాబ్ ప్రభుత్వం దాఖలు చేసిన విషయం పిటిషన్‌ను సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం విచారించింది. ఈ అంశం సుప్రీం కోర్టుకు రాకముందే గవర్నర్లు నిర్ణయం తీసుకోవాలి. ఈ విషయం సుప్రీం కోర్టుకు చేరినప్పుడు మాత్రమే చర్యలు తీసుకోవడానికి ముగింపు పలకాలి. గవర్నర్లకు ఆత్మపరిశీలన కూడా అవసరం వారు ప్రజా ప్రతినిధులుకాదనే విషయాన్ని తెలుసుకోవాలి అని సుప్రీం ధర్మాసం అభిప్రాయపడింది. పంజాబ్ గవర్నర్ తరఫున హాజరైన సొసిసిటర్ జనరల్ తుషార్ మెహతా.. బిల్లులపై గవర్నర్ చర్యలు తీసుకున్నట్లు ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు.

ఈ విషయంలో పంజాబ్ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ అనవసరమైందిని అన్నారు. వాదనలువిన్న ధర్మాసనం అసెంబ్లీ ఆమోదించిన బిల్లులకు సంబంధించి పంజాబ్ గవర్నర్ భన్వరీలా‌ల్ పురోహిత్ తీసుకున్నచర్యలపై తాజానివేదిక అందించాలని సొలిసిటర్ జనరల్ ఆదేశించింది. తదుపరి విచారణను నవంబర్ 10కి వాయిదా వేసింది.

## ఖండాంతర క్షిపణిని పరీక్షించిన రష్యా

### అణు జలాంతర్గామి నుంచి ప్రయోగం

మాస్కో, నవంబరు 6: అణు వార్‌హెడ్లను మోసుకెళ్లే సామర్థ్యమున్న ఒక ఖండాంతర క్షిపణిని రష్యా విజయవంతంగా పరీక్షించింది. సరికొత్త అణు జలాంతర్గామి నుంచి ఈ ప్రయోగం జరిగింది. ఉక్రెయిన్ అంశంపై పశ్చిమ దేశాలతో ఉద్రిక్తతలు పెరుగుతున్న తరుణంలో రష్యా ఈ చర్యకు దిగడం గమనార్హం. ఇప్పటికే అణు పరీక్షల నిషేధ ఒప్పందం నుంచి వైదొలుగుతున్నట్లు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రకటించారు. ఈ మేరకు ఒక బిల్లుపై ఇటీవల సంతకం చేశారు. అమెరికాతో సమాన స్థాయిని సాధించడానికి ఇది అవసరమని రష్యా పేర్కొంది. తాజా పరీక్షలో బులావా అనే క్షిపణిని 'ఇంపరేటర్ అలెగ్జాండర్-3' అనే జలాంతర్గామి నుంచి ప్రయోగించారు. ఆ అస్త్రం.. కంచత్కా ప్రాంతంలోని నిర్దేశిత లక్ష్యాన్ని తాకిందని రష్యా రక్షణ శాఖ పేర్కొంది. ఇంపరేటర్ అలెగ్జాండర్-3.. బొరెయ్ తరగతికి చెందిన జలాంతర్గామి. అది 16 బులావా క్షిపణులను మోసుకెళ్లగలదు.

# పశ్చిమాసియాకు అమెరికా అణుజలాంతర్గామి!



వాషింగ్టన్,నవంబరు6 : అమెరికా అత్యంత శక్తివంతమైన అణుశక్తి సబ్‌మెరైన్‌ను పశ్చిమెరైన్‌ను పశ్చిమాసియాలో మొహరించింది. ఈ విషయాన్ని ఆ దేశ సెంట్రల్ కమాండ్ ఓ ట్వీట్‌లో వెల్లడించింది. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం ముదిరే కొద్దీ అమెరికా తన శక్తిమంతమైన ఆయుధ వనరులను పశ్చిమాసియాకు తరలిస్తోంది. ఆ ప్రాంతంలోని దేశాలు ఇజ్రాయెల్‌పై దాడికి దిగకుండా నిలువరించేందుకు ప్రయత్నాలు చేస్తోంది.తాజాగా ఒహియే శ్రేణి అణు జలాంతర్గామిని ఈప్రాంతంలో మోహరించినట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ ట్విటర్‌లో ప్రకటించింది. అమెరికా నౌకదళంలో మొత్తం నాలుగు ఒహియో శ్రేణి జలాంతర్గాములున్నాయి. ఖచ్చితంగా దేనిని అక్కడికితరలించిందో మాత్రం వెల్లడించిలేదు. యూఎస్ఎస్ ఫ్లొరిడా మాత్రం ఈ ప్రాంతంలో విధులు నిర్వహిస్తోంది. ఈ జలాంతర్గాముల్లో కనీసం 154 టోమహాక్ క్షిపణులు ఉంటాయి. ఒక గైడెడ్ మిసైల్ డెస్ట్రాయర్‌లో ఉండే వాటి కంటే ఇవి 50 అదనం అన్నమాట దాదాపు 1000 కిలోల వార్‌హెడ్‌తో ఈ క్షిపణులు దాడి చేయగలవు.

2011 ఆపరేషన్ ఒడిస్సా డాన్‌లో భాగంగా యూఎస్ఎస్ ఫ్లోరిడా జలాంతర్గామి దాదాపు 100 టోమహాక్ క్షిపణులను లిబియాపై ప్రయోగించింది. సాధారణంగా బాలిస్టిక్ మిస్సైల్ సబ్‌మెరైన్ల కదలికలను అమెరికా సైన్యం అత్యంత అరుదుగా మాత్రమే బహిర్గతం చేస్తుంది. తాజాగా సబ్‌మెరైన్ ఫొటోతో సహా సెంట్రల్ కమాండ్ ట్విటర్‌లో పోస్టు చేయడం గమనార్హం. ఇక ఇప్పటికే రెండు అమెరికా విమాన వాహక నౌకలను ఈ ప్రాంతంలో మొహరించింది.

అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకన్ పశ్చిమాసియాలో వివిధ దేశాలకు సుడిగాలి పర్యటనలు జరుపుతున్న సమయంలో ఈ జలాంతర్గామిని పంపడం గమనార్హం. బ్లింకన్ ఆదివారం పాలస్తీనా అధ్యక్షుడు మహమూద్ అబ్బాస్‌తో భేటీ అయ్యారు. శనివారం అరబ్ దేశాల విదేశాంగ మంత్రులతో, పాలస్తీనా సీనియర్ అధికారులతో ఆయన జోర్డాన్ రాజధాని అమ్మన్‌లో సమావేశమైన విషయం తెలిసిందే. కొన్ని నెలల క్రితం దక్షిణ కొరియాకు మద్దతుగా యూఎస్ఎస్ మిచిగాన్‌ను పంపిన విషయం తెలిసిందే. ఓ పక్క ఉత్తర కొరియా కవ్వింపు చర్యలు చేపడుతున్న సమయంలో ఈ చర్యతీసుకుంది.

## ఢిల్లీలో ప్రమాదకరస్థాయిలో వాయు కాలుష్యం

## 13 నుంచి 20 వరకూ సరి-బేసి విధానం



న్యూఢిల్లీ,నవంబరు 6 : దీపావళికి ముందే ఢిల్లీలో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరడంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. దీపావళికి ముందే ఢిల్లీలో వాయుకాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరడంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. నవంబర్ 13 నుంచి 20 వరకూ వాహనాలకు రాకపోకలకు సంబంధించి మళ్లీ సరి-బేసి విధానం అమలు కానుంది. మరోవైపు నిర్మాణ పనులకు బ్రేక్ ఇవ్వడంతో పాటు 10,12 తరగతులు మినహా మిగిలిని తరగతులను నవంబరు 10వరకూ నిలిపివేశారు. ఇక సోమవారం ఉదయం 9గంటలకు వాయు నాణ్యతా సూచి ఉందని సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రకటించింది.అయితే గత మూడు రోజులతో పొల్చితే ఇది కాస్త తగ్గినా ఇంకా ప్రమాదకరస్థాయిలోనే ఉంది. అంతకు ముందు వాయు కాలుష్యంపై ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ఇవాళ ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఢిల్లీ పర్యావరణ శాఖ మంత్రి గోపాల్‌రాయ్‌తో పాటు రవాణాశాఖ,ఢిల్లీ మున్సిపాలిటీ, పోలీస్, ఇతరశాఖలకు చెందిన సీనియర్ అధికారులు హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వం జారీచేసిన స్టేజ్ -4 గ్రేడెడ్ రెస్పాన్స్‌ప్లాన్ (జిఆర్‌ఎపి) లపై చర్చించిన అనంతరం సరిబేసి విధానాన్ని తిరిగి అమలు చేయాలని, స్కూళ్లను ఈ నెల10 వరకూ మూసివేయాలని నిర్ణయించారు. వాయు కాలుష్య నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై ఈ భేటిలో విస్తృతంగా చర్చించారు.

## ఆప్ ఎమ్మెల్యే అరెస్టు

### సభ మధ్యలో నుండి తీసుకెళ్లిన ఇడి

చండీగఢ్, నవంబరు 6: పంజాబ్‌లో అధికార ఆమ్ ఆద్మీ పార్టీ ఎమ్మెల్యే జశ్వంత్‌సింగ్ గజ్జన్‌మజ్రాను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సోమవారం అరెస్టు చేసింది. మలేర్‌కోట్లా జిల్లాలోని అమర్‌గఢ్‌లో ఈ ఉదయం ఆయన ఓ బహిరంగ సభలో ప్రసంగిస్తుండగా అక్కడకు వచ్చిన ఇడి అధికారులు ఆయనను కస్టడీలోకి తీసుకున్నారు. గతేడాది నమోదైన ఓ మనీ లాండరింగ్ కేసులో ఆయనను అరెస్టు చేసినట్లు తెలుస్తోంది. ఈ సాయంత్రం ఆయనను మొహాలీకోర్టులో హాజరుపర్చనున్నట్లు ఇడి వర్గాలు వెల్లడించాయి. లూథియానా లోని బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ గతేడాది జశ్వంత్‌సింగ్‌కు చెందిన ఓ కంపెనీపై ఫిర్యాదు చేసింది. ఈ కంపెనీ తమ బ్యాంకుకు రూ.41 కోట్ల మేర మోసం చేసినట్లు ఆరోపించింది. దీనిపై కేసు నమోదుచేసిన సిబిఐ గతేడాది సెప్టెంబరులో జశ్వంత్ నివాసంతో పాటు ఆయన కుటుంబం నిర్వహించే స్కూలు, ఆఫీసులు, ఓ ఫ్యాక్టరీలో సోదాలు నిర్వహించింది. ఈ తనిఖీల్లో లెక్కల్లో చూపని రూ.16.57 లక్షల నగదు, విదేశీ కరెన్సీ, కొన్ని పత్రాలను స్వాధీనం చేసుకుంది. ఈ సోదాల ఆధారంగా ఇడి కూడా మనీ లాండరింగ్ కేసు నమోదుచేసింది. ఈ కేసులో విచారణ నిమిత్తం ఇటీవల జశ్వంత్‌కు ఇడి నాలుగుసార్లు సమన్లు జారీ చేసింది. అయితే వాటిని ఆయన నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతోతాజాగా ఆయనను అదుపులోకి తీసుకున్నట్లు ఇడి వర్గాలు వెల్లడించాయి. ఈ అరెస్టును ఆమ్ ఆద్మీ పార్టీ అధికార ప్రతినిధి మాల్విందర్ కాంగ్ తీవ్రంగా ఖండించారు.

## అసెంబ్లీ ఎన్నికల్లో నామినేషన్ వేసిన రాజస్థాన్ సిఎం



జైపూర్, నవంబరు 6 : రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ సోమవారంనాడు నామినేషన్ దాఖలు చేశారు. సదర్‌పుర అసెంబ్లీ నియోజక వర్గం నుంచి ఆయన నామినేషన్ వేశారు. గెహ్లాట్ వెంట ఆయన కుమారుడు వైభవ్ గెహ్లాట్ నామినేషన్ కార్యక్రమానికి హాజరయ్యారు.నామినేషన్ వేసే ముందు గెహ్లాట్ తన సోదరి ఆశీస్సులు తీసుకున్నారు. 1998నుంచి సదర్ పర నియోజకవర్గం గెహ్లాట్‌కు కంచుకోటగా ఉంది. 2018 అసెంబ్లీ ఎన్నికలోలన ఈ నియోజవర్గం నుంచి 63 శాతం ఓట్లు ఆయన గెలుచుకున్నారు.ప్రధాన్ సేవక్ (సీఎంగా) తన బాధ్యతలను తాను సక్రమంగా నిర్వర్తించానని, తన అనుభవాన్ని ప్రజాసేవకే వినియోగించానని చెప్పారు. ఇక నిర్ణయం తీసుకోవాల్సింది. ప్రజలేనని గెహ్లాట్‌అన్నారు. రాజస్థాన్‌లోకాంగ్రెస్ హవా కనిపిస్తోందని, తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని ప్రజలు అనుకుంటూన్నరని చెప్పారు. గతంలో రాజస్థాన్ వెనుకబడిన రాష్ట్రంగా ఉండేది. ఇప్పుడు ఆపరిస్థితి మారింది. ఇవాళరాజస్థాన్‌లో ఎయిమ్స్, ఐఐటీలు, ఐఐఎంఎస్‌లు ఇతర యూనివర్సిటీలు రాజస్థాన్‌లో ఉండేవి. ఇప్పుడు 100పైగా కాలేజీలు ఉన్నాయి.

కాంగ్రెస్ సీనియర్ నేత గెహ్లాట్ 2018 నుంచి సీఎంగా ఉన్నారు. తొలుత 1998 నుంచి 2003 వరకూ సీఎంగా పనిచేశారు. తిరిగి 2008 నుంచి 2013 వరకూ సీఎంగా ఉన్నారు. 1999లో సదర్‌పుర నియోజవర్గం ఉపఎన్నికల్లో గెలిచిన ఆయన ఆ తర్వాత కూడా అదే నియోజకవర్గానికి ప్రాతినిధ్య వహిస్తూ వచ్చారు. 2003,2008,2013.2018 లో ఇక్కడి నుంచిప గెలిచారు. 2018 ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి శంభు సింగ్ ఖెటసర్‌పై 45వేల పైచిలుకు ఓట్ల ఆధికనయంతో గెలిచారు. 2018 ఎన్నికల్లో బీజేపీఅభ్యర్థి శంభు సింగ్ ఖెటసర్‌పై 4వేల పైచిలుకు ఓట్ల ఆధికయంతో గెలిచారు. 1985, 1994, 1997లో రాష్ట్ర కాంగ్రెస్ ఛీఫ్‌గా ఆయనఉన్నారు. 1982లో ఇంధికాగాంధీ ప్రభుత్వంలో పరాయటక, పౌరవిమానయాన, క్రీడలశాఖ డిప్యూటీ మినిస్టర్‌గా, రాజీవ్ గాంధీ హాయాంలో టూరిజం సివిల్ ఏవియేషన్ శాఖ సహాయమంతరిగా పివి నరసింహారావు హాయంలోజౌళి శాఖ మంత్రిగా పనిచేశారు.1990,1993 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత 1998లో గెహ్లాట్ నాయకత్వంలో కాంగ్రెస్ భారీ విజయం సాధించింది. కాగా, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో 100సీట్లు గెలుచుకుంది. బిజెపి 73 సీట్లు, బిఎస్పీ 6, ఆర్ఎల్‌డీ ఒకసీటు గెలుచుకోగా, 13 మంది ఇండిపెండెంట్లు విజయం సాధించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన పోటీ కాంగ్రెస్,బీజేపీ మద్యనే ఉంది.

# ఎయిరిండియాకు ఖలిస్థానీ బెదిరింపులు



న్యూఢిల్లీ, నవంబరు 6 : ఎయిరిండియా విమానాలకు ఖలిస్తాన్ నుంచి బెదిరింపులు రావడంతో భారత్ తీవ్రంగా స్పందించింది. ఆవిమానాలకు భద్రత కల్పించాలని కెనాడాను కోరింది. ఖలిస్తానీ ఉగ్రవాది హర్దీప్‌సింగ్ నిజ్జర్ హత్య తర్వాత భారత్ -కెనడా మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తలు కొనసాగుత్నున్న వేళ కీలకపరిణామం చోటుచేసుకుంది. ఎయిర్ ఇండియా ప్రయాణికులను హెచ్చరిస్తూ ఖలిస్తానీ ఉగ్రవాది గుర్‌పత్వంత్ సింగ్ పన్నూచేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారంరేపాయి. దీంతో స్పందించిన భారత్.. ఈ విషయాన్ని కెనడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లింది. ఎయిరిండియా విమానాలకు భద్రత పెంచాలని కోరింది. అసలేం జరిగిందంటే. భారత్‌లోని సిక్కు ప్రజలు జాగ్రత్తగా ఉండాలంటూ ఖలిస్థాన్‌వేర్పాటువాది గుర్‌పత్వంత్ సింగ్ పన్నూ గతవారం ఓ వీడియో విడుదలచేయడం తీవ్ర కలకలం రేపింది. అందులో అతడు ఎయిరిండియా ప్రయాణికులకు తీవ్ర హెచ్చరికలు చేయడం తీవ్ర కలకలం రేపింది. అందులో అతడు ఎయిరిండియా ప్రయాణికులకు తీవ్ర హెచ్చరికలు చేశాడు. నవంబరు 19న ఎయిరిండియా విమానంలో ప్రయాణించే వారికి ప్రమాదం పొంచి వుందని అన్నాడు. భారత్‌లోనిసిక్కులెవరూ ఆరోజున ఎయిరిండియా విమానాల్లో ప్రయాణించొద్దని హెచ్చరించారు. ఆరోజున ప్రపంచవ్యాప్తంగా ఏచోటా ఎయిరిండియా విమానాలను అనుమతించబోమని చెప్పాడు. ఇక ఢిల్లీలోని ఇందిరా గాంధీ ఈ అంతర్జాతీయ విమానాశ్రయం ఆ రోజు మూతపడుతుందని, దాని పేరునూ మార్చేస్తామని వీడియోలో హెచ్చరించాడు. అదే రోజున అహ్మదాబాద్‌లో ప్రపంచ కప్ క్రికెట్ ఫైనల్ మ్యాచ్ జరగనున్నవిషయాన్ని కూడా పన్నూ ప్రస్తావించాడు.

### కెనాడాకు భారత్ అభ్యర్థన

ఫైనల్ మ్యాచ్ జరగనున్నవిషయాన్ని కూడా పన్నూ ప్రస్తావించాడు.ఈ వీడియో తీవ్ర దుమారం రేపడంతో కెనడాలోని భారత హైకమిషనర్ సంజయ్ కుమార్ వర్మ దీనిపై స్పందించారు. 'ఈ హెచ్చరికలను సంబంధిత కెనడా అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. కెనడా -భారత్ మధ్య నడిచే విమానాలకు అదనపు భద్రత కల్పించాలని కోరాం. ఈ విషయమై అధికారులతో చర్చలు జరుపుతూన్నం అని వర్మ ఓ మీడియాతో మాట్లాడుతూ వెల్లడించారు.

ఢిల్లీ నుంచి టొరంటో, వాంకోవర్‌కు ఎయిరిండియా నేరుగా విమానాలు నడుపుతోంది. మరోవైపు కెనడాలో భారత్ దౌత్యవేత్తలకు ప్రమాదం పొంచి ఉందని సంజయ్ వర్మ ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఎయిరిండియా విమానాలకు ఖలిస్థానీ హెచ్చరికలు చేయడం కలకలం రేపుతోంది.ఈ పరిమాణాలతో ఇరుదేశాల మధ్య సంబంధాలు మరింత దిగజారేలా కన్పిస్తున్నాయి. 1985లో ఎయిరిండియా విమానం కనిష్కపై ఉగ్రదాడిజరిగిన విషయం తెలిసిందే. లండన్‌మీదుగా కెనడా నుంచి భారత్‌కు వస్తున్న ఎయిరిండియా విమానం కనిష్క.. ఐరిష్ కోస్ట్ గాల్లో పేలిపోయింది. ఈ ప్రమాదంలో విమానంలో ప్రయాణిస్తున్న329 మంది ప్రాణాలు కోల్పోయారు.

# తిరుమల సమాచారం



## ఆధునిక టెక్నాలజీతో తిరుమలలో మరింత మెరుగ్గా పారిశుద్ధ్యం

### కార్మికులను సన్మానించిన టిటిడి

**తిరుమల,నవంబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకొండపై మరింత మెరుగ్గా పారిశుధ్య నిర్వహణకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగించేందుకు ప్రణాళికలు రూపొం దిస్తున్నట్లు టిటిడి జెఇఒ సదాభార్గవి తెలిపారు. పర్యావరణ పరిరక్షణకోసం తిరుమలలో నిరంతరాయంగా 'శుద్ధి తిరుమల సుందర తిరుమల' కార్యక్రమం నిర్వ హిస్తామన్నారు. తిరుమలతోబాటు తిరుపతి లోని టిటిడి సంస్థల వద్ద మరింత మెరుగ్గా పారిశుధ్య నిర్వహణ ఎలా చేపట్టాలనే విషయంపై నిపుణుల సూచనలు స్వీకరించేందుకు సదస్సు నిర్వహించడం జరిగిందన్నారు. ఇందుకోసం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి నిపుణులు విచ్చేశారు. 'శుద్ధి తిరుమల సుందర తిరుమల' కార్యక్రమంపై తిరుపతి శ్వేతభవనంలో సోమవారం ఒకరోజు సదస్సు జరిగింది. ఈ సందర్భంగా జెఇఒ సదాభార్గవి మాట్లాడుతూ పుణ్యక్షేత్రం తిరుమలకు ప్రతిరోజూ లక్షలాదిమంది భక్తులు వస్తున్నారని, ఇందుకోసం స్వచ్ఛతిరుమలను మరింతగా తీర్చిదిద్దేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగించనున్నామన్నారు. మెరుగ్గా పారిశుధ్యం నిర్వహించడంలో కార్మికులు పూర్తిస్థాయిలో బాధ్యతగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. ఈ సందర్భంగా విధులు అంకితభావంతో నిర్వహించిన 12మంది కార్మికులను జెఇఒ సదాభార్గవి సన్మానించి, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక వేత్త జొన్నలగడ్డ శ్రీరామమూర్తి, స్వచ్ఛ ఆంధ్రకార్పొరేషన్ సలహాదారుడు డాక్టర్ జయప్రకాష్ సాయి,గ్రేటర్‌విశాఖ కార్పొరేషన్ అదనపు మున్సిపల్ కమిషనర్ డాక్టర్ వి.సన్యాసిరావు, రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ జెఎస్ఆర్ అన్నమయ్య, సింగపూర్ ప్లానెట్‌వైజ్ సంస్థ వ్యవస్థాపకుడు కె.అనిల్‌కుమార్, తిరుపతి నగరపాలక సంస్థ సూపరింటెండెంట్ పి.రవి,టిటిడి ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, ఆరోగ్యఅధికారిణి డాక్టర్ శ్రీదేవి, శ్వేత డైరెక్టర్ ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

## 19న మలయప్ప ఉత్సవర్లకు పుష్పయాగం, ఆర్జిత సేవలు రద్దు



**తిరుమల, నవంబర్ 6ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఉత్సవ మూర్తులు శ్రీదేవిభూదేవి సమేత మయలప్పస్వామికి ఈనెల 19వతేదీ ఆదివారం మధ్యాహ్నం పుష్పయాగ మహోత్సవం జరగనుంది. ఇందుకు 18వతేదీ శనివారం రాత్రి అంకురార్పణ నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాలు అనంతరం దేవ దేవుడు శ్రీనివాసుడి ఉత్సవమూర్తులకు పుష్పయాగం నిర్వహించడం ఆనవాయితీ. 19వతేదీ ఉదయం ఆలయంలో మూలవిరాట్టుకు రెండవ అర్చన,రెండవ గంట,నైవేద్యం అనంతరం ఉత్సవర్లను సంపంగి ప్రదక్షిణలోని కల్యాణోత్సవ మండ పంకు వేంచేపు చేసి అక్కడ పాలు,పెరుగు, తేనె, చందనం, కొబ్బరిజలం,పసుపు తదితర సుగంధద్రవ్యాలతో స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు. మధ్యాహ్నం 1గంట నుండి సాయంత్రం 5 గంటలవరకు పలు రకాల సువాసనల పుష్పాలు, పత్రాలతో వేడుకగా శాస్త్రోక్తంగా పుష్పయాగం నిర్వహిస్తారు. సాయంత్రం సహస్రదీపాలంకార సేవ అనంతరం స్వామి వారు ఆలయ మాఢవీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షిస్తారు. 19వతేదీ ఆలయంలో జరిగే కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం రద్దయ్యాయి.

## శ్రీవారి ఆశీస్సులందుకున్నా

### ఎమ్మెల్యే వెంకటరోశయ్య



**తిరుమల,నవంబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలస్వామిని దర్శించుకుంటే మనసు ఆనందంగా ఉంటుందని ఎమ్మెల్యే కిలారి వెంకటరోశయ్య విశ్వాసం వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో స్వామివారిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ప్రజలందరికీ మంచిజరగాలి



### సీనియర్ ఐఎఎస్ అధికారి శ్రీనివాసరాజు

**తిరుమల,నవంబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి కరుణాకటాక్షాలతో ప్రజలందరికీ మంచి జరగాలని, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని స్వామివారిని వేడుకున్నట్లు సీనియర్ ఐఎఎస్ అధికారి కెఎస్‌శ్రీనివాసరాజు తెలిపారు. సోమవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆయన ఆలయంలోనికి చేరుకుని వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తిరుమలలో జోరువాన

### జలమయమైన కాటేజీ ప్రాంతాలు

**తిరుమల,నవంబర్ 6 ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో అల్పపీడనం, ఈశాన్యరుతు పవనాలు తోడవడంతో సోమవారం మధ్యాహ్నం తిరుమలలో జోరువర్షం కురిసింది. గత రెండురోజులుగా అడపాదడపా వర్షం కురుస్తోంది. సోమవారం ఉదయం నుండి వాతావరణంలో మార్పుతో చల్లటిగాలులు వీచాయి. మధ్యాహ్నం జోరువానకు రవడంతో భక్తులు ఎక్కడికక్కడే ఆగిపోయారు. కురిసిన భారీ వర్షానికి ఆలయం ప్రాంతం, పరిసరాలు జలమయంగా మారాయి. వర్షం కురుస్తుండటంతో వాతావరణంలో మార్పు వచ్చి చలిగాలులు వీస్తున్నాయి. తిరుమల కొండలను పొగమంచు కప్పేసింది. సాయంత్రం నుండి పూర్తిగా మంచుతో తిరుమలను కప్పేయడంతో వాహనాలు,భక్తులు దగ్గరగా వస్తేగానీ కనిపించేపరిస్థితి లేదు. చలివిపరీతంగా వుంది. ఆలయం వెలుపలకు వచ్చిన భక్తులు వానలో తడుస్తూనే గదులకు చేరుకోవాల్సి వచ్చింది. చిన్నపిల్లలు, వృద్ధులు గదుల నుండి బయటకు రావాలంటే ఇబ్బందులు పడుతున్నారు.



# ముఖం చాటేసిన వరుణుడు, రైతు కంట కన్నీరు

## చెరువులన్నీ ఖాళీ: వ్యవసాయం ప్రశ్నార్థకం



తొట్టంబేడు మండలంలో ఖాళీగా దర్శనమిస్తున్న గుండేలిగుంట చెరువు

**శ్రీకాళహస్తి,నవంబర్ 6 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తి ఇరిగేషన్ శాఖ పరిధిలోని చెరువులన్నీ ఖాళీగా దర్శనమిస్తున్నాయి. ఈ ఏడాది వరుణుడు ముఖం చాటేశాడు. సాధారణంగా అక్టోబర్ నెలలో 230 మి.మీల వర్షపాతం కురవాల్సి ఉండగా ఈ ఏడాది 16 మి.మీలు మాత్రమే వర్షం కురిసింది. కాగా నవంబర్ సాధారణ సగటు వర్షపాతం 332 మి.మీలు కాగా ఇప్పటి వరకు కేవలం 18.5మి.మీలుమాత్రమే నమోదైంది. ఇక్కడి వాతావరణ పరిస్థితి దృష్ట్యా అక్టోబర్‌లో కురిసే వర్షాలతో నేల బాగా తడిసి కాలువలు పారి నవంబర్ మాసంలో కురిసే వర్షాలతో చెరువులు నిండేది.అయితే ఈ ఏడాది ఆది నుంచి వర్షం కురవటం లేదు.

**తుఫానులు కూడా ఆదుకోలేదు:** గత దశాబ్దంగా ఈ ప్రాంతాల్లో ఈశాన్య రుతుపవనాల వల్ల వర్షాలు కురవటం లేదు. బంగాళాఖాతంలో ఏర్పడే అల్ప పీడనాలు, తుఫాన్లతో మాత్రమే వర్షాలు కురిసి చెరువులు నిండి పంటలు పండి గాదులు నిండుతున్నాయి. అయితే ఈ ఏడాది రుతుపవనాలే కాదు తుఫాన్లు కూడా ముఖం చాటేశాయి. దాంతో ఈ ఏడాది ఈ ప్రాంతంలో వ్యవసాయం ఎత్తుభారంగామారింది. ఇప్పటికే బియ్యం ధరలకు రెక్కలొచ్చాయి. ఈ ప్రాంతల్లో ఇడ్లి,దోసెలకు వాడే బుడ్డొడ్లు బియ్యం ఇప్పటికే మార్కెట్లో 38 నుంచి రూ.42వరకు పలుకుతుంది. ఈ ధరలు కిలో రూ 28 ఉండేది ఒక్క నెలలో కిలోపై 14 రూపాయలు పెరిగింది.

**ఖాళీగా దర్శమిస్తున్న 917చెరువులు:** శ్రీకాళహస్తి ఇరిగేషన్ సబ్‌డివిజన్‌లో 917 చెరువు లున్నాయి.ఈ సబ్‌డివిజన్ పరిధిలో 11మండలాలు ఉన్నాయి. మూడు మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులు కాళంగి,ఆరణియార్, స్వర్ణముః ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో చెరువులు ప్రాజెక్టుల పరిధిలో 1.06లక్షల ఎకరాల వ్యవసాయం సాగుతుంది. ఒక సీజన్‌లో పంట సాగు చేయటానికి కనీసం 20 టిఎంసిల నీరు అవసరం. ప్రస్తుతం చెరువుల్లో పరిస్థితి పరిశీలిస్తే చెరువులన్నీ ఖాళీగా దర్శనమిస్తున్నాయని ఇరిగేషన్ ఇఇ మదనగోపాల్ తెలిపారు. అయితే ప్రస్తుతం తెలుగుగంగ పరివాహక ప్రాంతంలోని సుమారు 30 చెరువుల్లో తప్ప మిగిలిన చెరువుల్లో కేవలం 25శాతం నీరుమాత్రమే ఉన్నట్లు ఇరిగేషన్ అధికారులు చెబుతున్నారు. దాంతో శ్రీకాళహస్తి, సత్యవేడు, కెవిబిపురం, తొట్టంబేడు,ఏర్పేడు మండలాల్లోని చెరువులు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. మరి ఈ ఏడాది వ్యవసాయం సాగేదెట్లా? అని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. అయితే బావులు, బోర్ల కింద వ్యవసాయం తప్ప చెరువుల కింద వ్యవసాయం ప్రశ్నార్థకంగా మారింది.

# పేదల సంక్షేమమే వైఎస్సార్సీ ధ్యేయం

### టిడిపి మాయమాటలను నమ్మి మోసపోవద్దు

### రానున్న ఎన్నికల్లో కెపి నాగార్జునరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి

### మేధావుల సభలో రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి



సోమవారం మార్కాపురంలో జరిగిన మేధావుల సభలో మాట్లాడుతున్న విజసాయిరెడ్డి

**ఒంగోలు, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజా సంక్షేమమే వైకాపా ప్రభుత్వం ధ్యేయంగా పనిచేస్తుందని, ప్రతి ఒక్కరూ అండగా నిలిచి రానున్న ఎన్నికల్లో ఆదరించేలా మేధావులు తమ వంతు కృషి చేయాలని కోరారు. మార్కాపురం పట్టణంలోని జార్జి ఫామ్స్ కళాశాలలో సామాజిక సాధికార బస్సు యాత్రలో భాగంగా మార్కాపురంలోని డాక్టర్ శామ్యూల్ జార్జి ఫామ్స్ కళాశాలలో సోమవారం జరిగిన మేధావుల సభలో విజయ సాయిరెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ప్రజా సంకల్ప యాత్రలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని జగన్‌మోహన్‌రెడ్డి నెరవేర్చడం జరిగిందని, మరింత ఆదరించి మళ్లీ అధికారం చేపట్టేలా ప్రతిఒక్కరూ ఆలోచన చేయాలన్నారు. టీడీపీ మాయమాటలు నమ్మవద్దని, పచ్చ పత్రికల విష ప్రచారాలకు, టీడీపీ మాయ మాటలు నమ్మవద్దని హితవు పలికారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మరో సారి కేపీ నాగార్జునరెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే సీటు ఎవరికి వస్తుందోనన్న మీమాంసకు విజయ సాయిరెడ్డి తెరదించారు. రాష్ట్రంలో ఎన్నో సం క్షేమ పథకాలను అమలు చేసి దేశానికే ఆద ర్శంగా నిలివడం జరిగిందన్నారు. సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజల వద్దకే పాలన తీసుకొచ్చినఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాలకు పెద్దపీట వేస్తూ వారి ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచేలా నాలుగున్నరేళ్లుగా సీఎం ఎంతో కృషి చేశారన్నారు. అనంతరం మార్కాపురం పట్టణంలో విజయసాయిరెడ్డి నేతృత్వంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, మున్సిపల్ చైర్మన్ ఆధ్వర్యంలో సాగిన భారీ ర్యాలీకి అనూహ్యస్పందన లభించింది. అనంతరం గడియారస్తంభం వద్ద జరిగిన సభలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వక్తలు ప్రజలకు తెలియజేశారు.

## అందుబాటులోకి మునుమాక- సాతులూరు రెండో రైల్వేలైన్

### రాయలసీమ జిల్లాల నుంచి విజయవాడ,విశాఖ, కోల్‌కత్తా వైపు మరిన్ని రైళ్లకు అవకాశం

**విజయవాడ,నవంబరు1, ప్రభాతవార్తప్రతినిధి:** పల్నాడు జిల్లా మునుమాక నుంచి నరసరావుపేట మీదుగా సాతులూరు వరకు 16.6 కిలో మీటర్లు రైల్వేలైను అందుబాటులోకి వచ్చింది.విజయవాడ డివిజన్ రైల్వే అధికారులు ఈ విషయాన్ని వెల్లడించారు.గుంటూరు- గుంతకల్లు మధ్య రెండో రైల్వే లైన్ నిర్మాణం,విద్యుదీకరణలో భాగంగా పల్నాడు జిల్లాలోని మునుమాక నుంచి నరసరావుపేట మీదుగా సాతులూరు వరకు 16.6కిలో మీటర్లు లైన్ రైల్వే శాఖ పూర్తి చేసి అందుబాటులోకి తెచ్చింది.గుంటూరు నుంచి ప్రకాశం జిల్లాలోని జగ్గంబొట్ల కృష్ణాపురం వరకు 176 కిలో మీటర్లు రెండోలైన్,విద్యుదీకరణ పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చింది.గుంటూరు - గుంతకల్లు మధ్య 401 కిమీటర్లు మేర రెండో లైన్ నిర్మాణం,విద్యుదీకరణ ప్రాజెక్ట్ 2016-17లో మంజూరైంది.ఇప్పటి వరకు నల్లపాడు- సాతులూరు మధ్య 32 కిలో మీటరు,మునుమాక-జగ్గంబొట్ల కృష్ణాపురం మధ్య 122కిమీటర్లు ,బేతంచెర్ల- మల్కాపురం మధ్య కిలోమీటరు,



డోన్-గుంతకల్లు మధ్య 68 కి,మీటర్లు కలిపి 245 పూర్తయింది.ఇక ఇప్పుడు మునుమాక- సాతులూరు మధ్య రెండో లైను పూర్తి అయింది.దీంతో మొత్తం 261.6 కిమీటర్లు అందుబాటులో వచ్చిందని దక్షిణ మధ్య రైల్వే అధికారులు వివరించారు.ఈ మార్గంలో రైళ్ళ వేగాన్ని పెంచేందుకు కొత్త రైలు నడిపేందుకు రాయలసీమ జిల్లాల నుంచి విజయవాడ,విశాఖ,కోల్‌కత్తా వైపు మరిన్ని రైళ్ళు నడిపేందుకు అవకాశం ఏర్పడింది.

# వెనుకబడిన వర్గాల వారికి ప్రాధాన్యతే వైఎస్సార్సీ లక్ష్యం

### బిసి, ఎస్టీ, ఎస్సీ, మైనార్టీలకు సామాజిక సాధికారత కోసం బస్సుయాత్ర



సోమవారం కాకినాడలో సామాజిక సాధికార యాత్ర వివరాలను తెలియజేస్తున్న మంత్రులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పేద బడుగు బలహీన వెనుకబడిన వర్గాల వారికి ప్రాధాన్యత ఇవ్వడమే వైసిపి పార్టీ లక్ష్యం అని, అర్హులైన ప్రతీ ఒక్కరికీ కులం, మతం, ప్రాంతం చూడకుండా సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వం పనిచేస్తుందని డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు, మంత్రులు పినిపే విశ్వరూప్, చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ పేర్కొన్నారు. 2024లో జగన్ అవసరం ఉందని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు తెలియజేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా సామాజిక సాధికార బస్సు యాత్రను రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్లో నిర్వహిస్తున్నట్లు వారు చెప్పారు. సామాజిక సాధికార బస్సు యాత్ర సభ కాకినాడ రూరల్లోని సర్పవరం సెంటర్లో సోమవారం సాయంత్రం జరుగుతోందని అందుకు సంబంధించి వీరు సభ విషయాలను కాకినాడలోని ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో వివరించారు. ఈ సందర్భంగా ముత్యాలనాయుడు, విశ్వరూప్, వేణులు మాట్లాడుతూ కులం, మతం వంటివి చూడకుండా పథకాలు అందించడం లక్ష్యంగా రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగుతుందన్నారు. చేసిన కార్యక్రమాలు వివరించి జగన్ పాలన తిరిగి అవసరమంటూ ఈ బస్సు యాత్రలో ప్రజలకు వివరిస్తున్నట్లు తెలిపారు. గతంలో టిడిపి ప్రభుత్వం చంద్రబాబు హయాంలో కులమంటే చంద్రబాబు కులం వారిని గుర్తించడమేనని ప్రస్తుత సీఎం జగన్ వెనుకబడిన వారికి అధిక ప్రాధాన్యత ఇచ్చి మంత్రులుగా ఉన్నత స్థానాలకు తీసుకు రావడం లక్ష్యంగా ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. అర్హులకు అందిన పథకాలు వివరించడం గత ప్రభుత్వంలో జరిగిన అన్యాయాన్ని ప్రస్తుతం బడుగులకు జరుగుతున్న న్యాయాన్ని వివరించేందుకు ఈ యాత్రను చేస్తున్నట్లు తెలిపారు. ఖాళీ అయిన రాజ్యసభ స్థానాలను నలుగురు బీసీలతో భర్తీ చేసి వెనుకబడిన వర్గాలలో ఎనలేని బంధాన్ని సీఎం జగన్ వేసుకున్నారన్నారు. చంద్రబాబు హయాంలో మత్స్యకారులను, నాయి బ్రాహ్మణులను, ఎస్సీలను కించపరిచారని చెప్పారు. ప్రస్తుత సీఎంజగన్ హయాంలో ఇటువంటి వర్గాల వారికి అధిక ప్రాధాన్యత ఇచ్చి ఉన్నత స్థానాలను కట్టబెడుతున్నట్లు తెలిపారు. సామాజిక సాధికార సభను విజయవంతం చేయాలని ముత్యాల నాయుడు, విశ్వరూప్, వేణులు కోరారు. అనంతరం ఆంధ్రప్రదేశ్‌కి జగన్ ఎందుకు కావాలంటే అనే బుక్లెట్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఎంపిలుగా వంగా గీత, మోపిదేవి వెంకటరమణ, ఎమ్మెల్సీలు కుడుపూడి సూర్యనారాయణ, కర్రి పద్మశ్రీ, ఎమ్మెల్యేలు కురసాల కన్నబాబు, పెండెం దొరబాబు, పర్వత పూర్ణచంద్ర ప్రసాద్,రాష్ట్రహౌసింగ్‌కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు,జిల్లాపరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు,కాకినాడ వ్యవసాయమార్కెట్ కమిటీ చైర్మన్ గీసాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పురందేశ్వరిది క్రిమినల్ స్వభావం

### కేసులు త్వరితగతిన పరిష్కారానికి సంస్కరణలు తేవాలి

### రాష్ట్రంలో అనైతిక రాజకీయ పొత్తులు: ఎంపీ విజయసాయి రెడ్డి

**విశాఖపట్నం, నవంబరు 6, ప్రభాతవార్త ప్రతినిధి** పురందేశ్వరి కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకి రాష్ట్ర అధ్యక్షురాలుగా కొనసాగుతున్నారని, దేశ వ్యాప్తంగా కోట్ల సంఖ్యలో పేరుకుపోయిన కేసులు త్వరిగతిన పరిష్కారమయ్యేలా సంస్కరణలు తీసుకువచ్చే ప్రయత్నం చేయాలని, అలా కాకుండా బెయిల్ రద్దు చేయమని కోరడం వెనుక ఆమె క్రిమినల్‌మైండ్ అర్థం చేసుకోవచ్చని రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. ఈమేరకు ఆయన సోమవారం సోషల్ మీడియా వేదికగా పలు అంశాలను ప్రస్తావించారు.పురందేశ్వరి స్వభావం, ఆలోచనల్లో ఏదో పొరపాటు ఉందని తెలుస్తోందన్నారు. కోర్టు కేసులేమీ ఆస్తికాదని, వాటిని ఎవ్వరూ తమ వద్ద ఉంచుకోవాలని కోరుకోరని, సాధ్యమైనంత తొందరగా వాటి నుంచి బయటపడాలని కోరుకుంటారన్నారు. పురందేశ్వరి అధికార పార్టీలో కీలక స్థానంలో ఉన్నందుకు కేసులు సత్వర పరిష్కారానికై సంస్కరణలు తీసుకువచ్చే బాధ్యత తీసుకోవాలని కోరారు. అది ఆమె చేతుల్లోనే ఉందని, ఆమె ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీ చేతుల్లోనే ఉందన్నారు. బెయిల్ రద్దు చేయమనడంలో ఎంతమాత్రం అర్థం లేదన్నారు. నమ్మకద్రోహం అనేది పురందేశ్వరీ వ్యక్తిత్వంలోనే ఉందని ఆయన ఆరోపించారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఇటు సంక్షేమంలో అటు అభివృద్ధిలో దేశంలోనే అగ్రగామిగా దూసుకుపోతుందన్నారు. రాష్ట్రంలో నైతిక విలువలులేని రాజకీయ పొత్తులు నడుస్తున్నాయని ఆయన విమర్శించారు. తెలంగాణలో ఒకరకంగా,ఆంధ్రాలో మరో రకంగా రాజకీయ పొత్తులు ఉంటున్నాయని, ఎవరికీ అర్థంకాని రీతిలో ఉన్నాయని ఆయన తెలిపారు. అయితే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎవ్వరితోనూ పొత్తు పెట్టుకోదని, భవిష్యత్తులో కూడా పొత్తు పెట్టుకోదని చెప్పారు.

## రోడ్డెక్కి సవాల్ విసురుతున్న మొసలి:చల్లబడిపోతున్న అధికారులు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 6, ప్రభాతవార్త:** దమ్ముంటే నన్ను పట్టుకోండటూ మొసలి సవాలు విసురుతోంది. తాను చల్లపల్లి ప్రధాన పంట కాలువలోనే ఉన్నానంటూ రోడ్డెక్కి మరీ నిరూపించింది. జబ్బలు చరిచే ఇరిగేషన్, అటవీశాఖ అధికారులు మాత్రం మొసలి సవాల్‌ను స్వీకరించలేక చల్లబడిపోతున్నారు. మొసలి కనిపించిందని ఎవరైనా చెబితే మాత్రం అక్కడకు చేరుకుని మాటలను తూటాల్లా పేలుస్తున్నారే తప్ప మొసలిని బంధించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడంలేదు. దాంతో ఈ మొసలి ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. అక్టోబర్ 8వ తేదీన అమలాపురం రూరల్ మండలం నడిపూడి లాకుల సమీపంలో మొసలి సంచరిస్తుందంటూ అధికారులు ప్రకటన విడుదల చేశారు. మరల ఎర్ర వంతెన చల్లపల్లి ప్రధాన పంట కాలువలో చక్కర్లు కొడుతుందంటూ ప్రచారం జరగడంతో ఇరిగేషన్, అటవీశాఖ అధికారులు మొక్కుబడిగా అక్కడ వలకట్టారు. దాంతో ఆ మొసలి మరింతగా రెచ్చిపోయింది. హద్దులు దాటింది. సమనస లాకులు వద్ద రోడ్డెక్కి మరీ హల్ చల్ చేసింది. ఆ సమయంలో ఈ మొసలిని చూసిన బడుగు అర్జున్‌కుమార్, గాలి సుబ్రహ్మణ్యంలు వెంటనే స్పందించారు. 100కు కాల్ చేసి సమాచారం అందించారు. పోలీసులు అక్కడకు చేరుకునే సరికి ఆ మొసలి కాస్త మరల కాలువలోకి జారుకుంది. దాంతో మేల్కొన్న ఇరిగేషన్, అటవీశాఖ అధికారులు మరోసారి సమనస లాకుల వద్దకు చేరుకున్నారు. అప్పటికే వందలాది మంది జనం అక్కడ గుమ్మిగూడారు. మొసలిని బంధించేందుకు ఒక బోన్‌ను తీసుకువచ్చారు. నీటి ప్రవాహాన్ని తగ్గించే ఏర్పాట్లు చేపట్టారు. ఇంతలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ సమీపంలో మొసలి సంచరిస్తుందంటూ సమాచారం అందడంతో అక్కడ కాలువలో బోన్ ఏర్పాటు చేశారు. ఒక కాలువలోని మొసలినే ఈ అధికారులు పట్టుకోకపోతే ఇక ప్రజల ప్రాణాలను ఏమీ కాపాడతారంటూ అక్కడకు వచ్చిన ప్రతీ ఒక్కరూ సెటైర్లు వేశారు.

## మృత్యుంజయునికి ప్రత్యేకాలంకారాలు

**శ్రీకాళహస్తి,నవంబర్ 6 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుంజయస్వామికి సోమవారంప్రత్యేకాభిషేకాలు,అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో ప్రతి రోజూ ఏదో ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సోమవారం శివయ్యకు ప్రీతిపాత్రమైన రోజు కాబట్టి షోడషాభిషేకాలు నిర్వహించారు. స్వామికి పాలు, పంచామృతం, చందనం, విభూది, పర్చకర్పూరంతో అబిషేకాలు నిర్వహించారు.ఈ అభిషేకాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. అనంతరం పలు రకాల సుగంధ పరిమళపుష్పాలు,గజమాలలు, వెండి నాగాభరణలతో శోభాయమానంగా అలంకరించి ధూప,దీపనైవేద్యాలను మహా మంగళ హారతులిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

**రికార్డు స్థాయంలో పూజలు: అభిషేకాలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో సోమవారం రికార్డు స్థాయిలో పూజలు,అభిషేకాలు జరిగాయి. సుమారు 25వేల మందికి పైగా భక్తులు దర్శనం చేసుకున్నారు. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయ ఇఒ సాగర్‌బాబు, పర్యవేక్షించారు. సోమవారం కావటంతో స్వామి అమ్మవార్ల అభిషేకాలకు 179మందిని అనుమతిం చారు.దాంతో అభిషేకాన్ని రన్నింగ్ దర్శనం చేసుకున్నారు. మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 67 జరిగాయి. శనీశ్వరాభిషేకాలు 2 జరిగినట్లు తెలిపారు.అర్చనలు 117, గోపూజలు 45 కాగా రాహుకేతుదోష నివారణ పూజలు 4029 జరిగినట్లు తెలిపారు. కాగా కట్టడి చేయటంతో ప్రత్యేక దర్శన టిక్కెట్లు 1717 మంది కొనుగోలు చేసి దర్శించుకున్నారు.



# సుపరిపాలన, సామాజికన్యాయం జగనన్న లక్ష్యం: మంత్రి ధర్మాన

## బాబు ఏనాడైనా వెనుకబడిన వర్గాలకు మేలు చేసాడా?:మంత్రి అప్పలరాజు, ఢిల్లీకి వెళ్లి ముఖంచాటేసిన నువ్వు జగన్‌కి భయం రుచిచూపిస్తావా?: ఎంపి నందిగాం సురేశ్



సోమవారం గాజువాకలో జరిగిన సామాజిక సాధికార బస్సుయాత్రకు హాజరైన అశేష జనసందోహం

**గాజువాక నవంబర్6,ప్రభాతవార్త:**వైయస్ఆర్ సిపీ చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర గాజువాకలో అశేష జనసందోహం మధ్య ఉత్సహంగా సాగింది. బస్సుయాత్రలో వచ్చిన నేతలు ఉత్తేజంతో నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. ముందుగా మిందిలో నూతనంగా నిర్మించిన ఆరోగ్యకేంద్రాన్ని మంత్రి గుడివాడ అమర్‌నాథ్, వైసీపీ ఉత్తరాంధ్ర జిల్లాల కో ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి ప్రారంభించారు. అనంతరం గాజువాక కూడలిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు, ఐటిశాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, మత్యశాఖమంత్రి సీదిరి అప్పలరాజు, ఎం.పీ నందిగాం సురేష్ , మైనార్టీ సెల్ నాయకులు షేక్ ఖాదర్ భాషా హజరయ్యారు. ఈ సందర్భంగా వారు మంత్రి ధర్మాన ప్రసాద్ మాట్లాడుతూ సుపరిపాలన, సామాజిక న్యాయం అదే జగనన్న లక్ష్యం అని అన్నారు. 70ఏళ్ళలో మూడు రాజధానులు తిరిగామని మద్రాస్, కర్నూలు, హైదరాబాద్ లలో తిప్పారని గుర్తుచేసారు. వలస వచ్చిన టిడిపి నేతలే విశాఖ రాజధానిని వ్యతిరేకిస్తున్నారని అన్నారు. అమరావతి ధనవంతుల రాజధాని అని ప్రజలది కాదని అన్నారు. విశాఖను పరిపాలనా రాజధాని చేయాలన్న జగన్ నిర్ణయం సరైందని అన్నారు. రాష్ట్రమత్యశాఖమంత్రి సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ మత్సకారుడు పార్లమెంట్‌లో అడుగుపెట్టాడంటే అందుకు కారణం సి.యం. జగన్ అని అన్నారు. ఎస్సిఎస్టీ, బిసీ, మైనార్టీలకు ఆర్థిక రాజకీయ సామాజిక భరోసాను సి.యం.వైయస్‌జగన్ కల్పించారని అన్నారు. బడుగు బలహీనవర్గాల వారికి చంద్రబాబు ఏనాడైన మేలు చేసారా అని విమర్శించారు. బాబు చేసింది శూన్యం అని అన్నారు.జనసైనికుల కష్టాన్ని చంద్రబాబుకు పవన్ తాకట్టు పెట్టేస్తున్నాడని అన్నారు. ఎంపి నందిగాం సురేష్ మాట్లాడుతూ ఢిల్లీకి వెళ్లీ ముఖం చాటేసిన నువ్వు జగన్‌కి భయం సూపిస్తావా అని లోకేష్ ఉద్దేశించి మాట్లాడారు. ఇచ్చిన హామీలను నెరవేర్చని చంద్రబాబును ప్రజలు నమ్మే పరిస్థితితి లేదని అన్నారు. ప్రజా సంకల్ప యాత్రలో జగన్ ఇచ్చిన హామీలు 98శాతం నెరవేర్చారని అన్నారు. 2014లో చంద్రబాబును నమ్మెద్దు అన్న పవన్ ఇప్పుడు చంద్రబాబు సంకనాకుతున్నాడని ఎద్దేవ చేసారు. పవన్ లోకేష్, చంద్రబాబు, పురందేశ్వరిలు రాష్ట్రానికి పట్టిన శని అని అన్నారు. సోనియాలాంటి వ్యక్తిలను వ్యతిరేకించాలన్నా, ప్రజలను ప్రేమించాలన్నా అది వైయస్ కుటుంబానికే చెల్లుతుందని అన్నారు. మేయర్ హరి వెంకట కుమారి మాట్లాడుతూ బీసీ మహిళకు మేయర్ పదవి, మైనార్టీ మహిళలకు కీలక పదవులు ఇచ్చి సామాజిక సాధికారత సాధించిన ఘనత ఒక్క సి.యం.జగన్ కే దక్కుతుందని అన్నారు. గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ భావి తరాల భవిష్యత్‌కు మళ్ళీ సి.యం. జగనే అవ్వవలసిన అవసరం ఎంతైన ఉందని అన్నారు. దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న గాజువాక హౌస్‌కమిటీ సమస్యను సి.యం. జగన్ త్వరితగతిన పరిష్కరించారని అన్నారు. గడపగడపకు కార్యక్రమంలో ప్రజల నుంచి అనూహ్య స్పందన, అపూర్వ స్వాగతం లభించింది అంటే అది సి.యం. జగన్ సుపరిపాలనే అని అన్నారు. సి.యం. జగన్‌ను 30ఏళ్ళు పాటు ముఖ్యమంత్రిని చేసుకుంటే మన భవిష్యత్తుతరాల భవిత బాగుంటుందని అన్నారు. రానున్న ఎన్నికలలో సి.యం.గా జగన్ గెలుపించుకోవాలని అందుకు వైకాపా శ్రేణులు సైనికులులా కష్టబడాలని అన్నారు.

గాజువాక వైకాపా ఇంచార్జ్ తిప్పలదేవన్‌రెడ్డి ఆధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు అవంతిశ్రీనివాసరావు, వాసుపల్లి గణేష్‌కుమార్, ఎమ్మెల్సీ జూపూడి ప్రభాకర్, వరుదకళ్యాణి, వంశీకృష్ణ యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు చింతలపూడి వెంకట్రామయ్య, తిప్పల గురుమూర్తిరెడ్డి, వార్డు కార్పోరేటర్లు, రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్‌లు, డైరెక్టర్లు నాయకులు, కార్తకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



సోమవారం పద్మావతి అతిథిగృహంలో మీడియాతో మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం నారాయణస్వామి

# జర్నలిస్టులంటే జగనన్నకు ప్రత్యేక అభిమానం

## ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి

**తిరుపతిరూరల్, నవంబర్ 6 ప్రభాతవార్త:** ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటున్న జర్నలిస్టులంటే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ప్రత్యేక అభిమానం అని ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి అన్నారు. సోమవారం పద్మావతి అతిథి గృహంలో ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని తీర్మానించినట్లు తెలిపారు. సమాజంలో అందరికి లాగే జర్నలిస్టులు ఇళ్ల నిర్మించుకునే హుందాగా ఉండే అవకాశాన్ని కల్పించారని తెలిపారు. ఏలాంటి తారతమ్యం లేకుండా జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలను సంక్రాంతి కల్లా పూర్తి చేస్తారని తెలిపారు. జర్నలిస్టులకు కేటాయించిన స్థలానికి 60శాతం ప్రభుత్వం, 40శాతం జర్నలిస్టులు నగదు చెల్లించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కేటాయించిన స్థలానికి బ్యాంకురుణాలు కూడాపొందవచ్చునని తెలిపారు.

**సిఎం, పిఎం.లను ప్రజలే నేరుగా ఎన్నుకోవాలి**

ప్రజలే నేరుగా ముఖ్యమంత్రిని, ప్రధానమంత్రిని ఎన్నుకునే వెసులబాటు కల్పించే విధంగా చట్టం తీసుకువస్తే పొలిటికల్ వ్యభిచారాన్ని నియంత్రించవచ్చునని ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి అన్నారు. చంద్రబాబులాంటి రాజకీయ వ్యభిచారిని అణగదొక్కాలంటే ఎన్నికల వ్యవస్థను మార్చాలని సూచించారు. రాజగురువు రామోజీ రావు సాయంతో ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి, అడ్డదారిలో ముఖ్యమంత్రి పీఠాన్ని దక్కించుకున్న నీచుడు చంద్రబాబునాయుడని దుయ్యబట్టారు. చంద్రబాబుకు, పవన్ కళ్యాణ్‌కు దమ్ముంటే వేరువేరుగా ప్రత్యక్ష రాజకీయాల్లో పోటీ చేయాలని సవాల్ విసిరారు. బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి వ్యవహార శైలిని చూస్తే దివంగత ఎన్టీఆర్ ఆత్మ క్షోభిస్తుందన్నారు. బిజెపిలో ఉంటూ చంద్రబాబుకు వత్తాసుపలకడం విడ్డూరంగా ఉందన్నారు. చంద్రబాబుపై అవినీతిపై పురందేశ్వరి భర్త దగ్గుపాటి వెంకటేశ్వరరావు బుక్ వేసిన సంగతి మరిచారని ఏద్దేవా చేసారు.



సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

# జగన్ చిత్రపటానికి జర్నలిస్టుల పాలాభిషేకం

**అనంతపురం, నవంబర్ 6 ప్రభాతవార్త బ్యూరో:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో జర్నలిస్టులకు మూడు సెంట్లు స్థలాన్ని కేటాయించాలని రాష్ట్ర క్యాబినెట్ తాజాగా నిర్ణయం తీసుకోవడం పట్ల జర్నలిస్టు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేస్తూ అనంతపురం ప్రెస్ క్లబ్‌లో వైఎస్ జగన్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పాలాభిషేకం చేశారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, జర్నలిస్ట్ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ఆనందోత్సవాలు వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు మూడు సెంట్ల స్థలాన్ని ఇవ్వాలని ప్రభుత్వం న్ణియంపై జీవో జారీ చేయాలని, యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకొని జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలని పలువురు సీనియర్ జర్నలిస్టులు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే జర్నలిస్టులకు ఇళ్ల పట్టాలు ఇచ్చే ప్రక్రియను పూర్తి చేసే విధంగా జగన్‌మోహన్‌రెడ్డి జిల్లా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, ఇందుకు అవసరమైన ప్రభుత్వ స్థలాలు లేకపోతే ప్రైవేట్ భూములు కొనుగోలు చేసేందుకు అవసరమైన నిధులు కూడా కేటాయించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఇళ్ల పట్టాల కోసం జర్నలిస్టు ఎన్నో ఏళ్లుగా ఎదురు చూశారని, ఇప్పుడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం ద్వారా జర్నలిస్టుల హృదయాలో నిలిచిపోయారని, పలు జర్నలిస్టుల సంఘాలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు పాల్గొని మాట్లాడారు.

# జగన్‌రెడ్డి పాలనంతా దళితులపై ఊచకోత

## మరోవైపు ' నా ఎస్సీలు' అంటూ సిఎం జపం, ఎపిలో దళితులపై దమనకాండ ఎస్సీ,ఎస్టీ కమిషన్లకు, కేంద్ర ప్రభుత్వానికి కన్పించటం లేదా?

## రాష్ట్రంలోని వైఎస్సార్సీ దళిత మంత్రులు, నేతలు నోరెత్తరేం?, 'దళితులంతా బాబుతోనే' దళిత సమ్మేళన సమావేశంలో అచ్చెన్నాయుడు

**అమరావతి, నవంబర్ 6, ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్‌రెడ్డి పాలనంతా దళితులపై ఊచకోతే అని, ఒకపక్క ఊచకోత మరోపక్క నా ఎస్సీలు, ..అనే జపం ..మరలా జగన్ సిఎం అయితే దళితులు రాష్ట్రం వదిలి పారిపోవాల్సిన తరుణం ఏర్పడుతుందని ఎపి టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు అన్నారు. రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దమనకాండ జాతీయ ఎస్సీ,ఎస్టీ కమిషన్లకు, కేంద్రప్రభుత్వానికి కన్పించటం లేదా?అని ప్రశ్నించారు.. రాష్ట్రంలోఉన్న దళిత మేధావులు, దళితసంఘాలు దళితుల పక్షాన నిలవకుండా, ఏంచేస్తున్నాయని అచ్చెన్నాయుడు నిలదీశారు. సోమవారం టిడిపి జాతీయ కార్యాలయంలో 'దళితులంతా బాబుతోనే' దళిత సమ్మేళన సభ నిర్వహించారు. ఈసమావేశానికి అచ్చెన్నాయుడు ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. ఒక్క పక్క ఎస్సీలను ఊచకోత కోయిస్తున్నా సిఎం సిగ్గు లేకుండా నా ఎస్సీలు..అంటున్నారని దుయ్యబట్టారు. ఎస్సీలంతా జగన్‌రెడ్డికి ఎందుకు ఓట్లేయాలో ఆలోచించాలని కోరారు. దళితులంతా ఒకేతాటిపై నిలిచి కాలికి గజ్జకట్టుకుని ప్రతి పల్లె, ప్రతి దళితవాడకు వెళ్లి జగన్‌రెడ్డి , తమ జాతికి చేస్తున్న మోసం, కానుకగా ఇచ్చిన ఊచకోత, ఆయన అవినీతి దోపిడీ గురించి అందరికీ అర్ధమయ్యేలా చెప్పాలని పిలుపునిచ్చారు. జగన్‌రెడ్డిని గద్దె దించటమే లక్ష్యంగా దళితజాతి ఒకేతాటిపై నిలిచి, ఐకమత్యంతో పనిచేయాలని దళిత నేతలు పిలుపునిచ్చారు. తెదేపా ఆవిర్భవించాకే దళిత, బిసి, మైనారిటీ వర్గాలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా పురోగమించాయని, టిడిపి తొలినుంచి సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందన్నారు.. తన సుదీర్ఘ రాజకీయజీవితంలో ఎక్కడా చిన్న తప్పు చేయకుండా, నీతి నిజాయితీలే ఊపిరిగా, ప్రజాభిమానమే సంపాదనగా బతికిన చంద్రబాబునాయుడిపై తప్పుడు కేసు పెట్టి, 52 రోజులపాటు అన్యాయంగా జైల్లో బంధించిన విషయం మనం ఎప్పటికీ మర్చిపోలేమని అన్నారు.. చంద్రబాబు అరెస్టుకు నిరసనగానే ఎంఎస్ రాజు సైకిల్‌యాత్ర చేపట్టి.. అన్ని ఆటంకాలు అధిగమించి విజయవంతంగా ముందుకు నడిచారని అన్నారు దళితులను రాష్ట్రంలో, దేశంలో అగ్రస్థానంలోని లపటానికి చంద్రబాబునాయుడు ఎంతోముందుచూపుతో వ్యవహరించారని అన్నారు.

**జగన్ సిఎం అయినప్పటి నుంచి దళితుల ఊచకోత:** 2019లో దళితులు జగన్‌రెడ్డిని నమ్మి మోసపోయారని, ఆయన కుట్రలకు బలైన కోడికత్తి శ్రీను అయిదేళ్లుగా జైలులో మగ్గిపోతుంటే, ఈ సిఎం నాలుగున్నరేళ్లుగా దళితుల్ని ఊచకోత కోయిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ఏదో ఒక మూల దళితులపై దాడులు, అవమానాలు, వేధింపులు, హత్యలు జరుగుతూనే ఉన్నాయని అచ్చెన్నాయుడు ఆవేదన వ్యక్తం చేవారు. దళిత, బిసి, మైనారిటీ వర్గాలపై ప్రభుత్వంలో జరిగే దాడులు, దారుణాలపై ఆయా వర్గాల మంత్రులు ఎందుకు మాట్లాడరని ప్రశ్నించారు. చంద్రబాబు దళితుల కోసం అమలు చేసిన 27 పథకాలను రద్దుచేయటమేనా? జగన్ దళితులకు చేసిన మంచి? అని నిలదీశారు. చంద్రబాబు అరెస్టు తర్వాత ఆయన గొప్పతనం ప్రజలకు అర్ధమైందన్నారు. ఆయన్ని ప్రజలు ఎంతగా నమ్మారో చెప్పటానికి ఆయన జైలు నుంచి విడుదలైన రోజు సాగిన సుదీర్ఘ రోడ్డు ప్రయాణమే నిదర్శనమని అన్నారు. టిడిపి-జనసేన కూటమితో వైకాపా డిపాజిట్లు గల్లంతు అవుతాయన్నారు. దళితులంతా ప్రతి పల్లె, ప్రతి వాడకు వెళ్లి ఈ సైకో సిఎం తమకు చేసిన అన్యాయంతోపాటు, రాష్ట్రాన్ని దోచేస్తున్న వైనంపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు.



సోమవారం టిడిపి జాతీయ కార్యాలయంలో దళితులంతా బాబుతోనే' దళిత సమ్మేళన సమావేశంలో మాట్లాడుతున్న అచ్చెన్నాయుడు, వేదికపై పార్టీశ్రేణులు

సమావేశంలో టిడిపి సీనియర్ నేత,పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య మాట్లాడుతూ, జగన్‌రెడ్డి పాలనలో దళితుల గతి ఇంతేనా? అనిప్రశ్నించారు. వారికి స్వేచ్ఛా, స్వాతంత్ర్యం లేవా? అని నిలదీశారు. టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎంఎస్ రాజు మాట్లాడుతూ, 'జగన్‌రెడ్డి అంతం. మాలమాదిగల పంతం..' నినాదంతో జగన్‌రెడ్డి దుర్మార్గపు పాలనను అంతం చేద్దామని పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్సీ బీరా రవిచంద్ర యాదవ్ మాట్లాడుతూ, చంద్రబాబు దళితులకు చేసిన మంచి, మేలు ఏంటో టిడిపి దళిత నేతలు నిరూపిస్తారన్నారు. టిడిపి ఎమ్మెల్యే డోలా బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ, నాలుగున్నరేళ్లలో జగన్‌రెడ్డి దళితుల కోసం ప్రత్యేకంగా ఒక్క పథకం అమలు చేయలేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి మాట్లాడుతూ, చంద్రబాబు పథకాలు, లోకేష్ యువగళం తుఫాన్ ధాటికి, సైకిల్ దెబ్బకు సైకో జగన్ కొట్టుకు పోవటం ఖాయమని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, పాశం సునీల్ కుమార్, వర్ల కుమార్ రాజా, బి.రామాంజనేయులు, టిడిపి నేత నజీర్, పార్టీ అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు. దేవతోటి నాగరాజు, దాసరి ఆంజనేయులు, జన్ని రమణయ్య, వెంకటేశ్వరరావు ప్రసంగించారు.

# దూకుడు పెంచేందుకు సన్నద్ధమవుతున్న జనసేన,టిడిపి

## త్వరలో సమన్వయ కమిటీ సమావేశం

**విజయవాడ,నవంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** టీడీపీ,జనసేన ఏపీ రాజకీయాల్లో దూకుడు పెంచేందుకు సన్నద్ధమవుతున్నాయి.ఈ నెల 9వ తరువాత ఉభయ పార్టీల సమన్వయకర్తలు మరో పర్యాయం భేటీ కానున్నారు.చంద్రబాబు పలు నేరారోపణల నేపథ్యంలో రెండు పార్టీలు కలిసి ఉద్యమాలు చేసిన ఎన్నికల్లో సమిష్టి మేనిఫెస్టో అమలు అంశంపై ప్రత్యేకంగా సమావేశం కాలేదు.ఇప్పటికే టీడీపీ కొంత మేరకు భవిష్యత్తు ఎన్నికల వాగ్దానాలు చేసింది.అక్టోబరులో పూర్తి స్థాయి మేనిఫెస్టో అమలు తెస్తామన్నా, నేరాభియోగాల నేపథ్యంలో చంద్రబాబు జ్యూడిషియల్ రిమాండ్‌లో ఉండటంతో అది సాధ్యం కాలేదు.అదే సందర్భంలో చంద్రబాబు ఆరోగ్యకారణాల రీత్యా జైలు నుంచి మధ్యంతర బెయిల్‌పై విడుదలయి వచ్చారు.ఆయనను పవన్ ఇంటి వద్ద కలుసుకున్నారు.బయటకు రాజకీయాలోచనలు జరగలేదని టీడీపీ.జెఎస్పీ ప్రకటించినా, అంతర్గతంగా అదే జరిగిందంటున్నారు. చంద్రబాబు, పవన్ ఇప్పటికే చేసిన వాగ్దానాలను కీలకంగా తీసుకుంటూ ఎన్నికల ప్రణాళికను ప్రకటించాలనుకుంటున్నట్లు సమాచారం.ఇప్పటికే ఉమ్మడి ఎన్నికల ప్రణాళిక అంటూ షన్ముఖ వ్యూహన్ని 6 అంశాలుగా పవన్ మాజీ సీఎం చంద్రబాబు దృష్టిలో పెట్టారు. అమరావతి రాజధానిగా కొనసాగిస్తూ విశాఖ, తిరుపతి, విజయవాడలను కస్టర్లువారిగా మహానగరాలుగా అభివృద్ధి చేయాలని, బీపీఎల్ కుటుంబాల ఇళ్లు కట్టుకోవాలన్న,ఇళ్ళ మరమ్మత్తులకు ఉచితంగా ఇసుక పంపిణీ చేయాలని, దాదాపు 30లక్షల భవన నిర్మాణ కార్మికులకు చేయూతను ఇచ్చేలా కార్యచరణ సిద్ధం చేయాలని సౌభాగ్యపేరిట ఏటా లక్షమందికి యువ పారిశ్రామిక వేత్తలకు చిరు వ్యాపారాలు, సూక్ష్మ,చిన్న తరహా పరిశ్రమలు నడుపుకునేలా రూ.10లక్షల చొప్పున సాయం అందించాలని నిర్ణయం తీసుకోనున్నారు.

ఏదీ ఎమైనప్పటికి ఇక ఇప్పటి వరకు చంద్రబాబు జ్యూడిషియల్ రిమాండ్‌లో ఉన్నందున క్యాడర్‌లో తగ్గిన ఉత్సహాన్ని పెంచే దిశలో చంద్రబాబు. పవన్ ఉమ్మడి వ్యూహం చేయనున్నారు.ఈ విషయంలో టీడీపీ తరపు నుంచి లోకేష్ కీలక బాధ్యతను వహించనున్నట్లు సమాచారం. చంద్రబాబుకు బెయిల్ షరత్తులు అడ్డంకులు కాకుండా ఆయన కొంతకాలం సలహాలకే పరిమిత అవుతారంటున్నారు. టీడీపీ వర్గాలు మాత్రం ఈ నెల 9 తరువాత తమ నాయకునికి సుప్రీంకోర్టు శుభవార్త చెబుతుందనే ఆశతో ఉన్నారు.

# రైతులకు అడిగిన వెంటనే విద్యుత్ సర్వీసు

## రైతులకు నిర్ణీత కాలంలో విద్యుత్ సర్వీస్‌కు రైతు నేస్తం' సాఫ్ట్‌వేర్

## ఎపి ఎస్పీడిసిఎల్ యాఫ్ ఆవిష్కరణలో రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**తిరుపతిరూరల్, నవంబర్ 6 ప్రభాతవార్త:** వినియోగదారులకు నాణ్యమైన నిరంతరాయ విద్యుత్‌ను సరఫరా చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పలు సంస్కరణలను తీసుకువస్తోందని రాష్ట్ర ఇంధన, అటవీ, పర్యావరణ, సైన్స్ టెక్నాలజీ, గనుల, భూగర్భ వనరుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. ఏపి ఎస్పీడిసిఎల్ నూతనంగా రూపొందించిన రైతు నేస్తం, వాట్సప్, చాట్ అప్లికేషన్స్‌తో పాటు ఆధునీకరించిన ఎపిఎస్పీడిసిఎల్ వెబ్‌సైట్‌లను సోమవారం మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆవిష్కరించారు. అనంతరం మీడియా సమావేశంలో మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారుల సేవల్లో ఆలస్యాన్ని నివారించుటకు వీలుగా ప్రభుత్వం పలు సంస్కరణలను తీసుకువస్తోందన్నారు. ఈ సంస్కరణలలో భాగంగానే ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ద్వారా మొట్టమొదట ఎపిఎస్పీడిసిఎల్ బోట్ సేవలను అందుబాటుల్లోకి తీసుకురావడం గొప్ప విషయం అన్నారు. అలాగే వినియోగదారుల సౌలభ్యం కోసం వాట్సప్ (9133331912) సేవలను అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు. వీటి ద్వారా వినియోగదారుల నేరుగా చాట్ చేసి, తమ సమస్యలను అధికారుల, సిబ్బంది దృష్టికి తీసుకురావడం ద్వారా వెంటనే పరిష్కరించవచ్చునని సూచించారు. రైతులు వ్యవసాయ విద్యుత్ సర్వీసుల కొరకు ధరఖాస్తు చేసిన వెంటనే త్వరితగతిన సర్వీసును మంజూరు చేసేందుకు చర్యలు తీసుకొంటున్నట్లు తెలిపారు. సర్వీసుల కోసం రైతులు విద్యుత్ కార్యాలయాలు చుట్టూ తిరగాల్సిన పని లేదన్నారు. క్షేత్రస్థాయిలో పాడైపోయిన నియంత్రికలను తక్షణమే మార్చేందుకు చర్యలు తీసుకొంటున్నామని తెలిపారు. రైతుల సేవలకు అత్యంత ప్రాధాన్యత నిస్తూ రైతులు అడిగిన వెంటనే వ్యవసాయ విద్యుత్ సర్వీసులను మంజూరు చేయాలనే లక్ష్యంతో రైతు నేస్తం అప్లికేషన్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. రైతులు సర్వీసును పొందేందుకు ధరఖాస్తు చేసినప్పటి నుండి సర్వీసు మంజూరయ్యేంత వరకు మొత్తం ప్రక్రియను పర్యవేక్షించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించే అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు నిర్ణీయత సమయంలోగా ధరఖాస్తును పరిశీలించనట్లయితే వెంటనే ఆ ధరఖాస్తు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లాగిన్‌కు వెళ్ళుతుందని, అక్కడ నుంచి నిర్ణీత సమయంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సూపరింటెండెంట్ ఇంజనీర్ లాగిన్ ధరఖాస్తు చేరుతుందన్నారు. ఈ ప్రక్రియ ద్వారా సర్వీసును విడుదల చేయడంలో జాప్యాన్ని పూర్తిస్థాయిలో నివారించేందుకు అవకాశం ఉంటుంది. గత ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో వున్న 1.15లక్షల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్స్‌ను ఈ ప్రభుత్వం మంజూరు చేసిందని, ఈ ప్రభుత్వంలో ఇప్పటివరకు 3.70లక్షల వ్యవసాయ విద్యుత్ సర్వీసులను మంజూరు చేశామని, 16వేల ధరఖాస్తులు మాత్రమే ప్రభుత్వానికి పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. వ్యవసాయ సర్వీసుల కోసం గత ప్రభుత్వం 1,478 కోట్ల వ్యయం చేయగా ప్రస్తుత ప్రభుత్వం నాలుగన్నర కాలంలోనే 2,400 కోట్ల వ్యయంతో రైతులకు సేవలందించడం జరుగుతుందన్నారు. ఎపిఎస్పీడిసిఎల్ సిఎండి సంతోషరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా సంస్థ పరిధిలో అధికారులు, సిబ్బందిలో జవాబుదారీతనాన్ని పెంపొందించేందుకు వీలుగా వివిధ అప్లికేషన్స్ రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి కె. నారాయణస్వామి, ఏపి ఎస్పీడిసిఎల్ డైరెక్టర్స్ వి. యన్.బాబు, ఎన్‌విఎస్.సుబ్బరాజు, కె.శివ ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సోమవారం రైతునేస్తం ప్రత్యేకసాఫ్ట్‌వేర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

# మేడిగడ్డ కుంగిన ప్రాంతాల్లో మరమ్మతులపై దృష్టి

- నీరులేక బోసిపోయిన లక్ష్మీ బ్యారేజీ
- రెండువేల ఇసుక బస్తాలు కూడా అదుపుచేయని సరస్వతి ఊట

**హైదరాబాద్ నవంబరు 6, ప్రభాతవార్త:** కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ బ్యారేజిలు ఖాళీ కావడంతో మేడిగడ్డ ఆనకట్టకు సంబంధించిన మరమ్మతు పనులకు ఎల్ అండ్ టి సంస్థ ప్రతినిధులు దృష్టి సారించారు. మేడిగడ్డ లక్ష్మీబ్యారేజి పిల్లరు కుంగిపోవడంతో బ్యారేజికి చెందిన 57 గేట్లుఎత్తి నీటిని కిందికి విడుదల చేశారు. ఆదివారం ఒక్క గేటు మాత్రమే తెరిచి వుంచారు. ఎగువనుంచి 26వేల 500 క్యూసెక్కుల నీటి ప్రవాహం వస్తున్నది. ఎగువ ప్రాంతం నుంచి వచ్చే వరద ఏడోబ్లాక్ వైపురాకుండా నీటిని మళ్ళించే ప్రయత్నం ఎల్ అండ్ టి ఇంజనీర్లు చేయడం మొదలు పెట్టారు. ప్రస్తుతం లక్ష్మీబ్యారేజి నీరు లేక బోసిపోయింది. మరోవైపు అన్నారం బ్యారేజిలో 38,42 పిల్లరు వద్ద వెంటట్ ప్రదేశాల్లో బుంగలు పడిఊట రావడంతో వాటిని అరికట్టేందుకు ముందు జాగ్రత్తగా రింగ్‌బండ్ వేశారు. రెండు చోట్ల రెండు అంగుళాలమేరకు ఊట వుండటంతో పడవల ద్వారా 2వేల బస్తాల ఇసుక బండరాళ్ళ సంచులు తరలించి బుంగలు పూడ్చే ప్రయత్నం చేశారు అయినా అక్కడ ఇంకా అదుపులోకి రాలేదు. మేడిగడ్డ లక్ష్మీబ్యారేజి 20 పిల్లరు కుంగడంతో భారీ శబ్దంతో 18,19,20,21 పిల్లరు మధ్య వంతెన ఒక్క అడుగు మేరకు కుంగిపోయింది. బ్యారేజి పొడవు 1.6మీటరు కాగా మహారాష్ట్ర సమిపంలో 356 మీటర్ల సమీపంలో ఉంది. నీటి పారుదల శాఖ ఇంజనీర్లు డ్యామ్ పరిసరాల్లో అలర్ట్ ప్రకటించారు. తెలంగాణ మహారాష్ట్ర మధ్య రాకపోకలు నిలిపివేశారు.

# రూ.25కే కిలో ఉల్లిగడ్డలు: రిటైల్ మార్కెట్ల ద్వారా సబ్సిడీపై కేంద్రం సరఫరా

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త:**సామాన్యులకు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ అందించింది. గత కొన్ని రోజులుగా సెంచరీకి చేరిన ఉల్లి ధరలను నియంత్రించే దిశగా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా దేశ వ్యాప్తంగా ఉల్లిపాయలను సబ్సిడీపై కేంద్రం విక్రయించనుంది. క్రమేపీ పెరుగుతున్న ఉల్లి ధరల నేపథ్యంలో దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ కిలో 25 రూపాయలకే అందించాలని నిర్ణయించింది. ఇందుకు అనుగుణంగా రిటైల్ మార్కెట్లలోకి లక్ష టన్నుల ఉల్లి పాయలను తరలించనున్నట్లు కేంద్రం ఆహార, వినియోగదారుల మంత్రిత్వశాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఇందుకోసం రిటైల్ అవుట్ లెట్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపింది. ఈ అవుట్ లెట్లలో రాయితీతో కిలో 25రూపాయలకు అందించనున్నట్లు వెల్లడించింది. ప్రస్తుతం మార్కెట్‌లో కిలో ఉల్లి 80 రూపాయల నుండి 100 రూపాయల వరకూ రేటు పలుకుతోంది. దీంతో నిత్యావసరమైన ఉల్లిని సామాన్యులు కొనలేని పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో ఉల్లి ధరలు తగ్గేవంత వరకూ రాయితీతో ప్రజలకు 25 రూపాయలకు అందించనున్నట్లు పేర్కొంది.కాగా అక్టోబరు 28వ తేదీన ఉల్లిపాయల ఎగుమతి ధరను కేంద్రం పెంచడం, ఖరీఫ్ పంట మార్కెట్‌ల్లోకి రావడంతో పాటుగా, కేంద్రం లక్ష టన్నుల ఉల్లిని విడుదల చేయడంతో మార్కెట్లలో హోల్‌సేల్ ధరలపై వీటి ప్రభావం ఉంటుందని, ఫలితంగా ఉల్లి ధరలు తగ్గే అవకాశం ఉందని వెల్లడించింది.






# బంగ్లాదేశ్ చేతిలో చిత్తుగా ఓడిన లంక

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త:** ఇటీవల ఇండియాతో తలపడి చిత్తుగా ఓడిన లంక బంగ్లాతో జరిగిన మ్యాచ్‌లో కూడా పరాజయం పాలైంది. బాంగ్లాదేవ్‌తో మ్యాచ్‌లో బ్యాటింగ్‌లో పర్వాలేదనిపించినా, బౌలింగ్‌లో మాత్రం తేలిపోయింది. లంక నిర్దేశించిన 280 పరుగుల లక్ష్యాన్ని బంగ్లా ఏడు వికెట్లు కోల్పోయి మరో తొమ్మిది ఓవర్లు మిగిలి ఉండగానే ఛేదించింది. బంగ్లాదేశ్‌కు ఏడు వికెట్లతో 282 పరుగులు చేయగా, శ్రీలంక 10 వికెట్లతో 279 పరుగులు చేసింది. ఢిల్లీ వేదికగా బంగ్లాదేశ్, శ్రీలంక మధ్య జరుగుతున్న వన్డే ప్రపంచ కప్‌లో భాగంగా సోమవారం 38వ లీగ్ మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత శ్రీలంక బ్యాటింగ్ చేసింది. అయితే లంక నిర్దేశించిన లక్ష్యానినఇంకా తొమ్మిది ఓవర్లు మిగిలి ఉండగానే బంగ్లాదేశ విజయం కైవసం చేసుకుంది. ఆ జట్టులో నజ్ముల్ హొసెస్ శాంతో 101 బంతుల్లో 90, 12 ఫోర్లు చేసి తృటిలో సెంచరీని మిస్ చేసుకున్నాడు. సారధి షకిబ్ అల్ హసన్ 65 బంతుల్లో 90, 12 ఫోర్లు, 2 సిక్సర్లతో ధాటిగా ఆడి బంగ్లాకు ఎట్టకేలకు ఈ టోర్నీలో రెండో విజయాన్ని అందించడంలో కీలక పాత్ర పోషించాడు. లక్ష్య సాధణలో బంగ్లాదేశ్ మధుశంక వేసిన మూడో ఓవర్లోనే ఓపెనర్ తాంజిద్ హసన్ (9) వికెట్‌ను కోల్పోయింది. 22 బంతుల్లో రెండు భారీ సిక్సర్లు, రెండు సిక్సర్ల సాయంతో 23 పరుగులు చేసిన లిటన్ దాస్ కూగ మధుశంక వేసిన ఏడో ఓవర్లో వికెట్ల ముందు దొరికిపోయాడు. 41 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయిన బంగ్లాదేశ్‌ను కెప్టెన్ షకిబ్, శాంతోలు ఆదుకున్నారు. 49 బంతుల్లో శాంతో అర్థ సెంచరీ పూర్తవగా, షకిబ్ 47 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. రజిత వేసిన 30వ ఓవర్లో 6, 4, 4 బాది 80లోకి వచ్చాడు. కానీ మాథ్యూస్ వేసిన 32వ ఓవర్లో షకిబ్ అసలంకకు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. మాథ్యూస్ తన మరుసటి ఓవర్లో శాంతోను కూడా క్లీన్ బౌల్డ్ చేశాడు. మహ్మదుల్లా (22) ఉన్నతంత సేపూ మెరుపులు మెరిపించాడు. చమీర వేసిన 37వ ఓవర్లో మూడు ఫోర్లున కొట్టిన అతడు తీక్షణ వేసిన 39వ ఓవర్లో మూడో బంతికి బౌల్డ్ అయ్యాడు. ఆఖర్లో తౌహిద్ హృదయ్ 15 నాటౌట్‌తో లాంఛనాన్ని పూర్తి చేశాడు. కాగా తొలుత బ్యాటింగ్‌కు వచ్చిన లంక తొలి ఓవర్లలోనే వికెట్ కోల్పోయింది. ఓపెనర్ కుశాల్‌పెరీరా (4)ను షోరిఫుల్ ఇస్లాం ఔట్ చేసి లంకకు తొలి షాకిచ్చాడు. రెండో వికెట్‌కు నిస్సంక, కెప్టెన్ కుశాల్‌మెండిస్ (19)తో కలిసి 61 పరుగులు జోడించాడు. కానీ ఆరు పరుగుల వ్యవధిలో లంక రెండు వికెట్లు కోల్పోయింది. మెండిస్‌ను షకిబ్ ఔట్ చేయగా, నిస్సంకను తాంజిబ్ హసన్ సకిబ్ బౌల్డ్ చేశాడు. అనంతరం సమరవిక్రమ, అసలంకలు కలిసి నాలుగో వికెట్‌కు 63 పరుగులు జోడించారు. లంక మిడిలార్డర్ బ్యాటర్ చరిత్ అసలంక సెంచరీతో పాటు, సుదీర సమరవిక్రమ, ఓపెనర్ పతుమ్ నిస్సంక రాణించడంతో బాంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో శ్రీలంక పోరాడే లక్ష్యాన్ని నిలిపింది. అసలంక 105 బంతుల్లో 108, 6 ఫోర్లు, 5 సిక్సర్లను చేసి సెంచరీతో మెరిశాడు. అసలంకతో పాటు, సుదీర సమరవిక్రమ 42 బంతుల్లో 41, 4 ఫోర్లు, ఓపెనర్ పతుమ్ నిస్సంక 36 బంతుల్లో 41, 8 ఫోర్లు చేసి రాణించడంతో లంకేయులు 49.3 ఓవర్లలో 279 పరుగులకు ఆలౌట్ అయి ప్రత్యర్థి ఎదుట పోరాడగలిగే లక్ష్యాన్ని నిలిపారు. సమరవిక్రమను 25వ ఓవర్లో రెండో బంతికి షకిబ్ ఔట్ చేశాడు. వరుసగా రెండు వికెట్లు కోల్పోయినా అసలంక ధనంజయ డిసిల్వ 36 బంతుల్లో 34, 4 ఫోర్లు, 1 సిక్సర్‌తో కలిసి లంక ఇన్నింగ్స్‌ను కుదుట పరిచాడు. ఈ ఇద్దరూ ఆరో వికెట్‌కు 78 పరుగులు జత చేశారు. ధనంజయ నిష్క్రమించాక వచ్చిన మహేశ్ తీక్షణ 31 బంతుల్లో 22, 3 ఫోర్లుతో ఎక్కువసేపు క్రీజులో నిలవ లేదు. అసలంక షోరిఫుల్ ఇస్లాం వేసిన 48వ ఓవర్లో 5వ బంతికి 2 పరుగులు తీసి సెంచరీ పూర్తి చేసుకున్నాడు. తాంజిమ్ వేసిన మరుసటి ఓవర్లో అసలంక ఓ భారీ సిక్సర్ బాదినా నాలుగో బంతికి భారీ షాట్ కొట్టబోయి లిటన్ దాస్ చేతికి చిక్కాడు.

# వాణిజ్యం

# ఉద్యోగాల తొలగింపును రద్దు చేసిన 'జీఎం'

**ముంబై, నవంబరు 6:** అంతర్జాతీయంగా నెలకొన్న యుద్ధ భయాలు, అనిశ్చితి వాతావరణంలో కంపెనీలు తమ ఖర్చులు తగ్గించుకుంటున్నాయి. ముఖ్యంగా ఉద్యోగుల జీత భత్యాలు కంపెనీలకు భారంగా మారుతున్నాయి. ఫలితంగా ఉద్యోగాలు తొలగిస్తున్నాయి. కానీ అందుకు భిన్నంగా జనరల్ మోటార్స్ సంస్థ 1245 ఉద్యోగాల తొలగింపును రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. బ్రెజిల్ దేశంలోని సావో పాలో రాష్ట్రంలో ఉన్న సావో జోస్ దోస్ క్యాంపస్, సావో కేటానో దో సుల్, మోగి దాస్ క్రూజెస్‌లోని ఫ్యాక్టరీలో జనరల్ మోటార్స్ 1,245 ఉద్యోగుల తొలగింపును రద్దు చేయనున్నట్లు అక్కడి కార్మికులకు ప్రాతినిధ్యం వహిస్తున్న యూనియన్ ఇటీవల తెలిపింది. ముందుగా కంపెనీ ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ప్రకటించింది. అయితే అందుకు విరుద్ధంగా కార్మికులు బ్రెజిలియన్ లేబర్ కోర్టును ఆశ్రయించారు. దాంతో ఉద్యోగుల తొలింపును కొనసాగించడానికి అనుమతి కోసం సంస్థ కూడా కోర్టుకెళ్లింది. ఇరుపక్షాల వాదనలు విచారించిన కోర్టు, కంపెనీ అభ్యర్థనను తిరస్కరించింది. దాంతో మరుసటి రోజు జనరల్ మోటార్స్ ఈ ప్రకటన చేసింది. జనరల్ మోటార్స్ అమెరికాకు చెందిన వాహన తయారీ సంస్థ. కంపెనీ ప్రధాన కార్యాలయం అమెరికాలోని మిచిగాన్‌లో ఉంది. జనరల్ మోటార్స్ చెవ్రొలెట్, జీఎంసి, కాడిలాక్, బ్యూక్‌తో సహా పలు ప్రసిద్ధ ఆటోమొబైల్ బ్రాండ్‌లను తయారు చేస్తుంది. 2022 నాటికి జనరల్ మోటార్స్‌లో ప్రపంచవ్యాప్తంగా దాదాపు 1,67,000 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. 2016లో కంపెనీ ఉద్యోగులు 2,25,000 మంది ఉండేవారు.




# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 6:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. ఇటీవలి భారీ దిద్దుబాటు నుంచి మార్కెట్లు క్రమంగా పుంజుకుంటున్నాయని నిపుణులు తెలిపారు. మరోవైపు వడ్డీరేట్ల పెంపు నిలిపివేత, సానుకూల కార్పొరేట్ ఫలితాలు మార్కెట్ల సెంటిమెంట్‌ను పెంచాయి. అంతర్జాతీయ మార్కెట్ల లోని సానుకూల ఫలితాలూ మార్కెట్లకు కలిసొచ్చాయి. ఉదయం సెన్సెక్స 64,835.23 పాయింట్ల వద్ద లాభాలతో ప్రారంభం కాగా, ఇంట్రాడేలో 64,992.54 పాయింట్ల వద్ద గరిష్టాన్ని, 64,617.48 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరింది. చివరికి సెన్సెక్స్ 594.91 పాయింట్లు పెరిగి 64,958.69 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీకూడా 181.15 పాయింట్లు పెరిగి 19.411.75 పాయింట్ల వద్ద నిలిచింది. మార్కెట్లు ముగిసే సమయానికి డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.21 వద్ద నిలిచింది.



ఎస్‌బిఐ, హిందుస్థాన్ యూనిలీవర్, టాటా మోటార్స్, టైటాన్ కంపెనీ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఎల్‌అండ్‌టి, యాక్సిస్ బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, బజాజ్ ఫైనాన్స్, టాటా స్టీల్ బజాజ్ ఫిన్‌సర్వ్, ఏసియన్ పెయింట్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఐసిఐసిఐ బ్యాంకు, ఇన్ఫోసిస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. స్టేషనరీ ఉత్పత్తుల సంస్థ సెల్లో వరల్డ్ షేర్లు సోమవారం స్టాక్ ఎక్స్ఛేంజీల్లో నమోదయ్యాయి. ఇష్యూ ధర రూ.648తో పోలిస్తే 28 శాతం లాభంతో రూ.831 వద్ద షేరు లిస్ట్ అయింది. చివరికి 22.18 శాతం లాభంతో రూ.791.70 వద్ద నిలిచింది. సెప్టెంబరు త్రైమాసికంలో బజాజ్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ ఏకీకృత నికర లాభం 56శాతం తగ్గి రూ.27 కోట్లకు చేరింది. నికర విక్రయాలు 3.76శాతం తగ్గి రూ.1,107 కోట్లకు చేరాయి. కంపెనీ షేరు విలువ 1.84 శాతం పెరిగి రూ.1,062 పాయింట్ల వద్ద నిలిచింది. జులై-సెప్టెంబర్ త్రైమాసికంలో ఎక్సైడ్ ఇండస్ట్రీస్ పన్నుల తర్వాత లాభం 12.11 శాతం పెరిగి రూ.270 కోట్లకుచేరింది. కార్యకలాపాల ఆదాయం రూ.3,841 కోట్ల నుంచి రూ.4,371 కోట్లకు పెరిగింది. కంపెనీ షేరు సోమవారం 5.04 శాతం పెరిగి రూ.269 వద్ద నిలిచింది.

# 'అలాస్కా'తో ఎయిరిండియా డీల్



**ముంబై, నవంబరు 6:** దేశీయ దిగ్గజం 'టాటా' యాజమాన్యంలోని 'ఎయిరిండియా' 'అలాస్కా ఎయిర్‌లైన్స్'తె ఇంటర్‌లైన్ భాగస్వామ్యాన్ని ఏర్పరచుకుంది. ఈ ఒప్పందం ద్వారా ఎయిరిండియా న్యూయార్క్ జెఎఫ్‌కె, నెవార్క్-న్యూజెర్సీ, వాషింగ్టన్ డిసి, చికాగో, శాన్ ఫ్రాన్సిస్కో, వాంకోవర్ గేట్‌వేల నుంచి అమెరికా, మెక్సికో, కెనడాలోని 32 గమ్యస్థానాలకు చేరుకోవడానికి సిద్ధమైంది. ద్వైపాక్షిక ఇంటర్‌లైనింగ్ ద్వారా రెండు విమానయాన సంస్థలు ఒక నెట్‌వర్క్‌లో టిక్కెట్‌లను విక్రయించనున్నాయి. అంతేకాకుండా రెండు ఎయిర్‌లైన్స్ స్పెషల్ ప్రోరేట్ ఒప్పందాన్ని కూడా నమోదు చేసుకోవడం వల్ల అలస్కాఎయిర్‌లైన్స్ కవర్ చేసే మార్గాలలో ఎయిరిండియాను అనుమతిస్తుందని ఎయిర్‌లైన్ ప్రతినిధి వెల్లడించారు. ఈ సందర్భంగా ఎయిరిండియా చీఫ్ కమర్షియల్ అండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఆఫీసర్ 'నిపున్ అగర్వాల్' మాట్లాడుతూ, అలాస్కా ఎయిర్‌తో ఏర్పరచుకున్న ఒప్పందం అమెరికా, కెనడాలో విస్తృతసేవలను అందించడానికి మాత్రమే కాకుండా నెట్‌వర్క్ విస్తరణకు అనుకూలంగా ఉంటుందని వెల్లడించారు.

# రివర్స్‌గేర్‌లో వాహన విక్రయాలు: ఫాడా

**న్యూఢిల్లీ, నవంబరు 6:** అక్టోబరు నెలలో వాహన విక్రయాలు వార్షిక ప్రాతిపదికన తగ్గాయి. క్రితం యేడాది ఇదే నెలలో 22,95,099 యూనిట్లు అమ్ముడుపోగా, ఈ సారి ఈ సంఖ్య 7.73శాతం తగ్గి 21,17,596 యూనిట్లుగా నమోదయ్యాయి. ద్విచక్ర వాహన విక్రయాల్లో తగ్గుదల వల్లే మొత్తం అమ్మకాలపై ప్రభావం చూపినట్లు 'ఆటోమొబైల్ డీలర్ల సమాఖ్య (ఫాడా)' వెల్లడించింది. ద్విచక్ర వాహన విక్రయాలు అక్టోబర్‌లో యేడాది క్రితంతో పోలిస్తే 17,25,043 యూనిట్ల నుంచి 12.60 శాతం తగ్గి 15,07,0756 యూనిట్లకు చేరాయి. ప్రయాణికుల వాహన విక్రయాల్లో 1.35 శాతం తగ్గుదల నమోదైంది. క్రితం యేడాది 3,58,884 యూనిట్ల విక్రయాలు జరగ్గా ఈ సారి ఆ సంఖ్య 3,53,990 యూనిట్లుగా నమోదయ్యాయి. త్రిచక్ర వాహన విక్ర యాలు మాత్రం అక్టోబరు నెలలో వార్షిక ప్రాతిపదికన 45.63 శాతం పెరిగి 1,04,711 యూనిట్లకు చేరాయి. ట్రాక్టర్ల రిటైల్ విక్రయాలు కూడా 6.15 శాతం పెరిగి 58,823 యూనిట్ల నుంచి 62,440 యూనిట్లకు ఎగబాకాయి. వాణిజ్య వాహన రిటైల్ విక్రయాలు అక్టోబరు యూనిట్ల నుంచి 10.26 శాతం పెరిగి 88,699 యూనిట్లకు చేరాయి. మరోవపు నవరాత్రి సమయంలో రిటైల్ విక్రయాల్లో 18శాతం వృద్ధి నమోదైనట్లు ఫాడా తెలిపింది. ఒకర్క ట్రాక్టర్లు మినహా అన్ని వాహన విభాగాల్లో విక్రయాలు పుంజుకున్నాయని పేర్కొంది. నవరాత్రి సమయంలో ద్విచక్ర వాహన విక్రయాల్లో 22శాతం, త్రిచక్ర విక్రయాల్లో 43శాతం, ప్యాసెంజర్ వాహన విక్రయాల్లో 7శాతం వృద్ధి నమోదైనట్లు వెల్లడించింది.



# విల్మర్‌తో జాయింట్ వెంచర్‌కు అదానీ గుడ్‌బై!

**న్యూఢిల్లీ, నవంబరు 6:** సింగపూర్‌కు చెందిన 'విల్మర్ ఇంటర్నేషనల్ భాగస్వామ్యంతో ఏర్పాటు చేసిన జాయింట్ వెంచర్ నుంచి నిష్క్రమించే యోచనలో అదానీ గ్రూప్ ఉన్నట్లు సమాచారం. ఈ మేరకు తమ వాటాను విక్రయించేందుకు అపలు అంతర్జాతీయ స్థాయి ఎఫ్‌ఎంసిజి కంపెనీలతో అదానీ గ్రూప్ చర్చలు జరుతున్నట్లు తెలిసింది. సింగపూర్ కేంద్రంగా పనిచేస్తున్న విల్మర్ ఇంటర్నేషనల్‌తో కలిసి అదానీ గ్రూప్ 'అదానీ విల్మర్ లిమిటెడ్' పేరిట జాయింట్ వెంచర్‌ను ఏర్పాటు చేసిన విషయం విదితమే. దీంట్లో ఇరు సంస్థకు 43.97 శాతం వాటాలున్నాయి. తమ వాటాల విక్రయం వల్ల 2.5-3 బిలియన్ డాలర్లు సమీకరించాలని అదానీగ్రూప్ యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఇప్పటికే పలు కంపెనీలతో చర్చలు ప్రారంభించినట్లు సమాచారం. ఈ నెలాఖరు వరకు ఒప్పందం ఖరారయ్యే అవకాశం ఉన్నట్లు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తులు వెల్లడించారు. పోర్టుల నుంచి ఇంధనం వరకు వివిధ రంగాల్లోకి అదానీ గ్రూప్ విస్తరించి ఉన్న విషయం విదితమే. అయితే ఎఫ్‌ఎంసిజి నుంచి వైదొలగి కేవలం ఇన్‌ఫ్రా వంటి కీలక రంగాలపై దృష్టి కేంద్రీకరించే యోచనలో అదానీ గ్రూప్‌ఉన్నట్లు తెలిసింది. అదానీ విల్మర్ నుంచి నిష్క్రమించడం వల్ల వచ్చే నిధులను ఈ గ్రూప్ ఇతర వ్యాపారాల్లో ఇన్వెస్ట్ చేయనున్నట్లు తెలుస్తోంది. భారత వంట నూనెల మార్కెట్‌లో అదానీ విల్మర్‌కు గణనీయ వాటా ఉన్న విషయం విదితమే. ఫార్చ్యూన్‌బ్రాండ్ పేరిట వంట నూనెలు సహా ప్యాకేజ్డ్ వంట సరకులను ఈ కంపెనీ విక్రయిస్తోంది. క్రితం ఆర్థిక సంవత్సరంలో ఈ కంపెనీ రూ.55,262 కోట్ల ఆదాయంపై రూ.607 కోట్ల నికరలాభాలను నమోదుచేసింది. అదానీ విల్మర్ షేరు విలువ సోమవారం 0.98శాతం నష్టపోయి రూ.314.30 వద్ద కొనసాగించింది.




# ప్రొటీయన్ ఈగవ్ టెక్ ఐపిఒ షురూ

**న్యూఢిల్లీ, నవంబరు 6:** ఇ-గవర్నెన్స్ సేవలు అందించే 'ప్రొటీయన్ ఈగవ్ టెక్నాలజీ' ఐపిఒ సోమవారం ప్రారంభమైంది. ఈ నెల 8వ తేదీ వరకు షేర్లకు బిడ్లు దాఖలు చేయొచ్చు., రూ.490 కోట్ల సమీకరణ లక్ష్యంతో ఈ కంపెనీ ఐపిఒకి వచ్చింది. యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి ఇప్పటికే రూ.143 కోట్లు సమీకరించింది. ఈ ఐపిఒలో ఒక్కో షేరు ధర శ్రేణిని రూ.752-792గా నిర్ణయించింది. ఇన్వెస్టర్లు కనీసం 18 షేర్లకు బిడ్లు దాఖలు చేయాల్సి ఈ లెక్కన గరిష్ట ధర వద్ద రూ.14,256 పెట్టుబడిగా పెట్టాల్సి ఉంటుంది. ప్రొటీయన్ ఈగవ్ పబ్లిక్‌ఇష్యూలో ఎలాంటి కొత్త షేర్లను జారీచేయడం లేదు. పూర్తిగా 'ఆఫర్ ఫర్ సేల్' ప్రాతిపదికన జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఐపిఒ ద్వారా సమకూరిన నిధులు, షేర్లను విక్రయించనున్న ప్రమోటర్లు, వాటాదారులకు చెందనున్నాయి. మొత్తం 61.91 లక్షల ఈక్విటీ షేర్లను ఒఎఫ్‌ఎస్‌ద్వారా విక్రయిస్తున్నారు. తొలుత 1.28 కోట్ల షేర్లు విక్రయించాలనుకున్నారు. కానీ తర్వాత ప్రణాళికల్లో మార్పులు చేశారు. కంపెనీలో అర్హత గల ఉద్యోగుల కోసం 1.5 లక్షల షేర్లను ప్రత్యేకంగా రిజర్వ్ చేశారు. వారికి ఒక్కోషేరుపై రూ.75 డిస్కౌంట్ లభించనుంది. అలాగే 'క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల' కోసం గరిష్టంగా 50శాతం, రిటైల్‌ఇన్వెస్టర్లకు 35శాతం, నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లకు 15శాతం షేర్లను కేటాయించా రు. ప్రొటీయన్ ఈగవ్ టెక్నాలజీస్ భారత్‌లోని కీలక ఐటి ఆధారిత సొల్యూషన్ కంపెనీలలోఒకటి. ఇది క్లిష్టమైన గ్రీన్‌ఫీల్డ్ టెక్నాలజీ సొల్యూషన్‌లను రూపొందించడం,అభివృద్ధి చేయడం, అమలుచేయడంలో నిమగ్నమై ఉంది. ఈ కంపెనీ ప్రభుత్వ సమన్వయంతో పనిచేస్తోంది. డిజిటల్ పబ్లిక్‌ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను రూపొందించడంలో, వినూత్న పౌర-కేంద్రీకృత ఇ-గవర్నెన్స్ పరిష్కారాలను అభివృద్ధి చేయడంలో ఈ కంపెనీకి విస్తృతమైన అనుభవం ఉంది. 1995లో డిపాజిటరీ ప్రారంభమైన ఈ కంపెనీ, భారత్ కేపిటల్‌మార్కెట్ అభివృద్ధికి కీలకజాతీయ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసింది. ఐసిఐసిఐ సెక్యూరిటీస్, ఈక్విరస్ కేపిటల్, ఐఐఎఫ్‌ఎల్ సెక్యూరిటీస్, నొమురా ఫైనాన్షియల్ అడ్వైజరీ సెక్యూరిటీస్ ఈ ఐపిఒకి బుక్‌రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి. బిఎస్ఇ, ఎన్ఎస్ఇ సూచీల్లో ఈషేర్లు ఈ నెల17న లిస్టకానున్నాయి.







Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14